www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 318 మంగళవారం, జూలై 29, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం



అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# విలువల రాజకీయాలకు ఆద్యుడు
# జైపాల్ రెడ్డి



- తెలంగాణ సాధనలో ఆయన పాత్ర అసామాన్యం
- వర్ధంతి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళి
- నివాళి అర్పించిన మంత్రులు, పలువురు నేతలు



హైదరాబాద్,జూలై28: తెలంగాణ ముద్దుబిడ్డ, విలువల విఖ్యాతకుడు ఎస్ జైపాల్ రెడ్డి అని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం నెక్లెస్ రోడ్ స్మృతి స్థలంలో ఎస్ జైపాల్ రెడ్డి ఆరవ వర్ధంతి సందర్భంగా ఆయన మెమోరియల్ వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జైపాల్ రెడ్డి పాత్ర ఎనలేనిదని అలాగే అభివృద్దే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా గణనీయమైన సేవలందించారని, ముఖ్యంగా యువతరానికి ఆయన ఆదర్శమని మిగతాది 2లో...



## రాష్ట్రంలో మీనాక్షి పాదయాత్రలు

- కార్యకర్తలతో కలసి సమావేశాలు
- జూలై 31 నుంచి ఆగస్టు 6 వరకు పర్యటనలు


హైదరాబాద్,జూలై28:తెలంగాణ కాంగ్రెస్ ఇం చార్జ్ మీనాక్షి నటరాజన్ తన నియోజకవర్గ మిగతాది 2లో...




## ఫిడే ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌గా దివ్య

- అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి

## తెలంగాణకు కొత్తగా నలుగురు జడ్జిలు




## గద్వాల పత్తి రైతులకు 700 కోట్ల బకాయిలు

- వెంటనే చెల్లించాలని విత్తన కంపెనీలకు ఆదేశం
- నెలలుగా బకాయిల చెల్లింపులో ఆలసోయంపై ఆగ్రహం
- మంత్రి జూపల్లితో కలసి సచివాయంలో తుమ్మల సమీక్ష



హైదరాబాద్,జూలై28: జోగులంబ గద్వాల జిల్లా పత్తి రైతులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను నెలలోగా చెల్లించాలని సీడ్స్ కంపెనీలను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశించారు. అన్ని కంపెనీలు కలిపి సుమారు రూ.700 కోట్లు- రైతులకు బకాయిలు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రైతులు, వారిపై ఆధారపడిన రైతుకూలీలు ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని, వారికి చెల్లించాలని బకాయిలను వెంటనే చెల్లించాలని స్పష్టం చేశారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గద్వాల జిల్లా రైతులు సుమారు 50వేల ఎకరాల్లో పత్తి విత్తనాలను సాగు చేశారని, నెలల గడిచినా ఇప్పటి వరకు వారికి మిగతాది 2లో...

## ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనం

- మన సైనిక సత్తాను ప్రపంచమంతా గుర్తించింది
- ఉగ్రదాడికి ప్రతీకారంగానే ఉగ్రమూకలపై దాడి
- పాక్ దాడిని ప్రతిదాడితో ఘోరంగా దెబ్బతీసాం
- మన సైన్యం నిర్వహించిన పాత్ర అమోఘం
- లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ, జూలై 28: ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనమని, మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిదని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి మన సత్తా చాటామని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారం ప్రత్యేక చర్చను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టింది. దీనిపై ప్రత్యేక చర్చలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటూ, కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశామని చెప్పారు. పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని రాజ్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు ప్రతిగా పాక్ ఉగ్రవాద స్థావరాలపై వ్యూహాత్మకంగా మిగతాది 2లో...

## సిగాచీ మృతుల కుటుంబాలకు అందని సాయం

- కోటి పరిహారం ప్రకటించినా బాధితులకు దక్కలేదు
- కుటుంబాలతో కలసి కలెక్టరేట్‌కు హరీశ్‌రావు నిరసన




సంగారెడ్డి,జూలై28: సిగాచీ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ పరిహారం అందలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిగాచీ ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం మిగతాది 2లో...

## మోడీ కాదు... రాహుల్ కన్వర్టెడ్

- కులగణన అంతా తప్పల తడక
- రాబోయే ఎన్నికల్లో బిసిలకు పెద్దపీట వేస్తాం
- మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్



/హైదరాబాద్,జూలై28:మోడీని న్వర్టె డ్ బీసీ అని సఎం రేవంత్ విమర్శలు చేయ డంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ కన్వర్ట్ అయ్యారు.. మోడీ కాదు అని ఆయన విమర్శించారు. కేసీఆర్ గతంలో ఎంబీసీ చైర్మన్ పెట్టి రూ.1000 కోట్లు- కేటాయిస్తామన్నారు.. కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, కేసీఆర్.. సమగ్ర కుల సర్వే చేశాడు.. కానీ నివేదిక బయటపెట్టలేదన్నారు. తెలంగాణలో బీసీలు 52 శాతానికి పైగా ఉన్నారని, కులగణన కొన్ని మండలాల్లో జరగనే లేదు.. ఎలా పూర్తిచేశారన్నారు. నిజంగానే రాష్ట్ర ప్రభుత్వం చేస్తే నిజాలు ఎందుకు బయపెట్టడంలేదని, అందుకే కేంద్ర ప్రభుత్వం జన గణనతో పాటు- కుల గణన కూడా చేపట్టనుందన్నారు. అందులో వాస్తవాలు చెప్పి దాని ప్రకారం సంక్షేమ పథకాలు ఇంప్లిమెంట్ చేస్తామని, రాజ్యాంగం మారుస్తారని, ఎస్సీలకు రిజర్వేషన్లు ఎత్తేస్తారని అమిత్ షా మాట్లాడినట్లు- కాంగ్రెస్ సృష్టించిందన్నారు రాంచందర్ రావు. ఈ కేసు సీఎంపైనే ఉందని, రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఇచ్చినా ఇవ్వకున్నా.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట మిగతాది 2లో...



## పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

- గతేడాది పోలిస్తే పెరిగిన వినియోగం
- సరఫరాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్

/హైదరాబాద్,జూలై28: గతేడాదితో పోల్చుకుంటే ఈ వర్షాకాలంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతున్నదని, రానున్న రోజుల్లో మరింతగా పెరిగే అవకాశమున్నందున విద్యుత్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ మిగతాది 2లో...

## ఆత్మహత్యకు పాల్పడబోయిన యువకుడు

- మాటల్లో పెట్టి కాపడిన హైడ్రా సిబ్బంది
- అభినందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



/హైదరాబాద్,జూలై28: దుర్గంచెరువులో దూకి ఆత్మహత్యకు యత్నించిన యువకుడిని చాకచక్యంగా కాపాడిన హైడ్రా డీఆర్ఎఫ్ సిబ్బంది తిరుపతియాదవ్, సంతోష్‌చారి, మహ్మద్ ఇమ్రాన్‌లను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అభినందించారు. ఈ నెల 25న రామిరెడ్డి అనే యువకుడు దుర్గం చెరువు తీగల వంతెన మిగతాది 2లో...

మంగళవారం,
జూలై 29, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# రాష్ట్రంలో మీనాక్షి పాదయాత్రలు

(మొదటి పేజీ తరువాయి)


పర్యటనలో భాగంగా పాదయాత్రలను ప్రారంభించబోతున్నారు. జూలై 31 నుంచి ఆగస్టు 6 వరకు వివిధ నియోజకవర్గాల్లో పాదయాత్రలు, శ్రమదానం కార్యక్రమాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించనున్నట్లు- పార్టీ వర్గాలు వెల్లడించాయి.పాదయాత్రల షెడ్యూల్ ప్రకారం, జూలై 31న పరిగి పట్టణంలో సాయంత్రం పాదయాత్ర చేపట్టనున్నారు. ఈ పాదయాత్ర అనంతరం పరిగిలో రాత్రి బస చేయనున్నారు. ఆగస్టు 1న ఉదయం శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. అదేరోజు సాయంత్రం ఆందోల్ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తారు.ఆగస్టు 2న శ్రమదానం కార్యక్రమంతోపాటు- కార్యకర్తల సమావేశం ఉంటుంది. సాయంత్రం 5 గంటలకు ఆర్మూరు లో పాదయాత్ర చేపడతారు. ఆగస్టు 3న ఉదయం శ్రమదానం నిర్వహించి, అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఖానాపూర్ లో పాదయాత్ర ఉంటు-ంది.ఆగస్టు 4న ఉదయం శ్రమదానం అనంతరం కార్యకర్తలు, నాయకులతో సమావేశం నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం చొప్పదండి లో పాదయాత్ర చేసి రాత్రి బస చేస్తారు. ఆగస్టు 5న ఉదయం శ్రమదానం అనంతరం సమావేశం నిర్వహించి, సాయంత్రం వర్ధన్నపేట లో పాదయాత్ర చేపడతారు. చివరిగా ఆగస్టు 6న శ్రమదానం, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పాదయాత్రలను ముగిస్తారు.

# ఫిడే ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌గా దివ్య

● అభినందించిన సిఎం రేంవత్ రెడ్డి

హైదరాబాద్,జూలై28: ఫిడే ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌గా అవతరించిన దివ్య దేశ్‌ముఖ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా సిఎం రేవంత్ పోస్టు పెట్టారు. దివ్య దేశ్‌ముఖ్ తోటి భారతీయ గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపితో తలపడి ప్రతిష్టాత్మక -టైటిల్‌ను సాధించడం చాలా గొప్ప విషయమని, ఇద్దరూ కలిసి దేశం గర్వపడేలా చేశారని ఆయన కొనియాడారు. సెమీ-ఫైనల్స్‌లో ప్రపంచ స్థాయి ప్రత్యర్థులను ఓడించి, మన సత్తా ఏంటో చూపించారని ఆయన ప్రశంసించారు. సరైన అవకాశాలు లభించినప్పుడు మహిళలు ఎంత ఎత్తుకు ఎదగగలరో నిరూపించారని ఆయన తెలిపారు. మీ ప్రయాణం ఎంతో మందిలో స్ఫూర్తి నింపుతుందని, దివ్య దేశ్‌ముఖ్ , కోనేరు హంపిలు ఇద్దరూ రాబోయే రోజుల్లో మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. కాగా, ఫైనల్స్‌లో వీరిద్దరి మధ్య జరిగిన తొలి ర్యాపిడ్ -టై బ్రేకర్ డ్రాగా ముగియగా రెండో గేమ్‌లో మొత్తం 75 ఎత్తుల్లో దివ్య విజయం సాధించారు. 2025 ఫిడే మహిళల ప్రపంచ కప్ ఫైనల్స్‌కు చేరిన తొలి క్రీడాకారిణిగా ఆమె నిలిచిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే టోర్నీలో విజేతగా ఆవిర్భవించడం విశేషం.

# తెలంగాణకు కొత్తగా నలుగురు జడ్జిలు




హైదరాబాద్,జూలై28: తెలంగాణ హైకోర్టుకు మరో నలుగురు కొత్త జడ్జిలు రానున్నారు. దేశవ్యాప్తంగా పలు హైకోర్టులకు సోమవారం 19మంది జడ్జీలు, అదనపు జడ్జీలు నియమితులయ్యారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కోలీజియం సిఫారసులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. వీరి నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో న్యాయ మంత్రిత్వ శాఖ ప్రకటన విడుదల చేసింది. కాగా, 19 మందిలో తెలంగాణ హైకోర్టుకు నలుగురు జడ్జీలను నియమించారు. గాడి ప్రవీణ్‌కుమార్, చలపతిరావు, వాకిటి రామకృష్ణారెడ్డి, గౌస్ మీరా మొహుద్దీన్ లు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులుగా ప్రమాణం చేయనున్నారు. తెలంగాణతోపాటు- మధ్యప్రదేశ్ హైకోర్టుకు ఏడుగురు జడ్జీలు, నలుగురు అదనపు జడ్జీలు.. ఇక, అస్సాం హైకోర్టుకు నలుగురు జడ్జీలను నియమితులయ్యారు.

# గద్వాల పత్తి రైతులకు 700 కోట్ల బకాయిలు

(మొదటి పేజీ తరువాయి)

సంబంధిత కంపెనీలు చెల్లింపులు చేయలేదని స్థానిక ఎంఎల్‌ఎ కృష్ణామోహన్‌రెడ్డి ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలిగినా సహించేది లేదని మంత్రి స్పష్టం చేశారు.గద్వాల జిల్లా రైతాంగం పత్తి విత్తనాల ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని, దేశానికి తలమానికమని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. విత్తన ఉత్పత్తి చేసి కంపెనీలకు అందిస్తే ఆయా కంపెనీలు రైతులకు ఇప్పటి వరకు ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించకపోవడం విచారకరమని అన్నారు. ఇప్పటికైనా ఆయా కంపెనీలు తక్షణమే స్పందించి నెలరోజుల్లోగా ఉన్న బకాయిలను రైతులకు చెల్లించి వారిని ఆదుకోవాలని కంపెనీల ప్రతినిధులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా లాంటి కార్యక్రమాలతో రాష్ట్ర రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. వేల కోట్ల రూపాయలు రైతులకు ఇచ్చి ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకుంటు-ందన్నారు. రైతులకు లాభం, సౌకర్యం, సంక్షేమం మా ప్రాధాన్యమని మంత్రి అన్నారు. రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎంఎల్‌ఎ కృష్ణామోహన్ రెడ్డి, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ గోపిలు పలు సీడ్ కంపెనీ ప్రతినిధులతో సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర సీడ్స్ మెన్ అసోసియేషన్ ప్రతినిధులు రామకృష్ణ, ప్రవీణ్, వివిధ కంపెనీల ప్రతినిధులు, రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

# మోడీ కాదు...రాహుల్ కన్వర్టెడ్

(మొదటి పేజీ తరువాయి)



వేస్తామని, 42 శాతం పక్కాగా ఓన్లీ బీసీలకే ఇస్తామన్నారు. కాంగ్రెస్ చెబుతున్నట్లుగా వాటిలో కూడా 10 శాతం ముస్లింలకు ఇవ్వబోమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, బీసీలకు లబ్ది చేకూర్చేలా కేంద్రం ముందుకు వెళ్తుంటే తమకు నష్టమని భావించి కాంగ్రెస్ దుష్ప్రచారాలకు దిగుతోందని ఆయన మండిపడ్డారు. ఎలక్షన్స్ ముందు సీఎం రేవంత్ ఇచ్చిన స్టేట్ మెంట్లు బయటపెడతాం.. ఆయన ఏం మాట్లాడాడో బయటపెడ తామని ఆయన వ్యాఖ్యానించారు.బీసీల సంక్షేమంపై కాంగ్రెస్ చేసేదంతా యాక్టింగే అని, వచ్చేనెల 2వ తేదీన ధర్నా చౌక్ వద్ద బీసీ రిజర్వేషన్లపై మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. బీసీల సంక్షేమం గురించి ఆలోచించే పార్టీ బీజేపీ మాత్రమే అని, కాంగ్రెస్ కేవలం ఓట్ల కోసమే ఆలోచిస్తుంది.. కానీ బీజేపీ ప్రజా సంక్షేమం గురించి ఆలోచిస్తుందన్నారు రాంచందర్ రావు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడంలో బీసీల పాత్ర కీలకం.. వారికి అంతేస్థాయిలో ప్రయారిటీ- ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

# విలువల రాజకీయాలకు ఆద్యుడు జైపాల్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. విద్యార్థిదశ నుండి ఒక లీడర్‌గా, కేంద్ర మంత్రిగా అందించిన మహనీయ సేవలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. అజాతశత్రువు కీర్తిశేషులు ఎస్ జైపాల్ రెడ్డి అని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. స్మృతి స్థల్ లో పుష్ప గుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర మంత్రి, ఎంపీ, రాజ్యసభ సభ్యులుగా ఎన్నో సేవలు అందించారని హైదరాబాద్ మెట్రో, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి ఎంతో కృషి చేశారని అలాగే కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణలో వివిధ అభివృద్ధి పనులకు పదివేల కోట్ల రూపాయలు అలాగే నల్గొండ జిల్లాకు 400 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు. విశిష్ట సేవలు అందించిన వ్యక్తిగా జైపాల్ రెడ్డి ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి భారతరత్న అందించాలని అన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ జైపాల్ రెడ్డి ప్రజా సేవకు నిలువెత్తు సాక్ష్యం అని, తెలంగాణ రాష్ట్ర అవతరణలో ఆయన పాత్ర కీలకమని అన్నారు. స్టూడెంట్ లీడర్ గా, కేంద్ర మంత్రిగా అటు దేశానికి ఇటు తెలంగాణకు ఎన్నో విలువైన సేవలు అందించారని విలువలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చే వారని, ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకోవటం ఆయన గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. రాజకీయాల్లో మచ్చలేని మనిషిగా ఎదిగారని నేటి తరం ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. స్వర్గీయ జైపాల్ రెడ్డి కుటుంబాన్ని శాసనసభ స్పీకర్, శాసనమండలి చైర్మన్, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు పరామర్శిoచారు.స్మృతి స్థల్ లో మాజీ కేంద్రమంత్రి కీర్తిశేషులు ఎస్ జైపాల్ రెడ్డి ఘాట్ నందు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మాజీ మంత్రి పల్లం రాజు, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులు కేశవ రావు, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, మాజీ మంత్రులు సంబాని చంద్రశేఖర్, మాజీ ఎంపీలు హనుమంతరావు, రవీంద్ర నాయక్, మధు యాష్కీ గౌడ్ ఎమ్మార్పీ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, స్వర్గీయ జయపాల్ రెడ్డి కుటు-ంబ సభ్యులు, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు, పుర ప్రముఖులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వర్ధంతి సందర్భంగా ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. జైపాల్ రెడ్డి మెమోరియల్ వద్ద శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, గడ్డం వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, ఇతర ప్రముఖులు నివాళులు అర్పించారు. జైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను నేతలు పరామర్శించారు.

# ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనం

(మొదటి పేజీ తరువాయి)

దాడి చేశామని, 9 ఉగ్ర శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టు-బెట్టిందని సభకు తెలిపారు. పాక్‌లో సామాన్యులకు ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. సిందూర్ అనేది వీరత్వం, శౌర్యానికి ప్రతీక అని అభివర్ణించారు. ఉగ్రవాద శిబిరాలు, వారి మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని వారిని మట్టు-బెట్టడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టామని అన్నారు. ఆత్మరక్షణ కోసమే సైనిక చర్య తీసుకున్నామని, రెచ్చగొట్టడానికో, విస్తరణవాదంతోనే కాదన్నారు.మే 10వ తేదీన సుమారు 1.30 గంటలకు కూడా ఇండియాపై క్షిపణలు, డ్రోన్లు, రాకెట్లు-, ఇతర సుదీర్ఘ శ్రేణి ఆయుధాలపై దాడులకు పాక్ తెగబడిందని చెప్పారు ఎస్-400, ఆకాశ్ మిజైల్ సిస్టమ్ పూర్తిగా పాక్ దాడులను విఫలం చేశాయని అన్నారు. పాకిస్థాన్‌లోని పలు వైమానిక కేంద్రాలపై భారత వాయిసేన భీకరంగా విరుచుకు పడటంతో పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు విరామం ఇచ్చేందుకు కేవియట్‌తో ఆమోదించామని తెలిపారు. భవిష్యత్తులో పాక్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా ఆపరేషన్ తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు. ముందుగా నిర్ణయించిన రాజకీయ, మిలటరీ లక్ష్యాలు నెరవేరడంతో ఆపరేషన్ సింధూర్‌కు విరామం ఇచ్చిందని, ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామనేదే పూర్తిగా తప్పని వివరించారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ అబద్ధం చెప్పకుండా ఉండేందుకే తాను ప్రయత్నించానని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో ఎన్ని విమానాలు కూలిపోయాయంటూ కొందరు విపక్ష సభ్యులు ప్రశ్నించారని, అయితే ఆ ప్రశ్న మన జాతీయ భావోద్వేగాలకు ప్రతిబింబించేదిగా లేదని తాను భావిస్తున్నానని రాజ్‌నాథ్ చెప్పారు. రాజ్‌నాథ్ ప్రసంగిస్తున్న సేపు అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు. పహల్గాంలో ఉగ్రదాడి హేయమైన చర్య అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మతం పేరు అడిగి మరీ పర్యాటకులను కాల్చి చంపారన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు ముందు భారత సైనికులు చాలా జాగ్రత్తలు తీసుకున్నారని, పాకిస్థాన్‌లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు జరిపారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంత మైందని గట్టిగా చెబుతున్నాం. ఇలాంటి ఆపరేషన్లు జరిగినప్పుడు చిన్న చిన్న విషయాలు పట్టించుకో కూడదు. 40 ఏళ్ల రాజకీయాల్లో ఉన్నా.. ఇలాంటి ప్రశ్నలు ఎప్పుడూ వినలేదు. ఇలాంటి విషయాల్లో ఆచితూచి, ఆలోచించి ప్రశ్నలు అడగాలన్నారు. 1962లో చైనాతో యుద్ధం జరిగినప్పుడు విపక్షాలు ఎలాంటి ప్రశ్నలు వేశాయో తెలుసుకోవాలి. ఆనాడు విపక్షాలు భారత భూభాగం, మన సైనికుల పరిస్థితి గురించి ప్రశ్నించాయి. మన సైనికుల చర్యను వాజ్‌పేయి ప్రశంసించారు. 1999లో శాంతియుత పరిస్థితిని కోరుతూ వాజ్‌పేయి లాహోర్ యాత్ర చేపట్టారు. పాకిస్థాన్‌తో భారత్ స్నేహం కోరుకుంటోందని ఆనాడు వాజ్‌పేయి చెప్పారు. స్నేహ హస్తం చాచడమే భారత్ గొప్పతనం. ఆనాడు వాజ్‌పేయి తీవ్ర నిర్ణయం తీసుకుంటే పాక్ మర్నాడు సూర్యోదయం చూసేది కాదు. శాంతి కోరడం భారత్ రక్తంలోనే ఉంది. యుద్ధాలు కోరుకోం. ప్రతి విషయా న్ని మానవత్వ కోణంలో ఆలోచిస్తాం. తుపాకులు పేలితే ఎవరూ మిగలరని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాకిస్థాన్ అధికారులు పాల్గొన్నారు. దీనిని బట్టి వారిని ఆ దేశం ఎలా పెంచి పోషిస్తుందో స్పష్టంగా తెలుస్తోంది.మనం ఎవరిపైనా దాడి చేయలేదు. పాకిస్థాన్ చరిత్ర, అక్కడి ఉగ్రవాదం గురించి తెలుసుకొని మాట్లాడాలి. మనిషి.. నీతి, నిజాయతీతో బతకాలని తులసీదాస్ దోహాలో చెప్పారు. భారత స్నేహహస్తాన్ని పాక్ అందుకోలేకపోయింది. మనదేశ ప్రజలను చంపుతుంటే సైన్యం చూస్తూ ఊరుకోదు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం.. ఆ దేశానికే ఇబ్బందిగా మారుతుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

# సిగాచీ మృతుల కుటుంబాలకు అందని సాయం

(మొదటి పేజీ తరువాయి)

చేయాలంటూ ఆయన సంగారెడ్డి అదనపు కలెక్టర్‌ను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సిగాచీ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇప్పిస్తామని సీఎం చెప్పారు. రోజులు గడుస్తున్నా.. ఎవరూ పట్టించు కోవడం లేదు. పరిహారం అందలేదని బాధిత కుటు-ంబసభ్యులు ఆందోళనలో ఉన్నారు. ఎప్పుడు పరిహారం ఇస్తారని నిలదీస్తున్నారు. పరిహారం కోసం అధికారులను కలిస్తే నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తున్నారు. కొన్ని కుటు-ంబాలకు రూ.లక్ష పరిహారమే అందింది. మృతులు, క్షతగాత్రుల వివరాలు ఇంకా అధికారికంగా ప్రకటించ లేదు. ఎంత మందికి పరిహారం ఇచ్చారో అధికారి కంగా చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సిగాచీ పరిశ్రమలో పేలుళ్లు సంభవించి 54 మంది మరణించారని, ఈ దుర్ఘటన జరిగి నెలరోజు లైనా బాధిత కుటుంబాలకు పరిహారం అందలేదని హరీశ్ రావు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం బాధిత కుటుంబాలతో కలిసి ఆయన సంగారెడ్డి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అక్కడ అడిషనల్ కలెక్టర్‌ను కలిసి.. బాధిత కుటు-ంబాలకు మృతదే హాలను అందించడంలో, పరిహారం అందించడంలో ప్రభుత్వ వైఫల్యంపై నిలదీశారు. ఆ తర్వాత హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. 'సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నది. బాధిత కుటుంబాలు కన్నీళ్ల మధ్య నెలమాసికాలు చేసుకుంటు-న్నారు. చనిపోయినవారి పేర్లు, ఎవరెవరికి ఎంత ఇచ్చారు, క్షతగాత్రులకు ఎంత ఇచ్చారు అనేది ఈ ప్రభుత్వం ఎందుకు దాచి పెడుతున్నది..? ఇప్పటివరకు నష్టపరి హారం వివరాలు వెల్లడించకుండా ఎందుకు గోప్యంగా ఉంచారో సమాధానం చెప్పాలన్నారు.అసలు ఈ సిగాచీ ప్రమాదం ఎలా జరిగిందో ఎందుకు బయట పెట్టడంలే దన్నారు. అందరికీ డెత్ సర్టిఫికెట్, పంచనామా కాపీ, ఎఫ్‌ఐఆర్ కాపీలు ఒక ఫోల్డర్‌లో పెట్టి కుటుంబ సభ్యులకు ఇవ్వాలన్నారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడంలో రేవంత్ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. చావుబతుకుల్లో కొట్టుమిట్టాడుతున్న వారికైనా మంచి వైద్యం అందించాలన్నారు. ఎస్‌ఎల్బీసీ ఘటన జరిగితే సమన్వయం చేయలేదు. సొరంగం భవిష్యత్తు ప్రశ్నార్థకం అయ్యింది. ఎస్‌ఎల్బీసీలో ఆరు శవాలు, సిగాచిలో 8 మంది శవాలు మొత్తం 14 శవాలు ఏమయ్యాయి..? మిస్సింగ్ అని ఎలా తప్పించు కుంటారు..? బాధితుల గోస వినపడటం లేదా..? సీఎం ఇలాంటి విషయంలో బాధ్యతారాహిత్యంగా ఉండటం సరికాదు. ఇప్పటి-కై-నా కళ్ళు తెరువాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే బీఆర్‌ఎస్ తరఫున పోరాటం తీవ్రతరం చేస్తాం అని హరీశ్‌రావు హెచ్చరించారు.

# పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

ఇంధనశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ అధికారులతో చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీతో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మిట్టల్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి విద్యుత్ శాఖకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, విద్యుత్ సరఫరాపై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో పారిశ్రామిక, వాణిజ్య రంగాలతో పాటు గృహ రంగంలో కూడా భారీ వినియోగం నమోదవుతుంది. దీనికి తోడు, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందుబాటులో ఉండటంతో లక్షలాది మోటర్లు నిరంతరం నడుస్తున్నాయి. ఫలితంగా వర్షాల సీజన్‌లో కూడా భారీగా డిమాండ్ నమోదవుతున్నది. గతేడాదిజులై 31 న 13541 మెగావాట్లుగా నమోదయిన గరిష్ట డిమాండ్ ఈ ఏడాది జులై 16న 14.05 శాతం పెరుగుదలతో 15443 మెగావాట్లు-గా నమోదయ్యిందన్నారు. పుష్కలంగా వర్షాలు పడుతుండటంతో నీటి లభ్యత బాగా పెరిగింది. వరి నాట్లు జోరందుకోవడంతో రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగే అవకాశముంది. ఈ నేపథ్యంలో సీఎండీ స్థాయి నుండి కింది స్థాయి సిబ్బంది వరకు అప్రమత్తంగా వుంటూ ఎలాంటి అవాంతరాలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా ఈ వర్షాల సీజన్ లో అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా వుంటూ, వర్షాలు కురిసేటప్పుడు తప్పనిసరిగా తమ కార్యాలయాల్లో అందుబాటులో వుంటూ సరఫరా పర్యవేక్షించాలని నవీన్ మిట్టల్ అధికారులను ఆదేశించారు.

# ఆత్మహత్యకు పాల్పడబోయిన యువకుడు

(మొదటి పేజీ తరువాయి)

అంచున నిలబడి చెరువులోకి దూకి ఆత్మహత్యకు ప్రయత్నిoచగా.. అక్కడే విధుల్లో ఉన్న డీఆర్‌ఎఫ్ సిబ్బంది కాపాడింది. రామిరెడ్డిని మాటల్లోపెట్టి.., దృష్టి మరల్చి.. క్షణాల్లో కాపాడిన తిరుపతి యాదవ్‌ను కమిషనర్ అభినందించారు. అక్కడే విధుల్లో ఉండి.. యువకుడిని కాపాడేందుకు సహకరించిన సంతోష్ చారి, మహ్మద్ ఇమ్రాన్‌లను కూడా శాలువ కప్పి సన్మానించారు. దుర్గం చెరువు వంతెనపై వీరు నిలుచుండగా.. రంధ్రాలను శుభ్రం చేస్తున్నప్పుడు ఓ యువకుడు దూకేందుకు యత్నిస్తున్న దృశ్యాలను చూశామని.. ఒకవైపు అతిడిని దూకకుండా మాటల్లో పెట్టి... మరో వైపునుంచి వచ్చి కాపాడినట్టు- ఆ ముగ్గురు డీఆర్ ఎఫ్ ఉద్యోగులు కమిషనర్‌కు వివరించారు.

# జూరాల 12 గేట్లు ఎత్తివేత

గద్వాల,జులై28: జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల జలాశయానికి ఇన్ ఎలో 1,00,257 వేల క్యూసెక్కులుండగా ఔట్ ఎలో 92,556 క్యూ సెక్కులుగా ఉంది. జూరాల ప్రాజెక్టు 12 గేట్లు- ఎత్తివేసి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 318.816 మీటర్లు ఉండగా ప్రస్తుత నీటి నిల్వ 317.170 మీటర్లుగా ఉంది. జూరాల ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ 7.795 టిఎంసిలుండగా ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థం 9.657

## ఉపాధి హామీ ,ఇందిరా మహిళా శక్తిలో రైతులకు ఉపయోగపడే వ్యక్తిగత పనులు

**ఎంపీడీవో మూడు రాజు,**
**ఏపీవో మాలోత్ రాజు**




**ములుగు(వెంకటాపూర్ ) ప్రతినిధి జూలై 28 (పీపుల్స్ న్యూస్)ది:**ఉపాధి హామీ, ఇందిరా మహిళా శక్తి లో భాగముగా కొత్త పనులు రైతులకు ఉపయోగపడే వ్యక్తిగత పనుల మీద ప్రభుత్వము ప్రాముఖ్యత ఇస్తుంది అని ఎంపీడీవో మూడు రాజు ,ఏపీవో మాలోతు రాజు తెలిపారు. సోమవారం వెంకటాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో వారు మాట్లాడారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో గ్రామంలో సుస్థిర ఆస్తుల కల్పన జరగాలని లబ్ధిదారులను గుర్తించి పనులు ఫీల్డ్ లో చేపించి ఇట్టి పనులు ఉపయోగపడేలా ఉండే విధంగా చర్యలు చేపడుతున్నారు అని అన్నారు.గతంలో కమ్యూనిటీ పనులకి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేది ప్రస్తుతం వ్యక్తిగత పనులను ముందుగా చేపించాలని ఆదేశాలు ఉన్నాయి అని తెలిపారు.వెంకటాపూర్ మండలానికి ఈ ఆర్థిక సంవత్సరానికి 1.పౌల్ట్రీ షెడ్స్ 10 యూనిట్స్(100 నాటు కోడి పిల్లలతో) రు. 85000,2.పశువుల షెడ్డు 40 యూనిట్స్ ( 3 పశువులు ఉండాలి ) రు. 98000,3.గొర్రెలు / మేకల షెడ్డు 20 యూనిట్స్ ( 10 గొర్రెలు / మేకలు ఉండాలి ) రూ.98000,4.కొత్త బావి తవ్వకం 2 యూనిట్స్, రు. 300000,5.ఇంకుడు గుంతలు 200 యూనిట్స్ రు. 6500,6.అజోళ్ల పెంపకం 10 యూనిట్స్ రు. 20000,7.వెర్మి / నాడెపు కంపోస్ట్ పిట్స్ 10 యూనిట్స్ రు. 15000,8. ఎస్సీ, ఎస్టీ రైతులకు సేద్యం లో లేని భూమిలో అభివృద్ధి పనులు , పండ్లతోటలు, అయిల్ ఫామ్ తోటలు 150 ఎకరాలు మంజూరి కి అవకాశం ఉన్నాయి. ఈ పనులు కావాల్సిన వారు వెంటనే మీ గ్రామపంచాయతీలో కార్యదర్శి / ఫీల్డ్ అసిస్టెంట్ ను లేదా వెంకటాపూర్ మండల పరిషత్ కార్యాలయం లో సోమవారం నుండి దరఖాస్తులు స్వీకరిస్తామని అన్నారు. ఆసక్తి ఉన్న రైతులు కింద తెల్పిన ఫోన్ నెంబర్లు వివరాలకు ఎంపీడీవో రాజు-9281484905, ఏపీవో మాలోత్ రాజు-9281484774 సంప్రదించగలరు అని తెలిపారు.

## ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి





**మేడ్చల్ , జూలై 28, (పీపుల్స్ న్యూస్ ) :** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాల ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి లా ఆఫీసర్ చంద్రావతి తో కలిసి అదనపు కలెక్టరు (80) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని అన్నారు. ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి అర్జీదారులకు ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరిగా వివరంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

**బిఆర్ఎస్ యువ నాయకులు రామేశ్వర్ గౌడ్**




**అడ్డగుట్ట , జూలై 28, (పీపుల్స్ న్యూస్ ) :** ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని బిఆర్ఎస్ యువ నాయకులు రామేశ్వర్ గౌడ్ అన్నారు. బోనాల పర్వదినం సందర్భంగా అడ్డగుట్ట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ ఆదివారం సాయంత్రం ఆలయాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అడ్డగుట్ట ఏ,బి, సి, డి సెక్షన్, వడ్డెర బస్తి, గడ్డమీది బస్తి, ఆజాద్ చంద్రశేఖర్ నగర్,సాయి నగర్ ప్రాంతాల్లో నిర్వాహకుల ఆహ్వానం మేరకు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలను కార్పొరేటర్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు అతిథులను శాలువాతో ఘనంగా సత్కరించారు.

# కోటగుళ్లలో ఘనంగా శ్రావణ తొలి సోమవారం పూజలు

**భక్తులతో కిక్కిరిసిన ఆలయం**
**స్వామివారికి రుద్రాభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ**
**భవాని అమ్మవారికి తాంబూలాలు సమర్పించిన మహిళలు**




**ములుగు (గణపురం) ప్రతినిధి జూలై 28 (పీపుల్స్ న్యూస్):**శ్రావణ మాస మొదటి సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం నందీశ్వరుడు, గణపేశ్వరునికి పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి వారిని నాగాభరణం పట్టు వస్త్రాలతో వివిధ రకాల పూలమాలతో కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా మహిళలు భవానీ మాతకు తాంబూలాలు సమర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం తులసి, మారేడు, ఉసిరి, తెల్ల జిల్లేడు, మేడి, నాగదేవుని పుట్ట వద్ద దీపాలను వెలిగించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రావణమాసం తొలి సోమవారం కావడంతో ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది.

# భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలి.**
**చెరువుల కుంటలు నిండి కట్టలు తెగే అవకాశం**
**ఉన్న ప్రాంతాలలో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి.**
**ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి**
**ఎఫ్‌సిడిఎ కమిషనర్ కె. శశంకా.**




**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 28 (పీపుల్స్ న్యూస్):**ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న వరద నేపథ్యం లో జిల్లా అంతటా అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి ఎఫ్‌సిడిఎ కమిషనర్ కె. శశంకా సూచించారు.సోమవారం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి ఎఫ్‌సిడిఎ కమిషనర్ కె. శశంక ములుగు జిల్లా పర్యటనలో భాగంగా ఐ టి డి ఎ, ఏటూరు నాగారం సమావేశ మందిరంలో ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా, ఎస్పీ శబరిష్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలసి అధికారులతో భారీ వర్షాలు, వరదల పై సంసిద్ధత సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ఎఫ్‌సిడిఎ కమిషనర్ కె. శశంకా మాట్లాడుతూ భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న వరద వల్ల ఎక్కడ కూడా ప్రాణనష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ముఖ్యంగా జిల్లాలో గోదావరి, జంపన్న వాగు ప్రవాహ ప్రాంతాలు ప్రమాదాలు జరిగేందుకు ఎక్కువ ఆస్కారం ఉన్నందున, ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. గోదావరి, జంపన్న వాగు, రామప్ప, లక్నవరం పరీవాహక ప్రాంతాలతో పాటు కాలువలు, చెరువులు, ఇతర జలాశయాలలో చేపలు పట్టడానికి ఎవరూ వెళ్లకుండా చూడాలన్నారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తక్షణమే స్పందించేలా ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహా, ఆయా శాఖలు సన్నద్ధమై ఉండాలని, క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. వరద జలాలు ప్రవహించే ప్రాంతాల మీదుగా ప్రజలు రాకపోకలు సాగించకుండా నిషేధం విధించాలన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. జిల్లాలో జలదిగ్బంధం, చిక్కుకున్న ప్రాంతాల్లో జరిగిన సంఘటనలు గుర్తించి, అలాంటి ప్రదేశాలకు ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరూ వెళ్లకుండా కట్టడి చేయాలని సూచించారు. స్థానిక పరిస్థితుల గురించి జిల్లా యంత్రాంగం ద్వారా ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ, భారీ వర్షాల వల్ల వరద పరిస్థితి నెలకొంటే సమర్థవంతంగా ఎదుర్కోవాలని హితవు పలికారు. లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు, చెరువుల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. పురాతన, శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు.ఎక్కడ కూడా చెరువులు, కాలువలకు గండ్లు పడకుండా పరిస్థితులను పర్యవేక్షించాలని అన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఔషధ నిల్వలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఎక్కడ కూడా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, విషజ్వరాలు, అతిసారం వంటివి ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొనిఅధికారులు అవసరమైన అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు లో లైన్ గ్రామాల వద్ద ప్రమాద హెచ్చరికలు తెలిసేలా లెవెల్కు తగ్గట్టు అలారం మ్రోగేలా ఏర్పాటు చేయాలని సూచించారు. గిరిజన గ్రామాలలో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు . ప్రమాదానికి లోనయ్యే ట్యాంకులు 100% ముందుగానే గుర్తించాలని పేర్కొన్నారు . గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసే చేయాలని , శానిటేషన్ మెటీరియల్ సిద్ధం చేసుకోవాలని అన్నారు.ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్, ఐ టి డి ఏ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. భారీ వర్షాల పరిస్థితి గురించి వాతావరణ శాఖ అందిస్తున్న సూచనలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితి ఏర్పడితే స్థానికులను తరలించేలా పునరావాస కేంద్రాలనుకూడా గుర్తించి తగిన ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్ లు, చెరువులలో వచ్చి చేరుతున్న వరద జలాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేస్తున్నామని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేలా ప్రత్యేక బృందాలను నియమించామని తెలిపారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందన్నారు. అంతకముందు దొడ్ల, కొండాయి బ్రిడ్జిని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి ఎఫ్‌సిడిఎ కమిషనర్ కె. శశంకా పరిశీలించారు. అనంతరం రామన్న గూడెం లో గోదావరి నది వరద ఉధృతిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ఏపీఓ వసంత రావు, మున్సిపల్ కమిషనర్ సంపత్, జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరు నాగారం మండలాన్ని డ్రగ్స్ రహిత మండలం గా తీర్చిదిద్దాలి

**మాదకద్రవ్యాల గురించి సమాచారం అందించిన**
**వారికి 10,000 రూపాయల బహుమతి**





**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 28 (పీపుల్స్ న్యూస్):** ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏటూరు నాగారం గ్రామంలో ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్ ఆదేశానుసారం ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్, ఏటూరు నాగారం సిఐ శ్రీనివాస్ గారి సూచనలతో ఏటూరునాగారం ఎస్ హెచ్ ఓ రాజ్ కుమార్ ప్రజల భద్రత మరియు భరోసా కొరకు "అభయ మిత్ర" అనే కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమం క్రింద ప్రజల లో మాదకద్రవ్యాల కు వ్యతిరేకంగా అవగాహన కల్పించడానికి యువత ను భాగస్వాములుగా చేస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి., ఐపిఎస్ గారు హాజరైనారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నిషేధిత మాదక ద్రవ్యాల వ్యతిరేక చట్టంపై అవగాహన కల్పిస్తూ యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటికి అలవాటు పడి తమ జీవితాన్ని నాశనం చేసుకోకూడదని సూచించారు. గ్రామాలలో అక్రమంగా ఎవరైనా గంజాయి వంటి మత్తు మాదక ద్రవ్యాలను సరఫరా చేసినా, ఉపయోగించిన, విక్రయించినా అటువంటి వారి గురించిన సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియజేయాలని అన్నారు. సమాచారం అందించిన వారికి పోలీస్ శాఖ తరపున 10,000 రూపాయలు బహుమతి ఇవ్వబడుతుందని అలాగే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు.అదే విధంగా ఎస్పీ యువతీ యువకులను ఉద్దేశించి, యువతకి ఫోక్సో చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని వారికి పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు.అదేవిధంగా గౌరవ జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని అన్నారు.నిబంధనలు అతిక్రమించిన వారి పై చట్ట రిత్యా చర్యలు తీసుకుంటామని తెలియచేశారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు బాధ్యతగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రజలు తమ గ్రామాల పరిధిలో జరిగే రోడ్డు ప్రమాదాలపై వెంటనే స్పందించి పోలీస్ లకు సమాచారం అందించాలని సూచించారు.అదేవిధంగా ప్రజలు సామాజిక మాధ్యమాలలో కనిపించే లోన్ అప్లికేషన్ ద్వారా లోన్లు తీసుకోవద్దని హెచ్చరించారు. అదే విధంగా గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా కాల్ చేసి లోన్ ఇస్తామని చెప్తే నమ్మి మోసపోవద్దని, మీ వ్యక్తిగత వివరాలను ఎవరికి చెప్పకుండా తగిన భద్రత పరంగా మీరు ఖాతా కలిగి యున్న బ్యాంకులను సంప్రదించాలని తెలియజేసనారు ఈ మధ్య కొంత మంది యువకులు క్రికెట్ బెట్టింగ్ బారిన పడి ఆత్మ హత్యలు చేసుకుం టున్నారని, కాబట్టి యువత బెట్టింగ్ జూదం వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. బెట్టింగ్ లలో పాల్గొనడం ద్వారా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు చిన్నభిన్నం అవుతాయ ని, కాబట్టి ఎవరు కూడా బెట్టింగ్, జూదం వంటి వాటి బారిన పడకుండా జాగ్రత్త వహించాలని హెచ్చరించారు. ఎవరైనా జూదం నిర్వహించిన బెట్టింగ్ లు నిర్వహించిన వెంటనే పోలీసు లకు సమాచారం అందించాలని అన్నారు.అదేవిధంగా ప్రజలు సైబర్ క్రైమ్ నేరాల పై అవగాహన కలిగి ఉండాలని తెలియ జేశారు. సైబర్ నేరగాళ్లు వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలను మోసం చేసేందుకు ఆస్కారం ఉందని, అందువలన ప్రజలు సైబర్ క్రైమ్ నేరస్తుల బారిన పడకుండా సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. యువతి యువకులు ముఖ్యంగా తెలియని నెంబర్ ల నుండి వీడియో కాల్స్ వస్తె స్పందించవద్దని సూచనలు చేశారు. సైబర్ నేరాలకు గురైన బాధితులు వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తద్వారా తాము కోల్పోయిన డబ్బును తిరిగి పొందడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. ఈ ార్యక్రమంలో ఏటూరు నాగారం ఏ ఎస్ పి శివమ ఉపాధ్యాయ ఐపీఎస్ గారు, ఏటూరు నాగారం సిఐ శ్రీనివాస్ గారు, ఏటూరు నాగారం ఎస్హెచ్ఓ రాజ్ కుమార్ వారి విలేజ్ పోలీస్ ఆఫీసర్స్, ఏటూరు నాగారం మండలంలోని అన్ని గ్రామాలలో యాంటీ డ్రగ్ కమిటీలలో పనిచేస్తున్న సభ్యులు, యువత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆగస్టు 13న జరగబోయే చేయూత పెన్షన్దారుల మహా గర్జన విజయవంతం చేయాలి

**మేడ్చల్ జిల్లా ఇన్చార్జి సూరి పాక వాసుదేవరావు మాదిగ పిలుపు**



**కుత్బుల్లాపూర్, జూలై 28, (పీపుల్స్ న్యూస్ ) :** చేయూత పెన్షన్ దారుల ఆగస్టు 13న జరగబోయే చేయూత పెన్షన్దారుల మహా గర్జన విజయవంతం చేయాలని మేడ్చల్ జిల్లా ఇన్చార్జి సూరి పాక వాసుదేవరావు మాదిగ పిలుపునిచ్చారు సోమవారం లూయిస్ బ్రెయిలీ భవన్ లో డిజేబుల్ అసోసియేషన్ వారితో ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్నటువంటి వృద్ధులు వితంతులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు హెచ్ఐవి బాధితులు బోదకాలు ఇబ్బంది పడుతున్న పెన్షన్ దారులకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టినట్టు 4000 వేలు అలాగే 6000 వేలు పెన్షన్ ప్రభుత్వం ఏర్పాటైన కాడి నుంచి ఆగస్టు మొదటి వారంలోనే చెల్లించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్ఎంఎస్పీ పార్టీ ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ, జి అంజయ్య, జి యాదయ్య, యు అంజయ్య ,వి.వి రామయ్య, బిజెపి నాయకులు మహేష్, జి పెంటయ్య, సంగి మహేష్ మాదిగ, కల్మూరి కురుమయ్య, మట్ట నరసింహులు, జి కురుమయ్య తదితరులు పాల్గొన్నారు

# అనుమానమే పెనుభూతమై ఏకంగా కట్టుకున్న భార్యనే కడతేర్చిన భర్త



**తూర్పుగోదావరి జిల్లా :** జీవితాంతం తోడుగా ఉంటానంటూ మూడు ముళ్లు వేశాడు. ఏడు అడుగులు నడిచాడు. సొంతూరు నుంచి అత్తవారి ఊరుకు మకాం మార్చాడు. వారి అన్యోన్య దాంపత్యానికి ఇద్దరు పిల్లలు పుట్టారు. వాళ్లు పెద్దవాళ్లు అయ్యారు. ఇన్నేళ్ల తర్వాత భార్యపై అతనకు అనుమానం మొద లైంది. అది శృతిమించడంతో ఆమెపై కక్ష పెంచుకున్నాడు. ఆఖరిగా ఆమెను అంత మొందించాడు. రాజానగరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజమహేంద్రవరం గ్రామీణ మండలం కొంతమూరుకు చెందిన ఉషారాణి(45)కి నర్సీపట్నం మండలం గిడుగుటూరుకు చెందిన వేమగిరి మాణిక్యంతో పదేళ్ల క్రితం వివాహమైంది. ఆ తర్వాత వీరు కొంతమూరు వచ్చేశారు. అతను వెల్డింగ్ పనిచేసు కుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ ఇద్దరి దంపతులకు తొమ్మిదేళ్ల కుమారుడు నిహంత్, ఏడేళ్ల కుమార్తె నిస్సి ఉన్నారు. అయితే సాఫీగా సాగిపోతున్న వీళ్ల జీవితంలోకి అనుమానం అనే భూతం ప్రవేశించింది. దీంతో గత కొన్ని రోజులుగా భార్యను భర్త మాణిక్యం అనుమానించడం స్టార్ట్ చేశాడు. ఈ అనుమానంతోనే తరచూ ఆమెను వేధిస్తూ ఉండేవాడు. ఇక భర్త వేధింపులను భరించలేకపోయిన భార్య రాజానగరం పోలీసులను ఆశ్రయించింది. భర్త తనను పెడుతున్న టార్చర్ గురించి ఫిర్యాదు చేసింది. దీంతో అప్పటి నుంచి మాణిక్యం ఇంట్లో నుంచి పారిపోయి పోలీసులకు దొరకకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. అయితే తాజాగా శనివారం రాత్రి ఇంటికొచ్చిన మాణిక్యం భార్యతో వాగ్వాదానికి దిగాడు. దీంతో భార్య భర్తల మధ్య గొడవ పెరగడంతో మాణిక్యం సమీపంలోని నాపరాయి తీసుకుని భార్య తలపై బలంగా కొట్టాడు. దీంతో భార్య అక్కడికక్కడే పడిపోయింది. దాడి సమయంలో అక్కడే ఉన్న పిల్లలు వెంటనే పక్కవీధిలో ఉంటున్న అమ్మమ్మకు విషయం చెప్పారు. వాళ్లు వచ్చే సరికి ఉషారాణి అపస్మారస్థితిలో పడిపోవడం గమనించారు. వెంటనే ఆమెను స్థానిక హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ ఆమెను పరీక్షించిన వైద్యులు చనిపోయినట్టు నిర్ధారించారు. మృతురాలి తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు సీఐ ప్రసన్న వీరయ్యగౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అధికారుల లంచావతారం..!



## అక్రమ నిర్మాణాలపై కన్నెత్తి చూడరు..!

**కుత్బుల్లాపూర్ : జూలై 28 (పీపుల్స్ న్యూస్)**
అక్రమ సంపాదనలో టౌన్ ప్లానింగ్ అధికారులు ఆరితేరిపోతున్నారు. అక్రమ నిర్మాణాలను కట్టడి చేయాల్సిన అధికారులే... నోట్ల కట్టలు తీసుకుంటూ ఆదాయానికి మించిన ఆస్తులను సంపాదిస్తున్నారు. గాజుల రామారం రామ్కీ సమీపంలో మైసూర్ బేకరీ కి ఎదురుగా ప్లాట్ నెంబర్ 128 లో నిర్మాణదారుడు పట్టణ ప్రణాళిక విభాగం నుండి కేవలం %వా%o2 రెసిడెన్షియల్ నిర్మాణానికి అనుమతులు తీసుకొని సదరు నిర్మాణదారుడు మాత్రం ఓ భారీ సెల్లార్, ఆపై అనుమతికి మించి మరో అంతస్తు నిర్మించడమే కాకుండా పూర్తి కమర్షియల్ భవనంగా తీర్చిదిద్దాడు. ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవలసిన అధికారులు అటువైపు వెళ్ళేందుకు వెనకడుగు వేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది.

**సర్కిల్ బాస్ కు ముడుపులు ముట్టాయా..! ?**
గాజులరామారం లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులైతే పట్టించుకోవడం మర్చిపోయారు. కానీ గాజులరామారం సర్కిల్ 26 కు బాసుగా వ్యవహరిస్తున్న సదరు అధికారి ఎందుకు మౌన మంత్రం వహిస్తున్నారు అన్నది ఓ ప్రశ్నగా మిగులుతుంది. సర్కిల్ మొత్తానికి ప్రధాన అధికారి అయినప్పటికీ అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై ఎందుకు చర్యలకు ఉపక్రమించడం లేదన్నది ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. బాధ్యత కలిగిన కుర్చీలో కూర్చుని అక్రమార్కులకు అండదండలు అందిస్తున్నారా అన్న... అనుమానాలు సైతం ప్రజలలో ఉన్నాయి. సర్కిల్ పరిధిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలు దగ్గర లక్షల్లో వసూలు చేస్తున్న




పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులు ... అంతో ఇంతో సర్కిల్ బాస్ కు అందజేస్తున్నారా .. అనే అనుమానాలు ప్రజల్లో రేకెత్తుతున్నాయి.

**వర్షానికి మునిగిన సెల్లార్..**
వర్షాకాలం ప్రారంభంలోనే కురిసిన ఓ చిన్నపాటి వర్షానికి 128 అక్రమ నిర్మాణంలో ఏర్పాటు చేసిన భారీ సెల్లార్ పూర్తిగా నీటితో మునిగిపోయింది. విద్యుత్ మీటర్లు వరకు నీళ్లు తాగాయంటే మరి ఆ అక్రమ కట్టడానికి మద్దతు తెలుపుతున్న అధికారులు ఇప్పటికైనా కనువిప్పు కలగాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమ సెల్లార్లో చేరిన వరద నీటి వలన ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత అధికారులు తీసుకుంటారని ప్రజల ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకొని ప్రభుత్వ అధికారులుగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.

# భక్తులకు గుడ్‌న్యూస్.. తిరుపతి-షిర్డీ మధ్య 18 స్పెషల్ రైళ్లు




**తిరుమల:** భక్తులకు ఐఆర్‌సీటీసీ గుడ్ న్యూస్ చెప్పింది. ప్రముఖ పుణ్యక్షేత్రాలైన తిరుపతి, షిర్డీ మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడిపించాలని దక్షిణ మధ్య రైల్వే నిర్ణయించింది. ఈ రెండు సిటీల మధ్య 18 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది. ఆగస్టు 3వ తేదీ నుంచి సెప్టెంబర్ 29 వరకు ఈ రైల్వే సర్వీసులు అందుబాటులో ఉంటాయని తెలిపింది. ప్రత్యేక రైళ్లు నడిచే షెడ్యూల్ ఇదే..%-% ప్రతి ఆదివారం ఉదయం 4 గంటలకు తిరుపతి నుంచి తిరుపతి-సాయినగర్ షిర్డీ రైలు (07637) బయల్దేరి, మరుసటి రోజు ఉదయం10.45 గంటలకు షిర్డీ చేరుకోనుంది. ప్రతి సోమవారం రాత్రి 7.35 గంటలకు షిర్డీ-తిరుపతి రైలు (07638) బయల్దేరి, మంగళవారం అర్ధరాత్రి 1.30 గంట లకు తిరుపతి చేరుకోనుంది. ఆగస్టు 3వ తేదీ నుంచి సెప్టెంబర్ 29 వరకు ప్రతి వారం ఈ ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. స్పెషల్ రైళ్లు ఆగే స్టేషన్ల జాబితారేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రా బాద్, లింగంపల్లి, వికారాబాద్, జహీరాబాద్, బీదర్, బాల్కి, ఉద్గిర్, లాతూర్ రోడ్డు, పర్లి, గంగఖేర్, పర్బని, సేలు, జాల్నా, ఔరంగాబాద్, నాగర్‌సోల్, మన్‌మడ్, కోపర్‌గావ్ స్టేషన్లలో ఆగనుంది.

# హిందువుల వైకుంఠధామానికి 3.20 ఎకరాలు కేటాయించాల్సిందే



## బీజేపీ నేత ఆకుల సతీష్

**కుత్బుల్లాపూర్, జూలై 28, (పీపుల్స్ న్యూస్ ) :** ఇప్పటివరకు హిందువులకు వైకుంఠధామం కోసం ఒక ఎకరం కూడా కేటాయించకపోవడం బాధాకరమని బీజేపీ నేత ఆకుల సతీష్ అన్నారు. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో 2017 ,2020 కలెక్టర్/ఆర్డిఓ ఉత్తర్వుల ప్రకారం హిందూ వైకుంఠధామానికి 3.20 ఎకరాలు కేటాయించకుండా 1.20 ఎకరలు కేటాయిస్తామన్న రెవెన్యూ అధికారుల వైఖరికి నిరసనగా ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో మూడు లక్షల హిందూ జనాభా గలిగిన నిజాంపేట్ కార్పొరేషన్ నందు హిందువుల కోసం నిజాంపేట్ బాచుపల్లి ప్రగతి నగర్ మూడు గ్రామాలకు కలిపి వైకుంఠధామం 10 ఎకరాల స్థలం కేటాయిస్తూ 2017లో అప్పటి కలెక్టర్ ఎం.వి.రెడ్డి కేటాయించడం జరిగిందన్నారు.


PRAJAVANI ACKNOWLEDGEMENT FORM

DATE: 28.07.2025

NAME : A.SATISH
MOBILE NO: 9912345194
VILLAGE: BACHUPALLY
MANDAL: NIZAMPET
FORWADED TO: LC SECTION,COLLECTORATE

కూడా కేటాయించకపోవడం బాధాకరం, 2023 సంవత్సరంలో ముస్లిం మతస్తుల (ఈద్గా) ...
ఇప్పటివరకు హిందువుల వైకుంఠధామం కోసం ఎలాంటి స్థలం కేటాయించకపోవడం అధికారులకు హిందువులన్న హిందూ ధర్మం పట్ల చిన్నచూపుగా కనిపిస్తుంది, కానీ సర్వే నెంబర్ 186 లో వివిధ అవసరాలకు ప్రభుత్వ భూమి ఇవ్వగా తక్కువ భూమి ఉంది అని 80 శాతం జనాభా ఉన్న దూలకు మాత్రం 1.20 ఎకరాలు స్థలం కేటాయించడానికి ఎమ్మార్వో కలెక్టర్కు ప్రొసీడింగ్ రాయడంపై తక్షణమే విరమించుకొని మూడు ఎకరాలు కేటాయించే విధంగా కలెక్టర్ ఉత్తర్వులు ఇవ్వాలని మా యొక్క కనీసం 10% కూడా లేని ముస్లిమ్స్ కోసం రెండు ఎకరాల కేటాయించిన అధికారులు 80 శాతం ఉన్న హిందువులకి ఒకటిన్నర ఎకరాలు ఎలా కేటాయించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు?కావున హిందువుల వైకుంఠధామం కోసం 2020 ఆర్డిఓ ఉత్తర్వుల ప్రకారం 3.20 ఎకరాలు స్థలం వైకుంఠధామం కోసం సర్వే నెంబర్ 186 లో తక్షణమే కేటాయించాలని మా యొక్క డిమాండ్.

*కార్పొరేషన్ పరిధిలో హిందువుల కోసం గతంలో కేటాయించిన విధంగా 10 or 3.2 ఎకరాల వైకుంఠధామానికి స్థలం తక్షణమే కేటాయించాలి.

*80% జనాభా ఉన్న హిందువులకి సర్వే నెంబర్ 186 లో 1.20 కేటాయించడానికి ఎమ్మార్వో కలెక్టర్ కి లెటర్ పంపినట్లుగా సమాచారం, 50 వేల జనాభా లేని ముస్లిమ్స్కి ఈద్గా కోసం రెండు ఎకరాల కేటాయించిన పంచనామా చేసి(20/7/2023) ఈద్గా కోసం అప్పజెప్పడం కాని రెవెన్యూఅధికారులు నాలుగు లక్షల జనాభా ఉంది హిందువులకి 1.20 ఎకరాలు ఏ విధంగా కేటాయిస్తారు?


*హిందూ వైకుంఠధామ కోసం తక్కువ స్థలం కేటాయించడంలో ప్రభుత్వం అధికారులు వివక్షను తక్షణమే విరమించుకోవాలి.

*కార్పొరేషన్ పరిధిలో హిందూ స్మశానవాటికలన్నిటిని అభివృద్ధి చేయాలి.

*గతంలో వివిధ వర్గాలకు కేటాయించిన స్థలాన్ని సర్వే చేసి బౌండరీ ఫిక్స్ చేయాలి. వారికి ఇచ్చిన దానికన్నా ఎక్కువ స్థలం ఇతర అవసరాలకి వాడకుండా చర్యలు తీసుకోవాలి.

A. Satish
(A. Satish)
9912345194

పది ఎకరాలు నందు కనీసం ఒక ఎకరం స్థలంతో కూడా వైకుంఠధామం ఏర్పాటు చేయకపోవడం బాధాకరం, మళ్లీ ఇందులో కేటాయించిన 10 ఎకరాల వైకుంఠధామాన్ని ముస్లిం (3.0ac) క్రిస్టియన్(3.20AC) హిందువులకు (3.20ac కేటాయిస్తూ ఆర్డిఓ మల్లయ్య 2020లో ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది, కానీ ఇప్పటివరకు హిందువులకు వైకుంఠధామం కోసం ఒక ఎకరం కూడా కేటాయించకపోవడం బాధాకరమన్నారు. 2023 సంవత్సరంలో ముస్లిం మతస్తుల (ఈద్గా) కోసం 2 ఎకరాలు కేటాయించడం జరిగిందన్నారు.




ఇప్పటివరకు హిందువుల వైకుంఠధామం కోసం ఎలాంటి స్థలం కేటాయించకపోవడం అధికారులకు హిందువులన్న హిందూ ధర్మం పట్ల చిన్నచూపుగా కనిపిస్తుందన్నారు. సర్వే నెంబర్ 186 లో వివిధ అవసరాలకు ప్రభుత్వ భూమి ఇవ్వగా తక్కువ భూమి ఉంది అని 80 శాతం జనాభా ఉన్న దూలకు మాత్రం 1.20 ఎకరాలు స్థలం కేటాయించడానికి ఎమ్మార్వో కలెక్టర్కు ప్రొసీడింగ్ రాయడంపై తక్షణమే విరమించుకొని, మూడు ఎకరాలు కేటాయించే విధంగా కలెక్టర్ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేయడమే కాకుండా ఏమాత్రం తక్కువ కేటాయించిన ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు..

# తిరుమలకు వచ్చే వీఐపీలపై మాజీ ఉపరాష్ట్రపతి ఆసక్తికర వ్యాఖ్యలు



**తిరుమల :** భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడుతిరుమలకు వచ్చే వీఐపీ భక్తులకు పలు ఆసక్తికర సూచనలు చేశారు . సోమవారం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆయనకు రంగ నాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం అందించగా, టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం ఎదుట మీడియాతో మాట్లాడారు. సామాన్య భక్తుల కోసం వీఐపీలు ఏడాదికి ఒకసారి మాత్రమే తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలని సూచించారు. ఆలయంలో స్వామివారి దర్శనానికి ఉండే స్థలం, సమయం పరిమితంగా ఉండటంతో బయట ఎంత మంచి ఏర్పాట్లు చేసినప్పటికీ భక్తుల రద్దీ కారణంగా సామాన్య భక్తులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో వీఐపీలు ఏడాదికోసారి మాత్రమే పరిమిత సంఖ్యలో కుటుంబ సభ్యులను తీసుకువస్తే దేవస్థానం నిర్వహణకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉంటుందన్నారు. ప్రజా ప్రతినిధులందరూ భాధ్యతతో హుందాగా ఈ సూచనను పాటించాలని కోరారు. కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విజయవాడలో నీటి సరఫరాని ప్రధాని మోదీ అభినందించారు: మంత్రి నారాయణ



**అమరావతి:** విజయవాడలో నీటి సరఫరాను ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందించడం గర్వకారణమని మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. మన్ కీ బాత్‌లో విజయవాడలో నీటి సరఫరాపై ప్రధాని ప్రశంసలు కురిపించారని చెప్పుకొచ్చారు. విజయవాడలో నీటి నిర్వహణ చాలా బాగుందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ధ్యానచంద్ర, ఇతర అధికారులు, సిబ్బందికి మంత్రి నారాయణ అభినందనలు తెలిపారు. ఈ మేరకు (సోమవారం) మంత్రి నారాయణ ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రధాని మోదీ వ్యాఖ్యలు కూటమి ప్రభుత్వ అభివృద్ధికి నిదర్శనమని మంత్రి నారాయణ ఉద్ఘాటించారు. సీఎం చంద్రబాబు పర్యవేక్షణతో విజయవాడలో ఇటీవలే స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు దక్కించుకుందని తెలిపారు. విజయవాడ కార్పొరేషన్‌లో ప్రతి రోజూ 16 లక్షల మందికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొండప్రాంతాల్లో సైతం ఎలాంటి ఇబ్బంది లేకుండా నీటి సరఫరా చేస్తున్నామని వివరించారు. సీఎం చంద్రబాబు కృషితో రాష్ట్రానికి అమృత్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందని గుర్తుచేశారు. అమృత్ పథకం ద్వారా ఏపీవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల్లో వచ్చే మూడేళ్లలో ప్రతి ఇంటికీ తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# ఏపీలో సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లలో బయటపడుతున్న అక్రమాలు

**విశాఖపట్నం:** నగరంలోని సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లో అక్రమాలు బయటపడుతున్నాయి. హైదరాబాద్‌కు చెందిన ఓ జంట ఫిర్యాదుతో సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ అక్రమాల డొంక కదిలింది. విశాఖపట్నంలో గత రెండేళ్లుగా రహస్యంగా సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌ని ఓ డాక్టర్ నడుపుతున్నారు. హైదరాబాద్‌కు చెందిన మహిళ విశాఖలోనే చికిత్స పొందినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. విశాఖ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లో మహిళలకు వైద్యం చేసినట్లు అనేక అనుమానాలు వస్తున్నాయి. జిల్లాలో 50 ఫెర్టిలిటీ సెంటర్‌లలో.. కేవలం 9 కేంద్రాలకు మాత్రమే సరోగసీకి ప్రభుత్వ అనుమతి ఉంది. గత రెండేళ్లుగా విశాఖపట్నం ఫెర్టిలి టీ సెంటర్‌లని పట్టించుకోలేదు. ఫెర్టిలిటీ సెంటర్లు అక్రమ దందా లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సృష్టి వ్యవహారంతో మిగిలిన ఫెర్టిలిటీ సెంటర్‌లపై కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తనిఖీలు చేస్తే మరిన్ని వాస్తవాలు బయటపడే అవకాశాలు ఉన్నాయి

# హరిహర వీరమల్లు సినిమాపై దుష్ప్రచారం చేస్తున్నారు వైసీపీపై మండిపడ్డ నాగబాబు



**విశాఖపట్నం :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రంపై వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్సీ నాగబాబు మండిపడ్డారు. ఇది చాలా దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖపట్నం సీతంపేటలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాగబాబు మాట్లాడుతూ.. వైసీపీని, ఆ నేతలను ఏమనాలో అర్థం కావడం లేదని తెలిపారు. వైసీపీ అరాచకాలపై పోరాటం చేయాలని జనసేన కార్యకర్తలకు సూచించారు. ప్రభుత్వం విషయంలోనూ వైసీపీ చేస్తున్న వ్యతిరేక ప్రచారాన్ని కూటమి నేతలు, కార్యకర్తలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మరో 20 ఏళ్లు వైసీపీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదని నాగబాబు అన్నారు. కూటమి ప్రభుత్వం సమన్వయంతో సమర్థంగా పరిపాలిస్తోందని చెప్పారు. చిన్న చిన్న లోపాలు ఉంటే వాటిని సమన్వయ కమిటీ పరిష్కరిస్తుందని తెలిపారు. ఇక మంత్రి పదవిపై నాగబాబు స్పందిస్తూ.. తనకు పదవులపై ఆశ లేదని తెలిపారు. జనసేన కార్యకర్తగా ఉండటమే తనకు ఇష్టమని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక జనసేనలో ఎటువంటి కమిటీ వేయలేదని తెలిపారు. జనసేన సైనికులు ఓర్పుతో పార్టీకి అండగా నిలబడాలని నిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్తను జనసేన పార్టీ గుండెల్లో పెట్టుకుని చూసుకుంటుందని నాగబాబు తెలిపారు. తాను ఉత్తరాంధ్రలోనే ఉంటానని.. నెలలో ఐదు నుంచి పది రోజుల పాటు ఉత్తరాంధ్ర జనసేన కార్యకర్తలను కలుస్తానని పేర్కొన్నారు. దామాషా ప్రకారం జనసేనకు నామినేటెడ్ పదవులు వస్తాయని చెప్పారు. మరికొద్దిరోజుల్లో జనసేన సభ్యత్వ నమోదు జరుగుతుందని.. జనసేన సభ్యత్వం ఏ కార్యకర్త ఎక్కువగా చేస్తారో వారినే నామినేటెడ్ పదవులు వర్తిస్తాయని తెలిపారు.

# లోక్‌సభలో కార్యకలాపాలు మొదలైన వెంటనే గందరగోళం ఉభయ సభలు వాయిదా

**న్యూ ఢిల్లీ:** లోక్‌సభలో (జూలై 28, 2025న) కార్యకలాపాలు ప్రారంభమైన వెంటనే గందరగోళ వాతావరణం నెలకొంది. ఈ రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి ఆపరేషన్ సిందూర్‌పై ప్రత్యేక చర్చ జరగనుంది. దీనిని రక్షణ మంత్రి ప్రారంభిస్తారు. ఈ చర్చలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా పాల్గొంటారు. ఈ చర్చ భారతదేశం జాతీయ భద్రత, విదేశీ విధానం వంటి కీలకమైన అంశాలను తెరపైకి తీసుకురానుంది. ఉభయ సభలలో కార్యకలాపాలు ఆరంభంలోక్‌సభ, రాజ్యసభలలో పార్లమెంటు కార్యకలాపాలు ఉదయం ప్రారంభమయ్యాయి. కార్యకలాపాలకు ముందు ప్రధాని మోదీ పార్లమెంటుకు చేరుకున్నారు. వర్షాకాల సమావేశాల సందర్భంగా, భారత బ్లాక్ నాయకుల సమావేశం కూడా జరుగుతోంది. ఈ సమావేశంలో రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే వంటి ప్రతిపక్ష నాయకులు పాల్గొన్నారు. ఆపరేషన్ సిందూర్‌కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు, ఆపరేషన్ సిందూర్‌ను మారుతున్న భారతదేశానికి చిహ్నంగా అభివర్ణించారు. ఈ చర్చలో భారత సైన్యం నైతికతను లేదా దేశ ప్రతిష్టను దెబ్బతీసే భాషను ఉపయోగించవద్దని



ప్రతిపక్షాలను కోరుతున్నట్లు తెలిపారు. పాకిస్తాన్‌తో సంబంధిత ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ గతంలో తీసుకున్న వైఖరిని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పాకిస్తాన్ భాషను మాట్లాడకూడదని హెచ్చరించారు. అనురాగ్ ఠాకూర్ ఆరోపణలు బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్, మాజీ హోం మంత్రి పి. చిదంబరం ప్రకటనపై స్పందిస్తూ, పాకిస్తాన్, ఉగ్రవాదం విషయంలో కాంగ్రెస్ పాకిస్తాన్‌కు మద్దతు ఇస్తోంది. పహల్గామ్ ఉగ్రవాద దాడి గురించి చర్చ జరుగుతున్న సమయంలో చిదంబరం వ్యాఖ్యలు భారత వ్యతిరేక మనస్తత్వాన్ని చూపిస్తాయని ఆరోపించారు. కాంగ్రెస్ స్పందనకాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్, ఆపరేషన్ సిందూర్‌పై ప్రభుత్వం నిజం చెప్పాలని డిమాండ్ చేశారు. మేము మా స్పీకర్ల జాబితాను స్పీకర్ కార్యాలయానికి సమర్పిస్తామన్నారు. పహల్గామ్ ఉగ్రవాదులు పాకిస్తాన్ నుంచి వచ్చారని ఎటువంటి ఆధారాలు లేవని చిదంబరం చెప్పిన విషయంపై మరింత సమాచారం ఇవ్వగలరా అని ప్రశ్నించారు. ఎంపీల నిరసనపార్లమెంట్ హౌస్‌లోని మకర ద్వార్ వద్ద బీజేపీ మహిళా ఎంపీలు నిరసన తెలిపారు. డింపుల్ యాదవ్‌పై అభ్యంతరకర వ్యాఖ్యల కేసును నిరసిస్తూ వారు ఈ నిరసన చేపట్టారు. ఇది సభలో మరింత ఉద్రిక్తతను సృష్టించింది. ఇదే సమయంలో ప్రతిపక్ష ఎంపీలు లోక్‌సభలో గందరగోళం సృష్టించడంతో లోక్‌సభ, రాజ్యసభ కార్యకలాపాలు మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి.

# ఉత్తరప్రదేశ్ లాంగెస్ట్ సీఎంగా యోగీ ఆదిత్యనాథ్‌కు గుర్తింపు

**ఉత్తరప్రదేశ్ :** ఉత్తరప్రదేశ్ కు వరుసగా అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా యోగీ ఆదిత్యనాథ్ గుర్తింపు పొందారు. యూపీకి వరుసగా అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా ఇప్పటివరకు మాజీ సీఎం గోవింద్ వల్లభ్ పంత్ ఉన్నారు. ఇప్పుడు ఆయన రికార్డును యోగీ ఆదిత్యనాథ్ బద్దలుకొట్టారు. గోవింద్ వల్లభ్ పంత్ వరుసగా 8 సంవత్సరాల 127 రోజులు ముఖ్యమంత్రిగా కొనసాగి, రాష్ట్రానికి వరుసగా అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు. సోమవారంతో కలిపి యోగీ ఆదిత్యనాథ్ వరుసగా 8 సంవత్సరాల 4 నెలల 10 రోజులు యూపీ సీఎంగా కొనసాగారు. దాంతో గోవింద్ వల్లభ్ పంత్ రికార్డు బద్దలైంది. ఈ విషయాన్ని యూపీ సీఎంవో వెల్లడించింది.



# కాపీరైట్ కేసు ఇళయరాజా పిటీషన్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ:** ప్రఖ్యాత సంగీత దర్శకుడు ఇళయరాజా వేసిన పిటీషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. సంగీతానికి సంబంధించిన 536 వర్క్స్ అంశంలో ఇళయరాజా కాపీరైట్ కేసు వేశారు. అయితే బాంబే హైకోర్టులో ఉన్న ఆ కేసును మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేయాలని అత్యున్నత న్యాయస్థానాన్ని ఆయన అభ్యర్థించారు. ఆ పిటీషన్‌ను ఇవాళ సుప్రీం తిరస్కరించింది. సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్, ఎన్వీ అంజారియాలతో కూడిన ధర్మాసనం ఆ పిటీషన్‌ను డిస్మిస్ చేసింది. మ్యూజిక్ డైరెక్టర్ ఇళయరాజా సుమారు 1500 చిత్రాలకు 7500 పాటలు కంపోజ్ చేశారు. అయితే ఇళయరాజాకు చెందిన మ్యూజిక్ ఎన్ మేనేజ్మెంట్ ప్రైవేట్



లిమిటెడ్ సంస్థ తమ వద్ద ఉన్న 536 పాటలను అక్రమంగా వాడుకుంటున్నట్లు సోనీ మ్యూజిక్ ఎంటర్‌టైన్మెంట్ ఇండియా సంస్థ ఆరోపించింది. ఈ నేపథ్యంలో 2022లో బాంబే హైకోర్టు కేసు దాఖలు చేసింది. ఆ 536 పాటలను ఓరియంటల్ రికార్డ్స్ ఎకో రికార్డింగ్ నుంచి తీసుకున్న సోనీ కంపెనీ చెప్పింది. అయితే ఆ మ్యూజిక్ వర్క్స్ విషయంలో కేసు దాఖలు చేసిన ఇళయరాజా.. పిటీషన్‌ను మద్రాసు హైకోర్టుకు ట్రాన్స్‌ఫర్ చేయాలని కోరారు. సోనీ సంస్థ క్లెయిమ్ చేస్తున్న 536 పాటల్లో 310 పాటలపై మద్రాసు హైకోర్టులో కేసు విచారణ జరుగుతున్నట్లు ఇళయరాజా పేర్కొన్నారు. ఇళయరాజా కంపెనీ తరపున సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణన్‌తో పాటు అడ్వకేట్ ఉత్సవ్ త్రివేది వాదిస్తున్నారు.

# జస్టిస్ యశ్వంత్ వర్మా కేసు
## సుప్రీంకోర్టు చర్యలు వివాదాస్పదం

**ఢిల్లీ:** దేశంలో న్యాయవ్యవస్థ స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా పనిచేస్తుందని అందరూ భావిస్తారు. కానీ, ఢిల్లీ లోని ఓ హైకోర్టు జడ్జి నివాసంలో భారీ మొత్తంలో నగదు లభ్యమైన ఘటన కేసు తీర్పు మాత్రం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. ఈ కేసులో జస్టిస్ యశ్వంత్ వర్మా సుప్రీంకోర్టు చర్యలను సవాలు చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారం ప్రస్తుతం హాట్ టాపిక్?గా మారింది ఏం జరిగింది..జస్టిస్ యశ్వంత్ వర్మా ఢిల్లీ హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేస్తున్న సమయంలో, ఆయన నివాసంలో అగ్నిప్రమాదం సంభవించింది. ఈ సందర్భంగా ఆయన ఇంటిలో భారీ మొత్తంలో నగదు లభ్యమైంది. ఈ ఘటన అనేక అనుమానాలకు, అవినీతి ఆరోపణలకు దారితీసిం ది. దీని పర్యవసానంగా, జస్టిస్ వర్మాను ఢిల్లీ హైకోర్టు నుంచి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేశారు. అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా ఈ ఆరోపణలను పరిశీలిం చడానికి ముగ్గురు న్యాయమూర్తులతో ఒక ప్యానెల్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్యానెల్ నివేదిక ఆధారంగా జస్టిస్ వర్మాను తొలగించాలని సిఫార్సు చేశారు. సుప్రీంకోర్టులో పిటిషన్‌జస్టిస్ వర్మా ఈ సిఫార్సును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌లో భారతదేశ సుప్రీంకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను ప్రతివాదులుగా చేర్చారు. అయితే, సుప్రీంకోర్టు ఈ పిటిషన్ దాఖలు చేసిన తీరును తప్పుబట్టింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన బెంచ్ ఈ పిటిషన్ దాఖలు చేయకూడదని తెలిపింది. మీ ప్రధాన సమస్య సుప్రీంకోర్టుతోనే ఉందని తెలిపింది. అలాగే, ముగ్గురు న్యాయమూర్తుల ప్యానెల్ నివేదికను పిటిషన్‌తో జతచేయకపోవడంపై కూడా జస్టిస్ దత్తా అసంతృప్తి వ్యక్తం చేశారు. కపిల్ సిబల్ వాదనలుఈ కేసులో జస్టిస్ వర్మా తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదించారు. రాజ్యాంగంలో న్యాయమూర్తిని తొలగించేందుకు స్పష్టమైన నిబంధనలు ఉన్నాయని, ఆ నిబంధనల ప్రకారం న్యాయమూర్తి తప్పిదం నిరూపితం కాకముందే ఆయనపై చర్చ జరపడం సరికాదని వాదించారు. రాజ్యాంగం ప్రకారం, న్యాయమూర్తి తప్పిదం నిరూపితం కాకుండా పార్లమెంటులో కూడా చర్చించడం నిషేధమన్నారు. రాజ్యాంగ విరుద్ధమని..అలాంటప్పుడు, ఈ విధంగా బహిరంగంగా చర్చలు, మీడియా ఆరోపణలు, న్యాయమూర్తులపై విమర్శలు చేయడం రాజ్యాంగ విరుద్ధమని సిబల్ పేర్కొన్నారు. అలాగే, నగదు జస్టిస్ వర్మా ఇంటిలోని అవుట్‌హౌస్‌లో లభ్యమైందని, అది జడ్జికి చెందినదని ఎలా నిర్ధారించగలమని ప్రశ్నించారు. దీనికి జస్టిస్ దత్తా, పోలీసులు, ఎఫ్ఐఆర్, సిబ్బంది అంతా అక్కడ ఉన్నారు, నగదు లభ్యమైందని సమాధానమిచ్చారు. సిబల్ మాత్రం, జడ్జి సిబ్బంది అక్కడ లేరని, ప్యానెల్ నివేదిక విశ్వసనీయం కాదని వాదించారు.



# ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంటులో చర్చ శశి థరూర్ ఎందుకు దూరం

**న్యూఢిల్లీ:** భారత పార్లమెంట్‌లో ఆపరేషన్ సిందూర్‌పై ప్రత్యేక చర్చ మొద లైంది. ఈ చర్చలో కాంగ్రెస్ పార్టీ కీలక నేత, ఎంపీ శశి థరూర్ పాల్గొనమని పార్టీ కోరినప్పటికీ, ఆయన తిరస్కరించారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ దాడికి ప్రతీ కారంగా భారత సైన్యం పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రవాద లక్ష్యాలపై దాడులు చేసింది. కాంగ్రెస్ తరపునఈ చర్చలో రాహుల్ గాంధీ, గౌరవ్ గొగోయ్, ప్రియాంక గాంధీ వాద్రా, దీపేందర్ హుడా, పరిణీతి షిండే, షఫీ పరంబిల్, మాణిక్యం ఠాగూర్, రాజా బరద్‌లు కాంగ్రెస్ తరపున పాల్గొన్నారు. ఈ జాబితాలో శశి థరూర్ పేరు లేకపోవడం చర్చనీయాంశమైంది. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా అమెరికాకు వెళ్లిన అత్యంత ముఖ్యమైన ప్రతినిధి బృందాన్ని థరూర్ నడిపించారు. అయినప్పటికీ, ఆయన ఈ చర్చ నుంచి తప్పుకోవడం అనేక మందికి ఆశ్చర్యాన్ని కలిగించింది. జర్నలిస్ట్ ఒకరుఈ క్రమంలోనే పార్లమెంట్‌కు చేరుకున్న థరూర్?ను ఆపరేషన్ సిందూర్ గురించి



మాట్లాడతారా అని ఓ మీడియా ప్రయత్నించగా, ఆయన మీడియా అడిగిన ఈ ప్రశ్నను తప్పించుకుని వెళ్లిపో యారు. థరూర్ మాత్రం ఈ అంశంపై మాట్లాడటానికి ఆసక్తి చూపించలేదు. మీడియా ఎదురుగా నిలబడ్డా, ప్రశ్నను తేలికగా తప్పించుకుని ముందుకు కొనసాగారు. చివరి నిమిషానికిఅదే సమయంలో కాంగ్రెస్ ఎంపీ రెణుకా చౌదరి చివరి నిమిషానికి సభకు చేరుకుని థరూర్‌తో మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ, ఆయన ఎక్కడైనా మాట్లాడే హక్కును కల్గి ఉన్నారు. కానీ నేను అనుమతి ఇవ్వలేను కదా అని వ్యాఖ్యానించారు. ఇదే సందర్భంలో కాంగ్రెస్ వర్గాలు మాత్రం ఆయన నిర్ణయాన్ని గౌరవించాల్సిందే అంటున్నాయి. ఆయన పార్లమెంటు చర్చలో పాల్గొనకపోయినప్పటికీ, పార్టీకి పూర్తి మద్దతుతో ఉన్నారని చెబుతున్నారు. థరూర్ గైర్హాజరీపై ఏవైనా విభేదాలు ఉన్నాయనే కోణాన్ని సైతం తోసిపుచ్చాయిఎందుకు దూరం..ఇదంతా చూస్తు ంటే థరూర్ నిర్ణయం వెనుక వ్యక్తిగత కారణాలా? లేక పార్టీతో కొంత అ సంతృప్తి ఉందా? అనేది ప్రశ్నగా మిగిలిపోయింది. అయితే రాజ కీయంగా ఇది పెద్ద చర్చనీయాంశంగా మారినప్ప టికీ, అధికా రికంగా మాత్రం థరూర్ గురించి ఎలాంటి సమాచారం రావడం లేదు. ఈదూరం ఇంకా ఎన్ని రోజులు కొనసాగుతుందో చూడాలి మరి.

# నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన ఫ్యామిలీ

**జార?ండ్ :** సెల్ఫీ పిచ్చి ఓ కుటుంబాన్ని ప్రమాదంలోకి నెట్టింది. సెల్ఫీ తీసుకునే క్రమంలో ప్రమాదవశాత్తూ నీటి ప్రవాహంలో కొట్టుకుపోయింది. అప్రమత్తమైన స్థానికులు, మత్స్యకారులు వెంటనే స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. జార?ండ్ లోని ధన్‌బాద్ సమీపంలో గల ప్రసిద్ధ భటిండా జలపాతం వద్ద జరిగిందీ ఘటన. వివరల్లోకి వెళితే.. పశ్చిమ బెంగాల్‌లోని బర్ధమాన్ జిల్లాకు చెందిన ఓ కుటుంబం భటిండా జలపాతం సందర్శనకు వెళ్లింది. అక్కడ జలపాతం వద్ద సెల్ఫీ తీసుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో ఓ మహిళ ప్రమాదవశాత్తూ జారి నీటిలో పడిపోయింది. అప్రమత్తమైన భర్త, పిల్లలు ఆమెను రక్షించేందుకు వెంటనే నీటిలోకి దూకేశారు. ఇదీ చదవండి.. శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహంజలపాతం వద్ద నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో నలుగురూ మునిగిపోయి కొట్టుకుపోయారు. అక్కడే ఉన్న జాలర్లు వారిని గమనించి నీటిలోకి దూకి వారిని రక్షించడంతో ఆ ఫ్యామిలీ ప్రాణాలతో బయటపడింది. వారంతా ప్రస్తుతం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారికి ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. అయితే ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# పహల్గాం దాడికి అమిత్‌షా బాధ్యత తీసుకోవాలి: గౌరవ్ గొగోయ్

**న్యూఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో ప్రత్యేక చర్చ జరుగుతోంది. తొలుత కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రత్యేక చర్యలో పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ చర్చలో పాల్గొంటూ, జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో భద్రతా లోపాలకు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా బాధ్యత తీసుకోవాలన్నారు. భద్రతా లోపాల నిందను లెఫ్టినెంట్ గవర్నర్‌పై నెట్టేయండి సరికాదని పేర్కొన్నారు. టెర్రరిస్టులను ఇంతవరకూ ఎందుకు పట్టుకోలేదుపహల్గాం ఉగ్రదాడి జరిగి 100 రోజులైన తర్వాత కూడా ఆ దాడిలో పాల్గొన్న ఐదుగురు ఉగ్రవాదులను పట్టుకోవడంలో కేంద్ర వైఫల్యాన్ని గౌరవ్ గొగోయ్ ప్రశ్నించారు. ఘటన జరిగి ఇన్ని రోజులైనా ప్రభుత్వం నుంచి ఎలాంటి సమాధానం లేదన్నారు. 'మీ దగ్గర డ్రోన్లు, పెగాసస్‌లు, శాటిలైట్లు ఉన్నాయి. కానీ ఉగ్రవాదులను పట్టుకోలేక



పోయరు' అని నిలదీశారు. పాక్ నుంచి ఎలా పహల్గాం చేరారు ఆపరేషన్ సిందూర్‌పై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేసిన ప్రకటనలో జమ్మూకశ్మీర్‌లో ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడికి సంబంధించిన కీలక ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడంలో విఫలమయ్యారని గొగోయ్ విమర్శించారు. పర్యాటకులను వాళ్లు ఎలా చంపారు? అని ప్రశ్నించారు. ఐదు గురు ఉగ్రవాదులు పాకిస్థాన్ నుంచి ఎలా ఇండియాలో ప్రవేశిం చారు, వారు ఉద్దేశం ఏమిటనేది దేశ ప్రజలు తెలుసుకోవాలని అనుకుంటున్నారని అన్నారు. కాల్పుల విరమణపై ప్రధాని మాట్లాడాలిపాకిస్థాన్‌తో కాల్పుల విరమణకు భారత్ ఎందుకు అంగీకరించిందో రక్షణమంత్రి కాకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభకు చెప్పాలని విపక్షాలు కోరుతున్నట్టు గొగోయ్ పేర్కొన్నారు. వాణిజ్య పరిణామాలు చూపించి ఇండియా, పాకిస్థాన్‌ను కాల్పుల విరమణకు ఒప్పించినట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 26 సార్లు చెప్పారని, అసలు దీని వెనుక అసలు నిజం ఏమిటో ప్రభుత్వం చెప్పాలని తాము కోరుకుంటున్నామని అన్నారు. పాకిస్థాన్‌కు ఆర్థిక సాయం అందించకుండా ఐఎంఎఫ్‌ను ఎందుకు భారత్ అడ్డుకోలేకపోయిందని ప్రశ్నించారు.


# పది వేలు అప్పుగా ఇవ్వనందుకు

**న్యూఢిల్లీ:** పది వేలు అప్పుగా ఇవ్వనందుకు ఒక వ్యక్తిని సహెూద్యోగి హత్య చేశాడు. ఫామ్‌హౌస్‌లోని ట్యాంకులో మృతదేహాన్ని పడేశాడు. ఆ వ్యక్తి మిస్సింగ్‌పై ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చివరకు నిందితుడైన సహెూద్యోగిని అరెస్ట్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన 42 ఏళ్ల సీతా రామ్ గత పదేళ్లుగా ఢిల్లీలోని ఛత్తర్‌పూ ర్‌లో ఉన్న ప్రైవేట్ ఫామ్‌హౌస్‌లో పని చేస్తున్నాడు. అతడు ఒంటరిగా అక్కడ నివసిస్తున్నాడు. కాగా, 47 ఏళ్ల చంద్ర ప్రకాష్ అదే ఫామ్‌హౌస్‌లో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. సీతా రామ్‌ను అతడు పది వేలు అప్పు అడిగాడు. ఇవ్వకపోవడంతో వారిద్దరి మధ్య ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో చంద్ర ప్రకాష్ ఆగ్రహించాడు. బండరాయితో మోది సీతా రామ్‌ను హత్య చేశాడు. ఆ ఫామ్‌హౌస్‌లోని ట్యాంకులో మృతదేహన్ని పడేశాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు. అయితే, చంద్ర ప్రకాష్ కూడా కనిపించకపోవడంతో అతడిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. పాలం ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించి అరెస్ట్ చేశారు. అతడ్ని ప్రశ్నిం చగా పది వేలు అప్పు ఇవ్వనందుకు జరిగిన ఘర్షణలో సీతా రామ్‌ను హత్య చేసినట్లు ఒప్పుకు న్నాడని పోలీస్ అధికారి తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.




# యూరోపియన్ యూనియన్‌తో భారీ వాణిజ్య ఒప్పందం డొనాల్డ్ ట్రంప్ ప్రకటన

**అమెరికా:** యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య ఎట్టకేలకు వాణిజ్య ఒప్పందం కుదిరింది. తమ మధ్య భారీ ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం ప్రకటించారు. స్కాట్‌లాండ్‌లోని తన గోల్ఫ్ రిసార్ట్‌లో ఈయూ ప్రెసిడెంట్ అర్సులా వాన్ డెర్ లెయన్‌తో చర్చల అనంతరం ట్రంప్ ఈ ప్రకటన చేశారు. ఈ ఒప్పందంలో భాగంగా ఈయూ అమెరికాకు ఎగుమతి చేసే వస్తువులపై కనీస సుంకాన్ని 15 శాతంగా నిర్ణయించామని తెలిపారుఅమెరికా, ఈయూ దేశాల మధ్య ఒప్పందం కుదరడంతో వాణిజ్య యుద్ధ భయాలు తొలగిపోయాయి. ఆగస్టు 1 తరువాత ఈయూ ఉత్పత్తులపై 30 శాతం కనీస సుంకాన్ని విధించేందుకు గతంలో అమెరికా ప్రభుత్వం నిర్ణయించింది. వాణిజ్య ఒప్పందం కుదరడంతో ఈయూ దేశాలకు భారీ ఊరట దక్కింది. ఇది గతంలో ఎన్నడూ చూడని భారీ వాణిజ్య ఒప్పందమని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఈయూ ఆటోమొబైల్, ఫార్మాసిటికల్ రంగాలు సహా అన్నిటిపైనా 15 శాతం సుంకం ఉంటుందని తెలిపారు. అమెరికా



నుంచి 750 బిలియన్ డాలర్ల విలువైన ఇంధనాలను కూడా కొనుగోలు చేసేందుకు ఈయూ అంగీకరించిందని అన్నారు. అమెరికాలో మరో 600 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు ఈయూ సంసిద్ధత వ్యక్తం చేసిందని తెలిపారు. అమెరికా మిలిటరీ ఉత్పత్తుల కొనుగోలు కూడా ఈయూ అంగీకరించిందని అన్నారు. 27 సభ్య దేశాలున్న ఈయూ తరపున చర్చల్లో పాల్గొన్న ప్రెసిడెంట్ అర్సులా.. అమెరికాతో ఒప్పందంపై హర్షం వ్యక్తం చేశారు. అమెరికా నుంచి ఎల్ఎన్‌జీ, చమురు, అణు ఇంధనాన్ని కొనుగోలు చేస్తామని అన్నారు. రాబోయే మూడేళ్లల్లో ఈ కొనుగోళ్లు ఉంటాయని చెప్పారు. రష్యా ఇంధనాల నుంచి ఇతర వనరులపై మళ్లే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఇది తమకు ఆమోదయోగ్యమైన ఒప్పందం అని మీడియాతో వ్యాఖ్యానించారు. స్థిరత్వం నెలకొంటుందని, ఇరు దేశాల్లోని వ్యాపారాలకు ఇది అవసరమని అభిప్రాయపడ్డారు. విమానాలు, కొన్ని రకాల రసాయనాలు, వ్యవసాయ ఉత్పత్తులు, ఇతర క్రిటికల్ ముడి సరుకులపై ద్వైపాక్షిక పన్ను రాయితీలకు కూడా అంగీకారం కుదిరినట్టు తెలిపారు. ప్రస్తుతం అమెరికా, ఈయూ మధ్య దాదాపు 1.6 ట్రిలియన్ డాలర్ల వాణిజ్యం ఉంది.

# పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అపహాస్యం

వారం రోజులుగా పార్లమెంటులో ప్రతిష్ఠంభన కొనసాగుతూనే ఉంది. సమస్యలపై చర్చించాలన్న ఆసక్తి అధికార విపక్షాలకు లేకుండా పోయింది. సభ ప్రారంభం కాగానే గోడవ చేయడం విపక్షాల వంతు అయితే వాయిదా వేయడం స్పీకర్ విధిగా మారింది. సోమవారం ఉద్యం కూడా ఇదే తరహాలో మధ్యాహ్నానికి సభ వాయిదా పడింది. దీనిబదులు సమస్యలు ముందుకు వేసుకుని ఏరోజు ఏది చర్చించాలన్నది నిర్ణయం తీసుకోవచ్చు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ రూపాల్లో చర్చించేందుకు ఉన్న అవకాశాలను వినియోగించు కోవాలి. కానీ ప్రతిష్టంభనతో సాధించేదేమీ లేదని ఇరు పక్షాలు కూడా గుర్తించాలి. ఇప్పుడు వర్షాకాల సమావేశాలు సైతం ఒక్కటంటే ఒక్క సమస్యపై చర్చించడం లేదు. ఈనెల 21న పార్లమెంట్ సమావేశాలు మొదలయ్యాయి. నేటికీ ఒక్క సమస్యపైనా చర్చలేదు. చర్చకు సిద్ధమని అధికార పక్షం చెబుతున్నా.. విపక్షాలకు మాత్రం అవకాశం ఇవ్వడం లేదు. భారతదేశం, ప్రజాస్వామ్యం గురించి గొప్పలు చెప్పడం మనకు బాగా అలవాటయ్యింది. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పార్లమెంట్ అధికారంలో ఉన్న ఒకరిద్దరు నేతల కనుసన్నల్లో సాగుతున్నాయి. ఎందుకిలా అన్న ఆలోచన కూడా చేయడం లేదు. ఇదేదో అధికార,విపక్షాల సమస్యగా చూస్తున్నారు. ఇక్కడ 140కోట్ల ప్రజలంతా ఆందోళనలతో ఉన్నా పట్టించుకోవం లేదు. వరదలతో దేశం మునుగుతున్నా చర్చించడం లేదు. భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మేడిపండు చందంగా మారిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. వ్యక్తిస్వామ్యం, నిరంకుశత్వం ప్రబలిపోతోంది. పార్లమెంట్, అసెంబ్లీల్లో ప్రజల సమస్యల పై చర్చ జరగడం లేదు. అధికార విపక్షాలు కలసి ఇదేదో తమ సొంత జాగీరుగా భావించి.. సమావేశాలను నడుపుకుంటున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా ఇదే తంతు సాగుతోంది. బిజెపి అధికారం చేపట్టిన తరవాత అసలు సమస్యలపై చర్చ అన్నది మరచిపోయారు. సమస్య ఏదైనా పార్లమెంటులో చర్చకు రావడం లేదు. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీల్లో ఇదే పద్దతి సాగు తోంది. రాష్ట్రాల్లో కూడా అధికార పార్టీ నేతలు చర్చలకు అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే చట్టసభల్లో చర్చించకుండానే చట్టాలు వస్తున్నాయి. చట్టసభల్లోచర్చించకుండా సమస్యలను దాట వేస్తున్నారు. ఎందుకిలా చేస్తున్నామన్న ఆలోచనచేయడం లేదు. రాబోయే తరాలకు ఎలాంటి సందేశం ఇవ్వబోతున్నారో చెప్పడం లేదు. అధికార, విపక్షాలు తమ రాజకీయ ఎజెండాతో పనిచేయడం వల్లనే ఇలా జరుగుతోంది. ఇలా ఒక్క సమస్యపైనా చర్చించకుండా కాలం గడిపేస్తున్నారు. దేశంలో పెరుగుతున్న ధరలు, జీఎస్టీ పెంపు, వరదలు, నిరుద్యోగం లాంటి అంశాలపై చర్చించి జవాబివ్వా లని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రతిపక్షాలు ప్రవేశ పెడుతున్న వాయిదా తీర్మానాలను సభాపతులు బుట్టదాఖలు చేస్తున్నారు. కనీసం సభావ్యవహారాల కమిటీ సమావేశాల్లో కూడా కీలక అంశాలపై చర్చకు సమయాన్ని కేటాయించేందుకు ప్రభుత్వం మనస్ఫూర్తిగా ముందుకు రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైనప్పుడల్లా ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశంపై చర్చించడానికి తాము సిద్ధమని ప్రధాని మోడీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించడం ఆనవాయితీగా మారింది. తొలిరోజు ప్రధాని మోడీ కూడా సభ సజావుగా సాగాలని, ఈ సమావేశాలకు ప్రాధాన్యం ఉందని అంటున్నారు. అయితే పార్లమెంట్ సమావేశమైన తర్వాత అలాంటి సుహృద్భావ వాతావరణం మాత్రం కనపడడం లేదు. నిజంగా ఎందుకు ఇలా చేస్తున్నారో బిజెపి అగ్రనేతలు చెప్పాలి. ఎందరో కొత్త సభ్యులు పార్లమెంట్ గడప తొక్కారు. వారికి రూల్స్ కూడా తెలియకుండానే సమావేశాలు వాయిదా పడుతున్నాయి. ఈ తరహా జరుగుతున్న సమావేశాలతో ప్రజలకు ఏం సమాధానం చెబుతారో చెప్పాలి. పార్లమెంట్ సమావేశాలు జరిగినప్పుడల్లా అసలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఎక్కడుందన్న అనుమానం కలుగుతుంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై వారం రోజులైనప్పటికీ ఒక్కరోజు కూడా పార్లమెంట్ సరిగ్గా



సాగలేదు. వాయిదా తీర్మానాలతో విపక్షాలు ఆందోళన చేస్తున్నారు. స్పీకర్లు వాయిదాలు వేస్తున్నాయి. తాజాగా పార్లమెంట్ వ్యవహారాల పరిస్థితి ఇది. పార్లమెంట్‌ను నడిపించేందుకు రాజనీతిజ్ఞత అవసరం. మనం ఉన్నదే ప్రజల కోసం అన్న కోణంలో అధికార పక్షం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి..సమస్యలపై చర్చించడం ద్వారా ప్రజలకు సందేశం ఇవ్వాలి. ఇలా నిరంకుశంగా వెళితే ఎంతటి వారికైనా ప్రజలు శిక్ష వేయక మానరు. మళ్లీ మాదే అధికారం అన్న అహంకార ధోరణి పనికిరాదు. పదేళ్లపాటు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ అదేరీతిలో ప్రవర్తించి ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయింది. బిజెపి కూడా ఇదే ధోరణితో సాగితే ప్రజలు కూడా చాపచుట్టినట్లు చుట్టి బంగాళాఖాతంలో విసరేస్తారని గుర్తించాలి. చట్టసభల్లో ప్రజా సమస్యలను చర్చించేందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వాలి. వారు సమస్యలను ప్రస్తావిస్తే చర్చించాలి. చర్చల ద్వారా ప్రజల మనోగతాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అప్పుడే చట్టసభలకు విలువ ఉంటుంది. గతంలో ఎప్పుడూ చర్చలకు ప్రాధాన్యం ఉండేది. సమస్యలపై తక్షణ చర్చలు చేపట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. చట్టసభలకు గౌరవం ఇనుమడించేలా అధికార విపక్షాలు కలిసి పనిచేయాలి. చట్టసభలను పాలకులే ఎక్కువగా గౌరవించాలి. ప్రజల సమస్యలపై చర్చించడం అలవాటు చేసుకోవాలి. ప్రజల సమస్యలపై చర్చించిన తరవాతనే విధాన నిర్ణయాలు తీసు కోవాలి. లేకుంటే ప్రజలు ఓ కంట కనిపెడుతుంటారని గుర్తించాలి. పార్లమెంటులో మంచి సంప్రదాయం నెలకొల్పేందుకు బిజెపి నేతలు ముందుకు రాకుంటే వారికి కూడా చరిత్రగుణ పాఠం చెప్పడం ఖాయం.

# పారిశుద్ధ్య పనులకు పెద్దపీట

## సీజనల్ వ్యాధుల నివారణ ముఖ్యం

**విజయవాడ,జూలై28:** ప్రతి ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధారణంగా మారింది. చలికాలం వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు,పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. రాష్ట్రంలో గతంలో ప్రజలు డెంగీ, తదితర వైరల్ జ్వరాలతో ఇబ్బందులు పడేవారు. ప్రజల నిర్లక్ష్యం కారణంగా పట్టణ్నాల్లోపారిశుద్యం కరువయ్యింది. చెత్త అవతల పడేస్తే అయిపోతందన్న భవనలో ప్రజలు ఉన్నారు. మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల అంటువ్యాధులు ప్రజలను తీవ్రంగా భయపెట్టాయి. వర్షాకాలంలో బురదతో పాటు, మంచినీట సమస్య ప్రజలను వెన్నాడుతోంది. ఇకపోతే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం వేరే రకంగా కనిపిస్తోంది. పారిశుధ్య లేమి కారణంగానే ఇటువంటి వ్యాధులు ప్రబలుతున్న విషయం సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజలు పురపాలకసంస్థపై ధ్వజమెత్తుతున్నారు. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుద్ధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ




తమ ఇళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి.ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్య వంతం చేసి, పారిశుద్ధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుద్ధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదా వాటిపైన నూనెను చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఇళ్లలో ఉన్న పనికిరాని లేదా ఉపయోగం లేని లేని వస్తువులను తొలగించుకోవాలని కోరారు. అప్పుడేసీజనల్ వ్యాధులను రాకుండా నిరో ధించ గలమని అన్నారు. కాలువల్లో వాడిపడేసిన వ్యర్థాలను, ప్లాస్టిక్‌ను పడేయడం వల్ల కూడా మురికి నీరు నిలిచి పోతోంది. దీనికి ప్రజలే బాధ్యత వహిం చాలి. పారిశుద్యానికి ప్రథమ బాధ్యత తమదే అని గుర్తించాలి.

# నిండుకుండలా సాగర్ జలాశయం

నల్గొండ,జూలై28: ఎగువ నుంచి భారీగా వరద నీరు చేరుతుండటంతో సోమవారం నాగార్జున సాగర్ డ్యాం నిండుకుండను తలపిస్తుంది. శ్రీశైల ప్రాజెక్టు నుంచి 93,127 క్యూసెక్కుల వరద సాగర్‌కు వచ్చి చేరుతున్నది. ఇప్పటికే పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకోవడంతోపాటు– ఎగువ నుంచి పెద్ద ఎత్తున వరద వస్తుండటంతో క్రస్టు గేట్లను ఎత్తడానికి అధికారులు సిద్ధమవుతున్నారు. మంగళవారం ప్రాజెక్టు రెండు గేట్లను ఎత్తే అవకాశం ఉన్నట్లు– తెలుస్తుంది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 583.8 అడుగులుగా ఉంది. ప్రాజెక్టులో గరిష్ఠంగా 312.05 టీ–ఎంసీల నీటిని నిల్వ చేయవచ్చు. ఇప్పుడు 293.97 టీ–ఎంసీల నీరు ఉన్నది. మరో 18 టీ–ఎంసీల నీరు వస్తే నాగార్జున సాగర్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యానికి చేరుతుంది. ఇక శ్రీశైలం జలాశయానికి వరద కొనసాగుతున్నది.




## ప్రపంచాన్ని వణికిస్తున్న

# హెపటైటిస్

## నేడు ప్రపంచ కాలేయ దినోత్సవం సందర్భంగా

**న్యూఢిల్లీ,జూలై28:** పంచ కాలేయ వ్యాధి (హెపటైటిస్) దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించి ఈ రోజున సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్ణయించింది. దీంతో ప్రతియేటా జూలై 28న ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవాన్ని జరుపుకొంటున్నాము. హెపటైటిస్ బీ వైరస్ను కనుగొన్న నోబెల్ గ్రహీత బరూచ్ శామ్యూల్ బ్లంబర్గ్ కు గుర్తుగా ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఈ రోజును ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కాలంలో ఉన్న పరిస్థితులు, ఆహారపు అలవాట్లు, జీవన విధానాలు, ఉద్యోగంలో ఒత్తిళ్లు, మానసిక ఒత్తిళ్లు, నిద్రలేనితనం తదితర కారణాలతో మనిషి ఎన్నో వ్యాధుల బారిన పడుతున్నాడు. ఇందులో హెపటైటీస్ వ్యాధి. ఇది చాలా ప్రమాదకరమైనది. ఇది శరీరంలోని కాలేయం (లివర్)పై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఏ,బి,సి,డి,ఇలు వెలుగు చూసిన ఈ వ్యాధిలో హెపటైటీస్ వ్యాధి చాలా ప్రమాదకరమైనదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధి తీవ్రత సిర్రోలిక్ దశకు చేరుకుని ఏకంగా కాలేయం పూర్తిగా దెబ్బతింటుంది. ఈ దశలోకాలేయం మార్పిడి చేయాల్సి వస్తుంది. అందుకు వ్యాధి బారినపడకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే ఈ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది..కాలేయ వ్యాధి ఎక్కువగా ఎవరికి వస్తుంది. ఈ వ్యాధి అధికంగా మద్యం సేవించే వారికి వస్తున్నట్లు తెలుస్తోంది. శరీరంలో చేరే మద్యాన్ని విసర్జించే క్రమంలో కాలేయం ఎక్కువగా శ్రమకు గురవుతుంది. కాలేయం సామర్థ్యానికి మించి మద్యం సేవించినట్లయితే కాలేయ మెల్లమెల్లగా దెబ్బతింటుంది. ఫలితంగా ఆల్కహాలిక్ ఫ్యాటీలివర్



డిసీజ్, ఆల్కహాలిక్ హెపటైటీస్ ఆల్కహాలిక్ సిర్రోసిస్ వ్యాధులు దరిచేరుతాయి. ఆల్కహాలిక్ ఫ్యాటి లివర్ డిసీజ్‌లో కాలేయం కణాల్లో కొవ్వు పేరుకుపోతుంది. అలాగే కాలేయం పనితీరు సక్రమంగా ఉన్నా.. ఎంజైమ్ విడుదలలో హెచ్చు తగ్గులు చోటు చేసుకుంటాయి.ఈ పరిస్థితిని మద్యం మానేసి సరిదిద్దుకోవాలి. అతిగా మద్యం సేవించే వారి కాలేయం వాపునకు గురై గట్టిగా తయారవుతుంది. దీనినే ఆల్కహాలిక్ హెపటైటీస్ అంటారు.ఈ వ్యాధితో కాలేయం పనితీరు క్రమంగా అదుపు తప్పుతుంది. వ్యాధి తీవ్రత పెరిగితే కాలేయం విఫలమవుతుంది. హెపటైటిస్ బి, హెపటైటిస్ సి, వైరస్‌ల వల్ల కాలేయం కేన్సర్‌కు దారి తీసే అవకాశం ఎక్కువగా ఉంటుంది..లివర్ క్యాన్సర్ ముప్పుహెపటైటిస్ ఇన్‌ఫెక్షన్ లివర్ క్యాన్సర్‌కు కూడా దారి తీసే అవకాశం ఉంది. సాధారణ కాలేయ క్యాన్సర్‌ను హెపటో సెల్యూలార్ క్యాన్సర్ అని అంటారు. దీర్ఘకాలికంగా ఆల్కహాల్ తీసుకునే వారికి ఈ వ్యాధి ఏర్పడుతుంది. దీన్ని కడుపు పైభాగంలో నొప్పితో పాటు బరువు తగ్గడం వంటి లక్షణాలతో గుర్తించవచ్చు.

# నెలరోజులైనా 'సిగాచి' బాధితులకు అందని పరిహారం
# ప్రభుత్వాన్ని నిలదీసిన మాజీ మంత్రి హరీశ్‌రావు

**సంగారెడ్డి :** సిగాచీ పరిశ్రమలో పేలుళ్లు సంభవించి 54 మంది మరణించారని, ఈ దుర్ఘటన జరిగి నెలరోజులైనా బాధిత కుటుంబాలకు పరిహారం అందలేదని బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం బాధిత కుటుంబాలతో కలిసి ఆయన సంగారెడ్డి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అక్కడ అడిషనల్ కలెక్టర్‌ను కలిసి.. బాధిత కుటుంబాలకు మృతదేహాలను అందించడంలో, పరిహారం అందించడంలో ప్రభుత్వ వైఫల్యంపై నిలదీశారు.ఆ తర్వాత హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. 'సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నది. బాధిత కుటుంబాలు కన్నీళ్ల మధ్య నెలమాసికాలు చేసుకుంటున్నారు. ఘటన జరిగినప్పుడు సీఎం వచ్చి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. ఇప్పటికి నెల రోజులు అయ్యింది. ఒక్కరికి కూడా ఎక్స్‌గ్రేషియా అందలేదు. అంతిమ కార్యక్రమాలు జరిపేందుకు శవాలు కూడా ఇవ్వని దుస్థితి ఉంది. బూడిదను తీసుకువెళ్లి గోదావరిలో కలుపుకున్నమని బాధితులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఉమ్మడి ఏపీలో, మన రాష్ట్రంలో ఇంత దారుణమైన ప్రమాద ఘటన ఎన్నడూ జరగలేదు. 54 మంది చనిపోతే ప్రభుత్వ స్పందన అత్యంత దయనీయంగా ఉంది. ఇది పూర్తిగా బాధ్యతారాహిత్యం. ఎక్స్ గ్రేషియా, డెత్ సర్టిఫికెట్ ఎప్పుడు ఇస్తారని అడిగితే..



ఎస్ఎల్బీసీ ఘటనలో శవాలు కూడా దొరకలేదు, మీకు బూడిదైనా దొరికిందని అత్యంత అమానవీయంగా మాట్లాడుతున్నారని బాధితులు చెబుతున్నారు. ఏపీ, బీహార్, జార?ండ్, యూపీ నుంచి వచ్చి ఉండాలంటే 20 నుంచి 30 వేలు ఖర్చవుతుందని బాధితుల కుటుంబసభ్యులు బాధపడుతున్నారు.సీఎం కోటి ఇస్తామన్నరు, ఎప్పుడు ఇస్తారు, ఎవరు ఇస్తారని అడిగితే ఎవరూ చెప్పడం లేదని బాధిత కుటుంబీకులు అంటున్నారు. చాలామంది ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నారు. తీవ్రంగా గాయపడ్డవారికి సీఎం పది లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు. కానీ రూ.50 వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు.తీవ్రంగా గాయపడిన వారికి రూ.50 లక్షలు ఇచ్చి, నెలనెలా వేతనం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అన్నారు.'బాధితులకు పరిహారం ఇవ్వాలని సైంటిస్ట్ ఫర్ పీపుల్ స్వచ్ఛంధ సంస్థ హైకోర్టులో రిట్ పిటిషన్ వేసింది.వెల్లడించకుండా ఎందుకు గోప్యంగా ఉంచారో సమాధానం చెప్పాలి. చనిపోయిన జగన్మోహన్ కొడుకు యశ్వంత్ ఇచ్చిన ఫిర్యాదులో.. సిగాచి కంపెనీలో పాత మిషన్ వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని అనేకసార్లు కార్మికులు చెప్పినా, కంపెనీ పట్టించుకోలేదని పేర్కొన్నారు. అంటే యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యంగా ఉంది. ఎందుకు యాజమాన్యం మీద కేసు పెట్టలేదు. ఫిర్యాదులో స్పష్టంగా ఉంది. ఎఫ్ఐఆర్ కూడా అయ్యింది. ఎందుకు యాజమాన్యాన్ని కాపాడుతున్నవు రేవంత్ రెడ్డి..? ఎందుకు యాజమాన్యంతో కుమ్మక్కు అయ్యావు..? కంపెనీతో ఉన్న లాలూచి ఏమిటి? బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. శవాలు ఇవ్వకుండా 8 మంది మిస్సింగ్ అంటూ ఎందుకు వేధిస్తున్నారు. వెంటనే డెత్ సర్టిఫికెట్ ఇచ్చి, ఆ కుటుంబాలకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలి' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## బోగస్ పింఛన్లకు చెక్ ఫేస్ రికగ్నిషన్ తప్పనిసరి ప్రభుత్వ కీలక ఆదేశాలు

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బోగస్ పింఛన్లపై ఫోకస్ పెట్టింది. వృద్ధులు, అర్హులైన లబ్దిదారులకు మాత్రమే పింఛన్లు అందేలా చూసేందుకు చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగానే ఇకపై పింఛన్ పొందే ప్రతి ఒక్కరికి ఫేస్ రికగ్నిషన్ తప్పనిసరి చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఈ నెల 29నుంచి రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ దారుల ఫేస్ రికగ్నిషన్ నమోదు ప్రక్రియ మొదలుకానుంది. ఇందుకోసం సెర్ప్ సంస్థ, డీఆర్డీవోలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాయి. బ్రాంచ్ పోస్టుమాస్టర్లకు అవసరమైన స్మార్ట్ ఫోన్లు, బయోమెట్రిక్ పరికరాలు పంపిణీ చేయాలని సూచించగా, ఇవి అందుబాటులో లేకపోతే వారి స్వంత ఫోన్ల ద్వారానే యాప్ ఉపయోగించాల్సి ఉంటుంది. ఈ పద్ధతి పూర్తిగా అమలులోకి వచ్చిన తర్వాత అన్ని పోస్టాఫీసుల్లో 'చేయూత' లబ్దిదారుల వివరాలను బోర్డుపై ప్రదర్శించాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించింది. దీని ద్వారా మృతుల పేర్లపై పింఛన్లు పొందే దుస్థితిని అరికట్టే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా 42.96 లక్షల మందికి పింఛన్లుప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 42.67 లక్షల మంది పింఛన్ పొందుతున్నారు. వీరి కోసం ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ.14,628.91 కోట్ల బడ్జెట్ కేటాయించింది. ప్రతినెలా సుమారు రూ.1000 కోట్లకు పైగా ఖర్చవుతోంది. పింఛన్ల పంపిణీలో 53 శాతం (22.72 లక్షలు) పోస్టల్ శాఖ ద్వారా బయోమెట్రిక్ ద్వారా, మిగతా 47 శాతం (19.95 లక్షలు) బ్యాంకుల ద్వారా అందిస్తున్నారు. వేలిముద్రలతో ఇబ్బందులుఫేస్ రికగ్నిషన్ పరిష్కారం?వృద్ధుల వేలిముద్రలు సరిగ్గా పడకపోవడం వల్ల ప్రతినెలా చాలా మంది పింఛన్ పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పుడు కొత్తగా తీసుకువచ్చిన ఫేస్ రికగ్నిషన్ విధానం వల్ల ఈ సమస్యలన్నీ తగ్గే అవకాశం ఉంది. ఒక్కోసారి మరణించిన లబ్దిదారుల పేర్లను తొలగించకపోవడం వల్ల కూడా సమస్యలు ఏర్పడుతున్నాయని ప్రభుత్వం గుర్తించింది.

# హైదరాబాద్ సమీపంలో అద్భుత జలపాతం కుంటాల వాటర్ ఫాల్స్

**ఆదిలాబాద్:** కుంటాల: వానాకాలంలో ఎక్కడెక్కడి కుంటలు, వాగులు, నదులు ఇలా అన్నీ జలకళ సంతరించుకుంటాయి. ఇక అంతెత్తున ఉన్న కొండలపై నుంచి దూకుతూ పరవళ్లు తొక్కే జలపాతాల అందాలు వర్ణించడానకి మాటలు సరిపోవు. ఈ సీజన్లో తెలంగాణలో ప్రకృతి ప్రేమికులకు, పర్యాటకులకు అద్భుతమైన గమ్యం ఏదైనా ఉందంటే.. నిస్సందేహంగా కుంటాల జలపాతం పేరు చెప్పొచ్చు. రాష్ట్రంలో అత్యంత ఎత్తైన వాటర్‌ఫాల్‌గా గుర్తింపు పొందిన కుంటాల ఆదిలాబాద్ జిల్లాలోని కడెం నదిపై ఏర్పడింది. కుంటాల వాటర్ ఫాల్స్ సౌందర్యాన్ని సంపూర్ణంగా ఆస్వాదించాలంటే వర్షాకాలంలో వెళ్లాల్సిందే. హైదరాబాద్‌కు దగ్గరలోనే ఉన్న ఈ వాటర్ ఫాల్స్ ప్రత్యేకలేంటి? ఎలా వెళ్లాలి? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం. వర్షాకాలంలో పరవళ్లు తొక్కే కుంటాల..కుంటాల జలపాతం ఆదిలాబాద్ జిల్లా బోక్రా పట్టణం సమీపంలోని కడెం నదిపై ఏర్పడింది. వర్షాకాలంలో147 అడుగుల ఎత్తు నుంచి జాలువారే జలపాత అందాలను తిలకించేందుకు రెండు కన్నులూ చాలవంటారు పర్యాటక ప్రేమికులు. ఈ వాటర్ ఫాల్స్ చుట్టుపట్ల




పచ్చదనం, రాళ్లు ప్రకృతి మలచిన కళాకృతులుగా అగుపిస్తాయి. పగటి వేళల్లో ఇక్కడి సూర్యకాంతి నీటిపై పడితే ఏర్పడే వర్ణాలు కన్నుల పండుగగా ఉంటాయి. ఫోటోగ్రాఫర్లకు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లకు ఇది స్వర్గధామమే. అందుకే ఈ సీజన్లో ఎక్కడెక్కడి నుంచి పెద్ద ఎత్తున తరలివస్తుంటారు.ఆధ్యాత్మికతకు నెలవుకుంటాల జలపాతానికి సమీపంలో సోమేశ్వరాలయం అనే పురాతన శివాలయం కూడా ఉంది. భక్తులు పుణ్యస్నానాలు చేసి ఆలయ దర్శనం కోసం ఇక్కడికి తరలివస్తారు. శివరాత్రి, కార్తీకమాసం సమయంలో ఇక్కడ భక్తుల రద్దీ మరింతగా ఉంటుంది. ప్రకృతి ప్రేమికులకే కాక, భక్తులకు ఇదో అద్భుత గమ్యం.హైదరాబాద్‌కు ఎంత దూరం?కుంటల జలపాతం హైదరాబాద్‌కు సుమారు 260 కిలోమీటర్ల దూరంలో ఉంది. నిజామాబాద్, నిర్మల్ మీదుగా ప్రయాణిస్తే సులభంగా చేరుకోవచ్చు. ఆదిలాబాద్ జిల్లాలోని నెరేడి గొండ మండలంలో కుంటాల గ్రామ సమీపంలో ఉంది ఈ జలపాతం. తొగుబోతు తెగ అనే ప్రజలు ఇప్పటికీ అక్కడ జీవిస్తున్నారు. వీరు పర్యాటకులకు మార్గనిర్దేశం చేస్తుంటారు.ఎప్పుడు వెళ్లాలి? ఎలా వెళ్లాలి?కుంటాల జలపాతాన్ని సందర్శించడానికి జులై– అక్టోబర్ ఉత్తమ సమయం. ఈ కాలంలో వర్షాలు విస్తారంగా పడటంతో నీటి ప్రవాహం అత్యంత అద్భుతంగా ఉంటుంది. హైదరాబాద్ నుంచి బస్సులు, వ్యక్తిగత వాహనాల ద్వారా ఇక్కడకు చేరుకోవచ్చు. నిర్మల్ వరకు రైలు లేదా బస్సులో వెళ్లి అక్కడినుండి ట్యాక్సీ ద్వారా కుంటాలకు చేరుకోవచ్చు. పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఇక్కడ సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి.

## బీసీల ఓట్ల కోసమే బీజేపీ, కాంగ్రెస్ డ్రామా : శ్రీనివాస్ గౌడ్

**హైదరాబాద్ :** బీసీల ఓట్ల కోసమే కాంగ్రెస్, బీజేపీలు డ్రామా ఆడుతున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత శ్రీనివాస్ గౌడ్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ ఇవాళ మీడియాతో మాట్లాడారు.దేశం మొత్తం ఓబీసీ వర్గాల వెనకబాటుతనంపై చర్చ జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం కూడా కులగణనకు ఒప్పుకుంది. చట్ట సభల్లో కూడా బీసీలకు రిజర్వేషన్లు వస్తాయనే వాతావరణం ఏర్పడింది. చట్టసభల్లో రిజర్వేషన్లు దేవుడెరుగు ఇపుడు రాష్ట్రంలో స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావడం గగనమవుతోంది. గవర్నర్ దగ్గర ఆర్డినెన్స్‌కు మోక్షం లభించలేదు. ఢిల్లీలో రాష్ట్రపతి దగ్గర బుక్ బిల్లులు ఏమయ్యాయో తెలియదు అని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.కేబినెట్ సమావేశం ఉంది ఏం తెలుస్తారు? బీసీల పట్ల కాంగ్రెస్, బీజేపీలది వగల ప్రేమే అని తేలిపోయింది. బీసీ ఓట్ల కోసమే ఆ రెండు పార్టీలు డ్రామా ఆడుతున్నాయి. తొమ్మిదో షెడ్యూల్లో పెడితే తప్ప బీసీలకు రిజర్వేషన్లు పెరుగవు. బీజేపీ ముస్లిం రిజర్వేషన్లను




సాకుగా చూపి బీసీ రిజర్వేషన్ల పెంపును అడ్డుకుంటోంది. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వడం లేదా ? ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లలో ముస్లింలు లేరా ? రిజర్వేషన్లు రాష్ట్రం పరిధిలో లేని అంశమనీ.. ఎవరైనా ఇక్కడ పెంచితే జైలుకు వెళ్లడం ఖాయమని రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశం కాదని తెలిసి రేవంత్ రెడ్డి రిజర్వేషన్ల పెంపు ఆర్డినెన్స్‌ను గవర్నర్ దగ్గరకు ఎందుకు పంపారు? బీసీ బిల్లుల ఆమోదానికి కేంద్రం దగ్గర రేవంత్ రెడ్డి ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదు. బీసీల మీద సీఎంది కపట ప్రేమ అని శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు.కాంగ్రెస్ బీసీ నాయకులు 42 శాతం రిజర్వేషన్ల పెంపు కోసం గట్టిగా కృషి చేయాలి. బీసీలకు ఏదీ చేయాలన్నా బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందన్నారు. సీఎం, మంత్రులు బీసీ బిల్లులు ఆమోదించుకోవడానికి ఢిల్లీ వెళ్లి పాస్ అయ్యాకే హైదరాబాద్ తిరిగి రావాలి. కాంగ్రెస్, బీజేపీల చేతిలో మరోసారి మోసపోవడానికి బీసీలు సిద్ధంగా లేర. ఆర్డినెన్స్ గవర్నర్ దగ్గరకు పంపగానే కాంగ్రెస్ నేతలు సంబరాలు చేసుకున్నారు .ఇపుడు ఏం సమాధానం చెబుతారు. బీసీలకు విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ల పెంపు కోసం ఎందుకు ఆర్డినెన్స్ తేలేదు..? ఢిల్లీకి అఖిలపక్షం తీసుకెళితే మేము వస్తాం. ఆ పని చేయడం లేదు అని శ్రీనివాస్ గౌడ్ దుయ్యబట్టారు.

## హమాలీ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి

**ఇల్లెందు, జూలై 28 :** హమాలీ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, పని గంటలు పెంచే 282 జీఓను ప్రభుత్వం రద్దు చేయాలని టీయూసీఐ నాయకులు అన్నారు. ఈ నెల 31వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాలో హమాలీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయంతం చేయాలని కోరారు. ఈ మేరకు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) రాష్ట్ర మహాసభ పిలుపులో భాగంగా సోమవారం ఇల్లెందు పట్టణం గిరిజన ప్రాథమిక సహకార సంఘం గోడౌన్‌లో పనిచేస్తున్న హమాలీల ఆధ్వర్యంలో గిరిజన కార్పొరేషన్ (జిసిసి)లో గోదాము ఇన్‌చార్జి వీరేశం కు వినతి పత్రం అందజేశారు. అనంతరం హమాలీ సెక్రటరీ బొల్ల సీతారాములు అధ్యక్షతన జరిగిన సభలో ఇల్లెందు ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు.హమాలీలకు ఉపాధి భద్రతతో కూడిన సమగ్రమైన చట్టం ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో 3



లక్షలకు పైగా హమాలీలు వివిధ రంగాల్లో పని చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుండి నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి హమాలీ కార్మికుల సమస్యలపై అనేకసార్లు మంత్రులకు, ఎమ్మెల్యేలకు, అధికారులకు విన్నవించినా చర్యలు తీసుకోవడంలో చొరవ చూపడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అసంఘటితరంగ కార్మికుల సమస్యల అధ్యయనం కోసం అమృతసేన్ కమిషన్‌ను నియమించింది. ఈ కమిషన్ రిపోర్టు ప్రకారం కేంద్ర ప్రభుత్వం 2008లోనే ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్ర కార్మికుల స్థితిగతులు పరిశీలించి రూల్స్ రూపొందించుకోవాలని సూచనలు చేసినా ఇప్పటికీ వీరిపై కన్నెత్తి చూడకపోవడం బాధాకరమన్నారు. పొద్దంతా మూటలు మోసి పనిచేసినా పూట గడవడం లేదన్నారు.ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హమాలీ కార్మికుల పట్ల తమ చిత్తశుద్ధిని నిరూపించుకుని పీఎఫ్, ఈఎస్ఐతో పాటు ఉపాధి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. ఈ నెల 31న తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్ల కార్యాలయం ముందు ధర్నా నిర్వహించాలని హమాలీలకు పిలుపునిచ్చారని. ఈ కార్యక్రమంలో ఏరియా సహాయ కార్యదర్శి వేముల గురునాథం, హమాలీ దద్వాయి బొల్లి రవి, మోటార్ సంపత్, శ్యామ్, భాజ్య, శ్రీను, రాజశేఖర్, రామ చంద్రు, ఉపేందర్, సాయి పాల్గొన్నారు.


## నిండు కుండలా నాగార్జున సాగర్ రెండు గేట్లు ఎత్తనున్న అధికారులు



**నల్లగొండ:** ఎగువ నుంచి భారీగా వరద వస్తుండటంతో నాగార్జున సాగర్ జలాశయం నిండుకుండా మారింది. శ్రీశైల ప్రాజెక్టు నుంచి 93,127 క్యూసెక్కుల వరద సాగర్‌కు వచ్చి చేరుతుతున్నది. ఇప్పటికే పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకోవడంతోపాటు ఎగువ నుంచి పెద్ద ఎత్తున వరద వస్తుండటంతో క్రస్టు గేట్లను ఎత్తేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. మంగళవారం ప్రాజెక్టు రెండు గేట్లను ఎత్తే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.కాగా, సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 583.8 అడుగులుగా ఉంది. ప్రాజెక్టులో గరిష్ఠంగా 312.05 టీఎంసీల నీటిని నిల్వ చేయవచ్చు. ఇప్పుడు 293.97 టీఎంసీల నీరు ఉన్నది. మరో 18 టీఎంసీల నీరు వస్తే నాగార్జున సాగర్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యానికి చేరుతుంది.ఇక శ్రీశైలం జలాశయానికి వరద కొనసాగుతున్నది. ప్రస్తుతం రెండు గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. డ్యాంలోకి జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి 1.27 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. దీంతో అధికారులు 1.40 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 882.4 అడుగులకు చేరింది. అలాగే పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 201.12 టీఎంసీలు నీరు ఉంది.

## సిట్ విచారణకు హాజరైన ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ విచారణకు మాజీ పోలీస్ ఉన్నతాధికారి, బీఆర్ఎస్ కీలక నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ (సోమవారం జులై 28) హాజరయ్యారు. విచారణకు హాజరై వాంగ్మూలం ఇవ్వాలని ప్రవీణ్ కుమార్‌కి సిట్ అధికారులు రెండు సార్లు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. తన ఫోన్ బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాక్ చేస్తోందని, ఫోన్ ట్యాపింగ్‌కి పాల్పడుతోందని గతంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో ప్రవీణ్ కుమార్ ఈసీ, డీజీపీకి ఫిర్యాదు చేశారు.



ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు ఆధారంగానే సిట్ అధికారులు విచారణకు పిలిపించారు. ప్రవీణ్ కుమార్ స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు సిట్ అధికారులు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రవీణ్ కుమార్ ఫోన్ ట్యాప్ అయినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రవీణ్ కుమార్ స్టేట్‌మెంట్ ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా లేదా అనుకూలంగా ప్రవీణ్ కుమార్ వాంగ్మూలం ఇచ్చాడా అనేది చర్చనీయాంశంగా మారింది.

## విజయవాడ వెళ్లే ప్రయాణికులకు బంపరాఫర్ టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో 30 శాతం డిస్కౌంట్


**హైదరాబాద్ :** విజయవాడ మధ్య రాకపోకలు సాగించే ప్రయాణికులకు టీజీఎస్ఆర్టీసీ బంపరాఫర్ ప్రకటించింది. ఆయా బస్సుల్లో టికెట్ ధరలపై 16 నుంచి 30 శాతం వరకు రాయితీని కల్పించింది. ఈ మేరకు ఆ వివరాలను టీజీఎస్ఆర్టీసీ ట్విట్టర్(ఎక్స్) ఖాతాలో వెల్లడించింది.గరుడ ప్లస్ బస్సుల్లో 30 శాతం తగ్గింపు, ఈ గరుడ బస్సుల్లో 26 శాతం డిస్కౌంట్




టీజీఎస్ఆర్టీసీ కల్పించింది. ఇక సూపర్ లగ్జరీ, లహరి నాన్ ఏసీ బస్సుల్లో 20 శాతం వరకు తగ్గింపునిచ్చింది. ఇక రాజధాని, లహరి ఏసీ బస్సుల్లో 16 శాతం రాయితీ ప్రకటించింది. ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్ రెండింటిలోనూ ఈ డిస్కౌంట్‌ను పొందవచ్చని తెలిపింది.

## మేడిగడ్డ బరాజ్‌కు భారీగా పెరిగిన వరద

**మహదేవపూర్(కాళేశ్వరం), జూలై 28 :** మేడిగడ్డ బరాజ్‌కు వరద భారీగా పెరిగింది. ఆదివారం 3,41,350 క్యూసెక్కుల ప్రవాహం రాగా, సోమవారం 5,25,930 క్యూసెక్కులకు చేరింది. బరాజ్ మొత్తం 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు.ప్రస్తుత నీటి ప్రవాహం బరాజ్ రివర్‌బెడ్ నుంచి సముద్ర మట్టానికి 4.30 మీటర్ల ఎత్తులో ఉందని భారీ నీటి



పారుదల శాఖ అధికారులు తెలిపారు. కాళేశ్వరంలో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్నది. నదీ ప్రవాహం పుష్కర ఘాట్ మెట్లను తాకుతున్నది. ప్రస్తుత నీటిమట్టం సుమారు 8.5 మీటర్ల ఎత్తులో ఉందని సీడబ్ల్యూసీ అధికారులు వెల్లడించారు.

# పెండింగ్ ఫీజులు చెల్లించకపోతే సచివాలయం ముట్టడి

**చుంచుపల్లి, జూలై 28 :** పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్, డైట్ బిల్లులు రూ.8,600 కోట్లు వెంటనే చెల్లించాలని, లేకపోతే సచివాలయాన్ని ముట్టడించనున్నట్లు భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (డీఎస్ఎఫ్ఐ) జాతీయ కన్వీనర్ డాక్టర్ వివేక్ తెలిపారు. డీఎస్ఎఫ్ఐ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు



పరిష్కరించాలని సోమవారం చలో కలెక్టరేట్ నిర్వహించారు. తొలుత కెఎస్ఎం ఇంజినీరింగ్ కళాశాల మైదానం నుండి నూతన కలెక్టరేట్ కార్యాలయం వరకు వేలాది మంది విద్యార్థులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ వివేక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజులను విడుదల చేయాలన్నారు. ఆర్థిక ఇబ్బందులతో బడ్జెట్ ప్రైవేట్ కళాశాలలు మూతపడుతున్నాయని, యాజమాన్యం తీవ్ర ఇబ్బందులకు లోనవుతుందన్నారు.ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలకు పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన పథకం బిల్లులను తక్షణమే విడుదల చేయాలన్నారు, గురుకులాల్లో విద్యార్థుల ఫుడ్ పాయిజన్ ఘటనలపై విచారణ జరిపించాలని, విద్యార్థుల మరణాలను ఆపాలన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు బి.వీరభద్రం, కేళోత్ సాయికుమార్, మాలోత్ శాంత్ కుమార్, గుగులోత్ సూర్య ప్రకాశ్, భూక్య శ్రీకాంత్, సీహెచ్ రామచరణ్, గుగులోత్ శివ వర్మ, దేవేందర్, వీరేశ్, దినేశ్, దిలీప్, జవహర్, రమేశ్ పాల్గొన్నారు.

## నాణ్యత, పరిశుభ్రం పాటించని హెూటల్స్ పైన చర్యలు తీసుకోండి - డివైఎఫ్ఐ



**కర్నూలు :**జిల్లా వ్యాప్తంగా సరైన నాణ్యత అందించకుండా,పరిశుభ్రత పాటించకుండా ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీస్తున్న హెూటల్స్ పై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర అబ్దుల్లా కలెక్టర్ రంజిత్ భాష గారికి విజ్ఞప్తి చేశారు.ఈరోజు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ రంజిత్ భాష గారికి డివైఎఫ్ఐ జిల్లా కమిటీ బృందం వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర అబ్దుల్లా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా హెూటల్ నిర్వాహకులు సరైన శుభ్రత నాణ్యత పాటించకుండా ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారని తెలియచేశారు.జిల్లా వ్యాప్తంగా చాలా మంది ప్రజలు గ్యాస్ట్రిక్ అల్సర్ ఇతర అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు అని అన్నారు డాక్టర్లు సైతం హెూటల్స్ లో చేసే భోజనాలు ఆరోగ్యానికి మంచివి కాదని అంటున్నట్టు తెలియజేశారు. అలాగే ధరలు పెరుగుతున్నాయని సాకు చెప్పి విపరీతమైన ధరలు పెంచి ప్రజల కష్టాన్ని కోల్లగొడుతూ సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. ఒక్కో హెూటల్లో ఒక్కో ధర పెడుతూ ప్రజల్ని ఇబ్బంది పెడుతున్నారు. మాంసాహారం నాలుగైదు రోజుల పాటు ఫ్రిజ్లో పెట్టి, కల్తీ నూనె వాడి ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుతున్న పరిస్థితి ఉందన్నారు.ప్రభుత్వ నిబంధనలు చాలా హెూటల్లో పాటిస్తున్న పరిస్థితి లేదని అలాంటి హెూటల్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.వినతి పత్రం అందించిన వారిలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ప్రకాష్ నాయకులు గోవర్ధన్ పాల్గొన్నారు

## అర్బన్ హెల్త్ సెంటర్లలో ఆదివారం కూడ డాక్టర్లు ఉండేలా చూడాలని డివైఎఫ్ఐ డిమాండ్



**ఆదోని** :ఆదోని పట్టణంలో ఆదివారాలలో అర్బన్ హెల్త్ సెంటర్ ల నందు వైద్యులు, సిబ్బందిని ఉండే విధంగా చూడాలని ఈరోజు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇంచార్జ్ డిఎంహెచ్ఓ రఘునాథ్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరేష్ మాట్లాడుతూఆదోని పట్టణంలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్లలో ఆదివారం సెలవు ఉండే విధంగా అర్బన్ హెల్త్ కేంద్రాలు దర్శనమిస్తున్నాయి. దీంతో అక్కడి పేద, మధ్యతరగతి ప్రజలు ఆదివారం అర్బన్ హెల్త్ కేంద్రాలలో సరైన వైద్యం అందడం లేదు. వైద్యం కొరకు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రావాల్సిన పరిస్థితి ఉంది. అర్బన్ హెల్త్ కేంద్రాలలో కేవలం ఒకరు లేదా ఇద్దరు సిబ్బంది మాత్రమే ఉంటున్నారు. దీంతో పేద ప్రజలకు వైద్యం అందే పరిస్థితి లేదు. కావున అధికారుల వెంటనే స్పందించి అర్బన్ హెల్త్ కేంద్రాలలో ఆదివారము కూడా వైద్యులు,వైద్య సిబ్బంది ఉండేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారుద

## పుట్లూరు మండల కేంద్రంలో 93వ సోమవారం అన్నదానం





**అనంతపురం :**పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర 93వ సోమవారం అన్న ప్రసాద కార్యక్రమం మండలంలోని ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ఉన్నటువంటి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర 93వ సోమవారం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్ర మం ఈ గుడిని అభివృద్ధి చేయడానికి జరుగు తున్నది.ఈ కార్యక్రమంలో దాతలు ఆర్. ఓబు లేసు, ఎం వి సుబ్బయ్య, మూలి హరినాథ్ రెడ్డి మరియు భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి ఈ కార్యక్ర మంలో భాగం కావడం సంతోషంగ ఉన్నదన్నారు

## ప్రసాద్ రాయల్ ఆధ్వర్యం లో హరి హర మల్లు చిత్రం



## విజయోత్సవాలు

**మదన పల్లి :** బి.కొత్తకోటలో ఘనంగా హరిహర వీరమల్లు చిత్రం ఘన విజయాన్ని పురస్కరించుకుని మండలం ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాయల్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్న జనసైనికులు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తంబల్లపల్లి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్ విచ్చేసి జనసైనికుల తో కలసి బి.కొత్తకోట లోని వెంకటేశ్వర థియేటర్లో సినిమాను వీక్షించి అనంతరం కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్న జన సైనికులు, వీర మహిళలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం ప్రతి భారతీయుడు తప్పక చూడవలసిన చిత్రమని పేర్కొన్న పోతుల



సాయినాథ్ అనంతరం జనసేన నాయకులు పగడాల ప్రసాద్, చింతల కిరణ్ మాట్లాడుతూ చరిత్రను కళ్ళకు కట్టినట్టు చూపిస్తూ భారతదేశ సంస్కృతి గొప్పతనాన్ని ఘనంగా చాటి చెప్పేలా రూపుదిద్దిన చిత్రం హరిహర వీరమల్లు అని వీర యోధుడుగా పవన్ కళ్యాణ్ విరోచిత నటన అద్భుతమైన దేశ భక్తి,ఔన్నత్యాన్ని చాటిచెప్పే ఈ హరిహర వీరమల్లు చిత్రాన్ని ప్రతి భారతీయుడు చూసి నేర్చుకోవాల్సిన సినిమా మన ఘన

# జీవ వైవిధ్య పరిరక్షణతోనే మానవాళి మనుగడ

**(29 జూలై "అంతర్జాతీయ పులుల దినం" సందర్భంగా)**

వన్యప్రాణుల్లో రాజసం, ఆహార్యంలో హుందాతనం, అమాయకత్వం, ఠీవి, చూపుల్లో స్ఫురద్రూపం, నడకలో గాంభీర్యం, పరుగులో వాయు వేగం, శరీరంలో శక్తి ఊట, దినచర్యలో చురుకుదనం లాంటి ప్రత్యేక లక్షణాలకు పర్యాయపదంగా పులి జాతి నిలుస్తున్నది. అడవికి రాజు సింహమే అయినప్పటికీ వేగంగా పరుగెత్తడంలో రారాజుగా పులి ముందున్నది. వన్య ప్రాణులతో మమేకం అవుతూ, సహజీవనం చేస్తున్న పులి జాతిని "అంబరిల్లా స్పీసీస్ లేదా గొడుగు జాతి"గా కూడా పిలుస్తారు. అడవుల్లో శాకాహార జంతువులను తన ఆహారం కోసం వేటాడుతూ, ఆ జంతువుల జనాభాను పెరగకుండా చూస్తూ, హరిత వనాలను రక్షించే పరోక్ష విధులను పులులు నిర్వహిస్తున్నాయి.

**అంతర్జాతీయ పులుల దినం-2025 ఇతివృత్తం:**

ప్రపంచవ్యాప్తంగా విచక్షణారహితంగా అడవుల నరికివేత, అక్రమంగా పులులను వేటాడడం లాంటి పలు కారణాలతో పులి జాతి అంతరించే స్థాయికి చేరడాన్ని గమనించిన ఐరాస ప్రతి ఏట 29 జూలై రోజున "అంతర్జాతీయ పులుల దినం లేదా ఇంటర్నేషనల్ టైగర్ డే" పాటించడం 2010 నుంచి ఆనవాయితీగా మారింది.పులులను కాపాడుకోవడం,వాటి ఆవాసాలను సంరక్షించుకోవడం, అక్రమ వేటలను మానుకోవడం, జీవ వైవిధ్యాన్ని కాపాడే ప్రాధాన్యాన్ని వివరించడం, టైగర్ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం చేయడం, టైగర్ రిజర్వులను నియంత్రించడం లాంటి అంశాల్లో సామాన్య జనాలకు అవగాహన కల్పించడానికి ఈ వేదికలను ఉపయోగించుకోవాలి. పిల్లుల జాతిలో అతి పెద్ద జంతువుగా పులికి పేరుంది. 2025 అంతర్జాత పులుల దినం ఇతివృత్తంగా మానవులు, పులులు సామరస్యంగా సహజీవనం చేయడం" అనే అంశాన్ని తీసుకొని పులుల సంరక్షణ బాధ్యతలను వివరించడం జరుగుతుంది.

**అత్యధిక పులుల జనాభా భారత్‌లోనే ఉన్నదా !**

ప్రపంచవ్యాప్తంగా కేవలం 13 దేశాల్లోనే పులులు ఉన్నాయి. ఇండియా(3,682 పులుల జనాభా),రష్యా (750), ఇండోనేషియా (400), నేపాల్(355), థాయిలాండ్ (189), భూటాన్ (151), మలేషియా (150), బంగ్లాదేశ్ (146), మియన్మార్(22), చైనా (20), వియత్నామ్(05), లావోస్ (02 పులులు) అనబడే దేశాల్లోనే పులులు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యధిక పులుల జనాభా భారత్‌లో ఉన్నందున మన "జాతీయ జంతువు"గా "రాయల్ టైగర్"ను నిర్ణయించారు. భారత ప్రభుత్వ చొరవతో పులుల జాతిని సంరక్షించడానికి 1973లో "ప్రాజెక్ట్ టైగర్" 2006లో "జాతీయ పులుల సంరక్షణ అథారిటీ"లను స్థాపించడంతో పాటు 58 టైగర్ రిజర్వులను నిర్వహించడం జరుగుతోంది. భారత్‌లో 2014లో 2,236 పులులు, 2018లో 2,967 పులులు ఉండగా, 2022లో 3,682 పులుల జనాభా ఉన్నది. ప్రపంచ పులుల జనాభాలో 70 శాతానికి పైగా భారత్‌లోనే ఉండడం విశేషం. నేడు పులుల జనాభా వృద్ధి రేటు 6.1 శాతంగా నమోదు అవుతున్నది.శతాబ్దం క్రితం ఒక లక్ష వరకు ఉన్న పులుల జనాభా నేడు కేవలం 5,574 మాత్రమే ఉండడం విచారకరం. చర్మం, గోళ్లు, దంతాలు, మాంసం, ఎముకలు, జుట్టు లాంటి అవయవాల కోసం పులులను అక్రమంగా వేటాడి చంపడం జరుగుతోంది. సగటున 15 ఏండ్లు బతికే పులుల బరువు 600 ఫౌండ్ల వరకు ఉంటుంది. నీటిలో ఈదగలిగే సామర్థ్యం కలిగిన పులులు ఒక పూట 88 పౌండ్ల మాంసం తినగలుగుతాయి. పులుల ఆవాసాలైన అడవులను నరికి వేస్తున్న నవ్య మానవాళి, అవి మానవ ఆవాసాల్లోకి రావడం, సాధు జంతువులపై దాడి చేయడం, మానవులపై సహితం దాడి చేయడంతో మనం నేడు తగిన మూల్యం చెల్లించుకుంటున్నది.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# వాంతులు, నీళ్ల విరోచనాలకు దివ్య ఔషధం ఓఆర్ఎస్ మాత్రమే

**(29 జూలై "ప్రపంచ ఓఆర్ఎస్ దినం" సందర్భంగా)**

ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం ఐదేండ్ల లోపు పిల్లల మరణాలకు కారణమైన 2వ అతి పెద్ద వ్యాధిగా 'అతిసారం' లేదా 'నీళ్ల విరోచనాలు' లేదా 'డయేరియా'ను గుర్తించారు. పరిసరాలు, వ్యక్తిగత అపరిశుభ్రత కారణంగా ప్రమాదకర, ప్రాణాంతక అతిసార రోగం సోకుతుంది. డయేరియాతో శరీర ద్రవాలు, లవణాల శాతం తగ్గుతూ 'డీహైడ్రేషన్ (నిర్జలీకరణం)' కలుగుతుంది. అతిసార వ్యాధి తీవ్రతను గుర్తించిన అంతర్జాతీయ పౌర సమాజం ప్రతి ఏట 29 జూలై రోజున "ప్రపంచ ఓఆర్ఎస్ దినం" పాటించనట జరుగుతోంది.

**భారత్ బాలల్లో అతిసార భారం:**

ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట 1.7 బిలియన్ల పిల్లలు డయేరియాతో బాధ పడడంతో పాటు 5.25 లక్షల మంది చిన్నారులు ప్రాణాలను కోల్పోవడం గమనిస్తున్నాం. అతిసార వ్యాధి భారత చిన్నారులకు ఒక శాపంగా మారుతున్నది. భారత్‌లో 3వ అతి పెద్ద వ్యాధిగా దాదాపు 13 శాతం పిల్లల మరణాలు డయేరియా వల్ల కలుగుతున్నాయి.ఓఆర్ఎస్ ఘన మిశ్రమంలో పిండి పదార్థం (చక్కర), ఉప్పు ప్రధాన ఔషధాలుగా ఉంటాయి. అభివృద్ధి చెందుతున్న అల్పాదాయ దేశాల్లో దీని తీవ్రత అధికంగా కనిపిస్తున్నది.

**చిటికెడు ఓఆర్ఎస్‌తో అతిసారానికి అడ్డుకట్ట:**

వ్యాధికి చవకైన ఔషధమే 'ఓఆర్ఎస్' లేదా 'ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (నోటి పునర్జలీకరణ ద్రావణం)' అని గమనించాలి. దేహంలో సోడియం, పొటాషియం, క్లోరైడ్, బైకార్బొనేట్‌లతో పాటు శరీర ద్రవాలు వాంతులు, నీళ్ల విరోచనాల రూపంలో శరీరం కోల్పోవడంతో ప్రమాదకర పరిస్థితులు వస్తాయి. ఇలాంటి అతిసార వ్యాధికి చికిత్సగా రోజుకు పలు మార్లు చవకైన ఓఆర్ఎస్ పొడిని నీటిలో కలిపి తాగించాల్సి ఉంటుంది. అత్యవసర పరిస్థితుల్లో ఇంట్లో ఉన్న చక్కర, ఉప్పులను చిటికెడు మంచి నీటిలో కలిపి చెంచాతో పిల్లలకు తాగించాలి. వాణిజ్య పరంగా మెడికల్ షాపుల్లో లభించే ఓఆర్ఎస్ మిశ్రమంలో ఉప్పు, ట్రైసోడియం సిట్రేట్, డీహైడ్రేట్, పొటాషియం క్లోరైడ్, షుగర్ నిర్ణీత నిష్పత్తిలో ఉంటాయి. అతిసార వ్యాధి వచ్చినపుడు ఓఆర్ఎస్ మిశ్రమాన్ని నీటిలో కలిపి తరుచుగా తాగించడం వల్ల శరీరానికి అవసరమైన నీరు, లవణాలు, చక్కర్లు సత్వరమే అందించబడి ఆరోగ్యం కుదుట పడుతుంది.వాంతులు, నీళ్ల విరోచనాల లక్షణాలు కనిపించినపుడు వెంటనే చవకైన ఓఆర్ఎస్ ద్రావణాన్ని తాగించి పిల్లల్ని ప్రాణాపాయ గండం నుంచి గట్టెక్కించవచ్చని అందరూ గమనించాలి. గోరుతో పోయే దానిని గొడ్డలి దాకా తెచ్చుకోవద్దు. అతిసార వ్యాధి సోకినపుడు ఓఆర్ఎస్ ద్రావణాన్ని తాగించని యెడల ప్రాణాపాయంతో ఆసుపత్రిలో గడపాల్సిన వస్తుంది లేదా మరో నిర్లక్ష్యం చేస్తే పిల్లల ప్రాణాలు కూడా పోవచ్చని తెలుసుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# స్థానిక సంస్థల ఎన్నికల కోసం సిద్ధంగా ఉండండి


**బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయండి..**
**బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి.....**



**కరీంనగర్ :** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, మండలంలోని నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం రోజున కొత్తపల్లి రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ముఖ్య కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మండలంలో పార్టీ విజయం కొరకు నాయకులు ,కార్యకర్తలు తగిన కార్యాచరణతో ముందుకు కొనసాగాలన్నారు. ఎన్నికల కోసం బూత్ కమిటీని సన్నద్ధం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను , మోడీ ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం గంగా డి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా పలు సలహాలు సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుంట తిరుపతి, శక్తి కేంద్ర ఇన్చార్జులు కడార్ల రతన్ కుమార్, వేముల అనిల్ కుమార్, కోమటిరెడ్డి అంజన్ కుమార్, సోమినేని కర్ణాకర్ ,గుడిసెల రంజిత్ కుమార్ ,పో ర్తి అనిల్ కుమార్, బోనాల నరేష్ ,కదారి శ్రీనివాస్ ,బోయిని మహేందర్, కట్ల శ్రీనివాస్ తదితరులు

# కాంగ్రెస్, టీఆర్ఎస్ లకు ఓట్లడిగే హక్కులేదు...

**పజలు బీజేపీ వైపే ఉన్నారు.**
**-బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి.**





**కరీంనగర్ :** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీ లకు ఓట్లడిగే హక్కులేదని బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా మండలం లోని ముఖ్యనాయకులతో మహాత్మానగర్ లో మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రెండు పర్యాయాలుగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తిమ్మాపూర్ మండలం నుండి అత్యధిక ఓట్లతో ప్రజలు బండి సంజయ్ కు భారీ మెజారిటీ అందించారని గుర్తుచేశారు. కేంద్రం నుండి వస్తున్న నిధులతో మండలం లోని ప్రతీ గ్రామం లో సిసి రోడ్లు, హైమాస్ట్ లైట్లు, బోర్లు మంజూరు చేశారని తెలిపారు.గతం లో టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ ద్వారా గెలిచిన జడ్పిటీసి,ఎంపీటీసి, సర్పంచ్ లు పరిపాలన పరంగా ప్రజలకు తీవ్ర, కష్ట, నష్టాలను కలిగించిందని ఆరోపించారు. గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడిందని అన్నారు.ఏళ్లతరబడి పెన్షన్ ల కోసం లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.అమలుగాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు.త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీఆర్ఎస్, కాంగ్రెస్ పరిపాలన వైఫల్యాలను, మోసాలను గడప గడప కు ప్రచారం చేయాలని అన్నారు.పార్టీ సర్వే ప్రకారం అభ్యర్థులకు టికెట్ లు కేటాయించబడతాయని పేర్కొన్నారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి పనిచేయాలని తెలిపారు. ప్రతీ గ్రామం లో బూత్ కమిటీ ని పటిష్టం చేయాలని కోరారు. జడ్పిటీసి తో పాటుగా ఎంపిపి ని గెలిచే విదంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని సూచించారు.ఎన్నికలెప్పుడొచ్చినా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రజలు బీజేపీ వైపే చూస్తున్నారని అన్నారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మండల ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి,మాజీ జడ్పటీసి ఎడ్ల జోగిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు రాజు యాదవ్,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,బండి సాగర్,ఓబీసే మోర్చా అధ్యక్షులు దుర్సెట్టి రమేష్, జిల్లా ఈసీ మెంబర్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,పడాల శ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్,కానుగంటి మధుకర్ రెడ్డి,వేల్పుల ఓదయ్య, కామెర వెంకటేష్, గొల్ల గణేష్,ఎడ్ల భూంరెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వ్యవసాయానికి 'ప్రభుత్వ డ్రోన్' సాయం

**80 శాతం సబ్సిడీతో రైతు బృందాలకు డ్రోన్స్ ను అందిస్తున్న కూటమి ప్రభుత్వం**
**సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు వినియోగించుకోవాలని**
**గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు**



**నిమ్మాడ:** ఆరుగాలం శ్రమించే రైతులకు వ్యవసాయాన్ని సులభతరం చేయాలని దేశంలోనే తొలిసారిగా కూటమి ప్రభుత్వం 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు అందిస్తోందని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో సోమవారం వ్యవసాయానికి ఉపయోగించే డ్రోన్ ను ప్రారంభించి, డ్రోన్ పనితీరును పరిశీలించి, నందిగాం మండలం నరేంద్రపురం రైతులకు డ్రోన్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ సాగుకు సాంకేతికత ను జోడిస్తే కూలీ ఖర్చులు, సమయం ఆదా అవుతుందని అన్నారు. ఒక ఎకరంలో పురుగుమందు పిచికారీ చేయడానికి డ్రోన్ కు ఏడు నిమిషాలు సమయం తీసుకుంటుందని చెప్పారు. అదే రైతు భుజాన వేసుకుని స్ప్రే చేయాలంటే రెండు గంటల సమయం తీసుకుంటుందని అన్నారు. ప్రతి ఒక్క రైతు కాలానుగుణంగా సాంకేతికతను వినియోగిం చుకోవాలని సూచించారు. డ్రోన్ వాడకంతో సాగు ఖర్చు తగ్గి పనులు వేగవంతం అవుతాయని తెలిపారు. పంటల పెరుగుదల,తెగుళ్ల నియం త్రణను పర్యవేక్షించడంతోపాటు దిగుబడి పెంచడానికి డ్రోన్‌లు సహాయపడతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నమో డ్రోన్ దీదీ పథకాన్ని అమలు చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా బ్రౌచర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు త్రినాథ స్వామి, జగన్మోహనరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# ఎండిపోతున్నపంటపోలాల రైతులకు సంక్షేమ ఫలాలుఇచ్చి రైతు కౌలు రైతులను ఆదుకోవాలి చిన్నప్ప యాదవ్






**అనంతపురం :** ఎండిపోతున్న పంట పొలాల రైతులకు ,కౌలురై తులకు సాగుకు సరిపడు ప్రత్యామ్నయవిత్తనాలు ఉచితంగా అందించాలని జిల్లా రైతు సంఘము అద్యక్షులు ఏపి రైతు సంఘం అద్వర్యములో శింగనమల మండల తహశీల్దార్ కార్యాలయము దగ్గరధర్నా చేసిన తథనంతరము తహశీల్దార్ శేషారెడ్డికీ రైతాంగ సమస్యలపై వినతిపత్రము ఇవ్వడము జరిగింది.ఈ సంధర్భంగా జిల్లా రైతు సంఘము అద్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ 2025 ఖరీఫ్ కాలము రెండునెలలుఅయినాపదునుకాక,అరకోర పదునులోనే చాలామంది రైతులు, కౌలురైతులు పంటలు సాగు చేసి సరిగా మెలకెత్తక నష్టము చాలా మంది రైతులుఅదునుచేసి పదునులేక విత్తనాలు,ఇంటిలోనే ఉంచుకోని మేఘాలు వైపు ఎదురు చూస్తున్నారు, రైతులు,కౌలురైతులు, మైక్రో ఫైనాన్సర్ల దగ్గర అధికవడ్డీలకు అప్పులుచేసి సాగు ఖర్చులు,కుటుంబసమస్యలు,అనారోగ్యసమస్యలతో అర్థికంగా రైతులపరిస్థితి దుర్బరంగా ఉన్నది, ప్రతి యేటా అప్పులు చేసి సాగు చేస్తున్న ప్రకృతి వైపరీత్యాల వలన చీడపీడల వలన పంటలు సరిగా పండక అరకొర పండిన పంటలకు గిట్టుబాటు ధర లేక ప్రతియేటా అప్పులు పెరిగిపోతున్నాయిఅప్పులు కుప్పతప్ప పెట్టినపెట్టుబడి కూడారైతుల కులేదు ,ఖరీఫ్ ప్రారంభమె రెండునెలలు అవుతున్నా చినుకుజాడలేదు,ప్రభుత్వాలు కరువు మండలాలుగా ప్రకటించాలి కేంద్రరాష్ట్రప్రభుత్వాలు కరువు సహాయక చర్యలకుపూనుకోవాలి, ప్రత్యామ్నయ విత్తనాలు ఉచితంగా రైతులకు అందించాలి బ్యాంకుఅదికారులు రైతులకు రావల్సిన సంక్షేమఫలాలను పాతఅప్పులకు జమచేయకుండా రైతులకు అందించాలి, భూమిలేనినిరుపేదలకు భూపంఫీణిద్వారా౦ండుహెక్టార్లునుపంచాలి, పంటలునష్టపోతే పంటల బీమా అనేది దరిదాపుల్లోనే కనబడడం లేదు పంట నష్టపరిహారం ప్రకటనలు తప్ప రైతులకు అందడం లేదు కావున ప్రభుత్వం కనీసం ఉచిత పంటల బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే రైతుల తరపున చెల్లించాలని ప్రీమియాన్ని ప్రభుత్వ రంగ సంస్థలకే చెల్లించాలి, పంట నష్టపోతే నష్టపోయిన 15 రోజుల్లోనే పంట నష్టపరి హారం, పంటలు బీమా పరిహారాన్ని అందించాలి,అన్నదాతసుఖీభవ తక్షణమే రైతులఖాతాలో జమచేయాలిరైతులకు పూర్తిగా ఉపశమనం కలగాలంటే ఒకేసారి రైతులు తీసుకున్న అన్ని రుణాలన్నీ మాఫీ చేసి తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ద్వారా కేంద్రరాష్ట్రప్రభుత్వాలనుడిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమములో రైతు సంఘము నీయోజకవర్గ అద్యక్షులు మధుయాదవ్, సీపీఐమండల సహయ కార్యదర్శి చికెన్బాషా, వ్యవసాయ కార్మిక మండలకార్యదర్శి మునిస్వామి,సీపీఐ సీనీయర్నాయకులు, వెంకటరెడ్డి, నారప్ప, శ్రీనివాసులు, అదెన్న, హాజీపీరా, మునెయ్య, రమణయ్య, ఆదినారాయణ, రామాంజినేయులు, లక్ష్మీ, తులశమ్మ ,రాజ్యలక్ష్మి, నారమ్మ,ఈరమ్మ,రామక్రిష్ణ,బాలిరెడ్డి,తదితరులుపాల్గోనడమైనది.

# ఎస్ఎఫ్ఐ సింగనమల మండల నూతన కమిటీ ఎన్నికఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రాచేపల్లి సూర్యప్రకాష్, ఉపాధ్యక్షులు తరిమెల గిరి




**అనంతపురం :**విద్యార్థి ఉద్యమ వేగుచుక్క ఎస్ఎఫ్ఐ మండల మహాసభను సోమవారం నాడు జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాచపల్లి సూర్యప్రకాష్, తరీమల గిరి మాట్లాడుతూ! విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం సింగనమల మండల కేంద్రముగా అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు.ఈ విద్యార్థి ఉద్యమాలలో భాగంగానే సింగనమల మండల కేంద్రంలో దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న ప్రభుత్వం బాలికల వసతిగృహాన్ని ప్రారం భించేలా ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చారని అన్నారు. అదేవిధంగా జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం కోసం నిర్విరామ కృషిచేసి మధ్యాహ్న భోజనంతోపాటు పాఠ్యపుస్తకాలు జూనియర్ కళాశాల విద్యార్థులకు అందేలా కృషి చేశామన్నారు. ఇలాంటి అనేకమైన ఉద్యమాలు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సింగనమల మండల కేంద్రముగా జరిగాయని అన్నారు. భవిష్యత్తులో కూడా సింగనమల మండలానికి సంబంధించి జూనియర్ కళాశాల ఆట స్థలన్నీ పూర్తిస్థాయిలో వినియోగించుకునే విధంగా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. అలాగే సింగనమల నియోజకవర్గ దశాబ్దాల కల ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసేలా, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైన్స్ గ్రూపులు ఏర్పాటు చేసేలా, తాగడానికి మంచినీటి సౌకర్యం కల్పించేలాఉద్యమిస్తామన్నారు. ఈ ఉద్యమాలను మరింత ఉధృతం చేయడానికి సింగనమల మండలానికి సంబంధించి నూతన మండల కమిటీ ఎన్నుకున్నామన్నారు.సింగనమల ఎస్ఎఫ్ఐ నూతన మండల కార్యదర్శిగా నవీన్, అధ్యక్షులుగా ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా అమృత రాజ్, సహాయ కార్యదర్శిగా భాస్కర్ అదేవిధంగా మండల కమిటీ సభ్యులను ఏడు మందిని ఎన్నుకున్నామన్నారు. భవిష్యత్తు విద్యార్థి ఉద్యమ నిర్మాణంలో వీరు మరింత కృషి చేసేలా ఉద్యమిస్తారని ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు హర్ష, బాబు కిరణ్, ఉదయ్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు

# మంత్రి పర్యటనను విజయవంతం చేద్దాం. ఎమ్మెల్యే అమిలినేని




**అనంతపురం :**సుపరి పాలనలో తొలి అడుగులో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి బుధవారం కళ్యాణదుర్గం మండలం చాపిరి గ్రామంలో కళ్యాణదుర్గం ఇంచార్జ్ మంత్రిగా విచ్చేస్తున్న గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పర్యటనను విజయవంతం చేయడానికి అధికారులు, పార్టీ నాయకులు సమిష్టిగా పనిచేయాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇంటి పట్టా మంజూరు చేయాలని, కనీసం ప్రతి మండలం నుంచి 2000 మంది లబ్ధిదారులకు అందించాలని లక్ష్యం పెట్టుకుని అందించాలని అధికారులకు సూచించారు.గ్రామాల్లో ఒక్కో కుటుంబానికి 3 సెంట్ల చొప్పున, పట్టణంలో 2 సెంట్ల చొప్పున స్థలం ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని, గత వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను ఇష్టానుసారంగా ఆక్రమించుకుని ఒక్కో పట్టా ఇద్దరికీ, ముగ్గిరికి విక్రయించారని వాటిని పరిశీలించి అసలైన లబ్ధిదారులకు అందించేలా చూడాలన్నారు.గృహ నిర్మాణాలకు సంబంధించి గత ప్రభుత్వంలో లబ్ధిదారుల పేర్లు మార్చి ప్రస్తుతం వారికి ఇంటి లబ్ధి లేకుండా చేశారని వాటిని మంత్రి దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగేలా చూడాలని అన్నారు.గ్రామాల్లో ఎక్కడైనా ప్రభుత్వ స్థలం లేకపోతే స్థలం కొనుగోలు చేయాలంటే ఆ గ్రామంలో ఎంత మంది లబ్ధిదారులు ఉన్నారో ముందుగా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని అందుకు అధికారులు గ్రామ స్థాయి నుంచి లబ్ధిదారుల వివరాలు సేకరించి ఆన్లైన్లో నమోదు చేయాలని సూచంచారు..

# బిజెపి నేతలు పేదల కోసం సొంత డబ్బులతో ఒక్క స్కూల్ నిర్మించారా..?

**ఎంఐఎం నాయకులు చేసిన సైకిళ్ల పంపిణీ చూసి బండి సంజయ్ కాపీ కొట్టారు**
**ఎంఐఎం పార్టీ చొరవతో ముస్లిం డివిజన్లలో వందల కోట్ల అభివృద్ధి జరిగింది**
**ఎంఐఎం పార్టీ విధి విధానాలకు ఆకర్షితులై యువకులు, పెద్దలు చేరుతున్నారు**
**ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**




**కరీంనగర్, జూలై 28:-**సెక్యులర్ వాదుల దేశభక్తిని నిత్యం శంకించే బిజెపి, ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ నాయకులు, ముస్లింలను బూచిగా చూపిస్తూ, హిందువులను ఓటు బ్యాంకుగా మాత్రమే మార్చుకొని రాజకీయ లబ్ధి పొందుతున్నారని, స్వాతంత్రం వచ్చిన నాటి నుండి, నేటి వరకు పేదల కోసం తమ సొంత డబ్బులతో ఒక్క స్కూల్ కట్టించి, నిరుపేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన దాఖలాలు కనిపించవని, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ విమర్శించారు. ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు, ఆదివారం రాత్రి నగరంలోని కశ్మీర్ గడ్డలోని ఓఫంక్షన్ హాల్లో 43, 61వ డివిజన్ల బాధ్యులు బర్కత్ అలీ, ఆతిన ఆధ్వర్యంలో 200మంది యువకులు, పెద్దలు ఎంఐఎంలో చేరారు. పార్టీలో చేరిన యువకులకు కండువాలు కప్పి గులాం అహ్మద్ ఎంఐఎంలోకి ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన రెండు డివిజన్ల స్థాయి సదస్సులో గులాం అహ్మద్ మాట్లాడుతూ.. ఎంఐఎం పార్టీ శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ నిరుపేదల కోసం విద్యాసంస్థలను స్థాపించి, ఉచితంగా ప్రతి ఏడాదికి 22000 మంది విద్యార్థులను చదివిస్తున్నారని చెప్పారు. ఇలాంటి మంచి పనులను నాటి జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మొదలుకొని, నేటి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమిత్ షా, బండి సంజయ్ వరకు పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించేందుకు, తమ సొంత డబ్బులతో ఒక్క స్కూల్ ను నిర్మించారా అని ప్రశ్నించారు. గోదాం గడ్డలో గత రెండేళ్ల క్రితం ఎంఐఎం పార్టీ కార్పొరేటర్ కుటుంబ సభ్యులు విద్యార్థుల కోసం ఉచితంగా సైకిళ్లను తమ సొంత డబ్బులతో పంపిణీ చేస్తే, అట్టి కార్యక్రమాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ కాపీ కొట్టారన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థల నుండి వచ్చే సీఎస్సార్ నిధుల (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) ద్వారా మాత్రమే బండి సంజయ్ సైకిళ్లను పంపిణీ చేశారన్నారు. ఈసైకిళ్లు మోడీ గిఫ్ట్ అని చెప్పడం, వాళ్లు పంపిణీ చేసే సైకిళ్లకు కాషాయపురంగు పులమడం ఎంతవరకు సమంజసమో సభ్య సమాజం ఆలోచించాలన్నారు. ఎంఐఎం పార్టీ చొరవతో నగరంలోని దళిత, ముస్లిం డివిజన్లలో స్మార్ట్ సిటీ ద్వారా వందల కోట్ల అభివృద్ధి పనులు జరగాయని పేర్కొన్నారు. కాశ్మీర్ గడ్డలో మోడల్ రైతు బజార్ నిర్మాణంతో పాటు గోదాం గడ్డలో మోడల్ దోబీ ఘాట్ నిర్మాణం ఎంఐఎం కృషి వల్లనే జరుగుతుందన్నారు. 2005-2006లో కాలంలో శానహబ్ మొహాళ్ల నుంచి నగరంలోనే అత్యధికంగా 1280పైచిలుకు ఇందిరమ్మ ఇండ్ల స్థలాల పట్టాలు ఇప్పించిన ఘనత ఎంఐఎం కార్పొరేటర్ రాఫీయాసుల్తానా కే దక్కిందన్నారు. జగిత్యాలలో ఎంఐఎం కౌన్సిలర్ రజియుద్దీన్ కృషి ఫలితంగా 900డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ముస్లింలకు మంజూరయ్యాయని గుర్తు చేశారు. ఎంఐఎం పార్టీ విధి విధానాలకు ఆకర్షితులై యువకులు, సీనియర్ సిటిజన్స్ పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం, విస్తరణ కోసం బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు చేరికలు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, నాయకులు బర్కత్ అలీ, ఆతిన, ఖమరొద్దీన్, ఇబ్రహీం, అఖీల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, అలిబాబా, అజర్ దబీర్, అన్నేమల్ల సురేశ్, మొహసీన్, సాజిద్, అన్వర్ ఖాన్, ఖాజా మజహరోద్దీన్, అజ్మత్ అలీ, ఖాలీద్, నసీం ఖాన్, అశు, అబిద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

**పి.జి.ఆర్.ఎస్ వచ్చిన అర్జీలను గడవు లోపు పరిష్కారం అయ్యేటట్టు చర్యలు తీసుకోండి.**
**అర్జీలను నాణ్యతగా పరిష్కరించండి.**
**ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గారు**



**ఆదోని, :-**పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం - పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జిదారులను సంతృప్తిపరిచేలా చూడాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గారు పేర్కొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం - పిజిఆర్ఎస్ లో సబ్ కలెక్టర్ పాల్గొని డివిజన్లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. .మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువు లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా చూడాలన్నారు.

మండలాల నుంచి వచ్చిన సమస్యలు కొన్ని. :-

1. పెద్దకడుబూరు మండలం కంబలదిన్నె గ్రామానికి చెందిన నరసప్పకు సంబంధించి సర్వేనెంబర్ 200/ఏ 2 నందు 0.25 సెంట్ల భూమి పెద్దలను సంక్రమించినదని, ప్రస్తుతం సదరు భూమిని కొందరు దౌర్జన్యం చేస్తున్నారని, దయతో విచారణ చేసి న్యాయం చేయాలని అర్జీ సమర్పించుకున్నారు
2. నందవరం మండలం హలహర్వి గ్రామానికి చెందిన అల్లిపిర సంబంధించి సర్వేనెంబర్ 173 బి,హెచ్ 1 నందు 64 సెంట్లు మరియు 173బి 1 నందు 10 సెంట్ల భూమి ఆన్లైన్లో వేరే వారి పేరు చూపిస్తుందని, దయతో విచారణ చేసి ఆన్లైన్ నందు నా యొక్క పేరు నమోదు చేయాలని అర్జీ సమర్పించుకున్నారు
3. గత 30 సంవత్సరాలుగా ఆదోని పట్టణంలోనే నివాసం ఉంటున్నాము ఇప్పటివరకు మాకు ఎటువంటి ఇంటి స్థలం మంజూరు కాలేదని, దయతో విచారణ చేసి ఇంటి పట్టా మంజూరు చేయాలని ఆదోని పట్టణం కార్వాన్ పేట కాలానికి చెందిన వెంకటలక్ష్మి అర్జీ సమర్పించుకున్నారు
4. ఆదోని పట్టణం నుండి పర్వతాపురం ఏరియా వరకు రోడ్డు సరిగ్గా లేదని, ప్రజలు నిత్యం పట్టనానికి వివిధ పనులు నిమిత్తం వస్తూ ఉంటారని, వర్షాకాలం అయినందున గుంతలు ఎక్కువగా ఉండటం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, దయతో రోడ్డు యొక్క మరమ్మత్తుల పనులు చేపట్టాలని డివైఎఫ్ఐ టౌన్ కమిటీ బి వెంకటేష్, మోహన్, అర్జీ సమర్పించుకున్నారు

ఈ కార్యక్రమంలో కార్యాలయపు కార్యాలయపు పరిపాలన అధికారి వసుంధర, డిఎల్పిఓ తిమ్మక్క, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, శ్రీనివాసరాజు, ఆదోని డివిజన్ వ్యవసాయశాఖ అధికారులు బాల వర్ధి రాజు,ఆర్టీవో పరిపాలన అధికారి రమాదేవి, ఉప తహశీల్దారు బాబు, పౌర సరఫరాల శాఖ ఉప తహశీల్దారు రుద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజలను పదేపదే తిప్పుకోవద్దు

**చట్టపరిధిలో సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలి**
**చిన్నపాటి పత్రాలకు, పనులకు చరవాణి వినియోగించాలి**
**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**
**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 23 అర్జీలు**




**కర్నూలు :**నగర నలుమూలల నుండి నగరపాలక కార్యాలయానికి వచ్చే ప్రజలను పదేపదే తిప్పుకోవద్దని, ఏవైనా చిన్నపాటి పత్రాలు, పనుల కోసం చరవాణి వినియోగించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. చట్టపరిధికి లోబడి సమస్యను పరిష్కరించాలని, అందుకు విరుద్ధంగా ఏవైనా ఉంటే అర్జీదారుడికి స్పష్టంగా వివరించాలని సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుండి 23 అర్జీలు స్వీకరించారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిష నర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి, లీల ప్రసాద్, మనోహర్ రెడ్డి, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, టిపిఆర్ఓలు వెంకటలక్ష్మి, శ్రీనివాసులు , పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

వచ్చిన విన్నపాల్లో కొన్ని..

1. 39వ వార్డు స్టాంటన్పురం నందు మురుగు నీరు నేరుగా కెసి కెనాల్లో కలవడం ద్వారా అపరిశుభ్ర వాతావరణం ఏర్పడుతుందని ఆర్పియస్ఎఫ్ ప్రతినిధులు లక్ష్మిప్రశాంత్, దివాకర్ కోరారు.
2. 12వ వార్డు వడ్డేగిరి నందు అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ కాలువను పూర్తి చేయాలని సిపిఎం పార్టీ ప్రతినిధులు వేణుగోపాల్, మన్సూర్, సంజన్న కోరారు.
3. ఎఫ్సిఐ కాలనీ -1, శ్రీశైల దేవస్థాన ఉద్యోగుల కాలనీ నందు డ్రైనేజీ కాలువలు, రహదారులు నిర్మించాలని స్థానికులు వెంకటరాముడు, మద్దిలేటి, తదితరులు కోరారు.
4. సాయి గణేష్ నగర్, మారుతి గ్రీన్ సిటీ ప్రాంతాల ప్రధాన రహదారిని నిర్మించాలని స్థానికులు శ్రీధర్ రెడ్డి, ఎం.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.
5. 35వ వార్డు గోవర్ధన్ నగర్ నందు చెత్తకుప్పలు తొలగించాలని, రహదారి నిర్మించాలని సిపిఎం ప్రతినిధులు అక్బర్ బాష, లక్ష్మమ్మ తదితరులు కోరారు

# కళాశాలకు దగ్గరలోనే వసతి గృహం ఏర్పాటు చేయాలని సబ్ కలెక్టర్కు వినతిపత్రం ఇచ్చిన విద్యార్థులు






**ఆదోని :**గర్ల్స్ కళాశాల కు వసతి గృహం దగ్గరలోనే ఏర్పాటు చేయాలని డిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గర్ల్స్ కళాశాల విద్యార్థులు సబ్ కలెక్టర్ గారి దృష్టికి తీసుకురావడం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డి.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ మాట్లాడుతూ.ఆదోని పట్టణం లో ఉన్నటువంటి గర్ల్స్ కళాశాల ఆవరణలోనే వసతి గృహం ఏర్పాటు చేయాలని DSF విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాము.. అలాగే గర్ల్స్ కళాశాల విద్యార్థులు కళాశాల నుండి హాస్టల్ కు వెళ్లాలంటే రాను పోను రెండు కిలోమీటర్ల అవుతుంది..కళాశాల విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నటు వంటి పరిస్థితి ఏర్పడింది... .గతంలో అధికారులకు తెలియ జేస... ఇప్పటివరకు కూడా పట్టించుకోలేదు... కనీసం ఇప్పటికై నా విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే గర్ల్స్ కళాశాలకు దగ్గర్లోనే హాస్టల్ భవనం ఏర్పాటు చేయాలని, కోరుతున్నాము.. అలాగే రాష్ట్ర ప్రభుత్వం పి ఫోర్ ద్వారా హాస్టల్స్ ను అభివృద్ధి చేస్తామని ప్రకటించడం సరికాదని DSF విద్యార్థి సంఘం అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాము... పి-4 తో ఇవి ప్రైవేట్ పరమవ్వడం కానీ మూసివేతకు గానీ దారి తీస్తాయని, అటువంటి ఆలోచనను విరమించుకోవాలని DSF విద్యార్థి సంఘం గా డిమాండ్ చేస్తున్నాము... ఇప్పటికే రాష్ట్రంలో వసతి గృహ సమస్యలు చాలా చోట్ల ఉన్నాయి.. ఇప్పటివరకు కొనసాగుతున్న ప్రభుత్వ వసతి గృహాలను పి-4 ద్వారా అభివృద్ధి పేరుతో ప్రైవేట్ పరం చేస్తే పెద్ద ఎత్తున విద్యార్థులంతా సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు దిగేందుకు సిద్ధమవుతామని డి.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘంగా మరొక్కసారి అధికారులకు తెలియజేస్తా ఉన్నాము.

# సిపిఐ ఎం ఎల్ప న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఘనంగా కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి 49వ వర్ధంతి





**అనంతపురం:** శింగనమల మండల కేంద్రంలో రామాలయ గుడి దగ్గర సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి 49వ వర్ధంతి సందర్భంగా రామాలయ వద్ద నుండి సింగనమల నడివీధుల్లో దాదాపు 500 మందితో ర్యాలీగా పోయిరాడం జరిగింది మరియు రామాలయ గుడి దగ్గర బహిరంగ సభ ఏర్పాటు ఈ సభకు నాగరాజా అధ్యక్షుడు వహించారు కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి కి నివాళులర్పించడం సింగనమల మండలం అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు రామాంజనేయులు భూమి కోసం భుక్తి కోసం పీడత ప్రజల విముక్తి కోసం పోరాటం చేసి గార్లదిన్నె మండలంలో దాదాపు మూడు వేల ఎకరాల భూమి పంచడం జరిగింది భూస్వామి కుటుంబంలో పుట్టినప్పటికీ సామాన్య మధ్యతరగతి పక్షాన నిలబడి కడవరకు ప్రజల పక్షాన నిలబడినాడు ఈ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు సహాయ కార్యదర్శి కృష్ణ కోశాధికారి రాయుడు గార్లదిన్నె మండలం ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి రాజశేఖర్ కమిటీ సభ్యులు ఖాదర్ బాషా పెద్దన్న మరియు మండలం మండల కమిటీ సభ్యులు రంగయ్య శంకర్ శ్రీరాములు టౌన్ కమిటీ నుండి పట్టణ పేదల సంఘం జిల్లా అధ్యక్షులు వీరనారప్ప కనేకల్ ప్రాంతం నుండి అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు మల్లయ్య మండల కమిటీ సభ్యులు లింగమ్మ హనుమక్క చిన్నమ్మ డప్పు లింగన్న పాల్గొన్నారు అరుణోదయ సంస్కృతి సమైక్య జిల్లా అధ్యక్షుడు నాగభూషణం గుంటకల్ కమిటీ నుండి అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు రామాంజనేయులు జక్కన్న పిడిఎస్యు జిల్లా కార్యదర్శి వీరేంద్ర జిల్లా కమిటీ సభ్యుడు ఉదయ్ టౌన్ కమిటీ కటారి రాజు ఎస్ఎం భాష సుధాకర్ మహిళా సంఘం నుండి కుల్లయమ్మ శోభక్క గంగమ్మ లక్ష్మి హారిక అంజి పామిడి మండలం నుండి అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు రంగనాయకులు మండల కమిటీ వెంకటేశు తిరుపాలు పెద్దన్న భాస్కర్ తదితరులు పాల్గొన్నారు అఖిల భారత రైతు కూలీ సంఘం నుండి జిల్లా కమిటీ సభ్యుడు పెద్దన్న

# కూటమి ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం

**- కనీస సౌకర్యాల కల్పనలో విఫలమైన సర్కారు**
**-వసతి గహాల్లో విద్యార్థుల అవస్థలు**
**- కనపించని మినరల్ వాటర్ సౌకర్యం**
**- దోమలతో సహజీవనం, విరిగిపోయిన మరుగుదొడ్ల డోర్లు**
**- పాడుబడిన భవనాల్లో బిక్కుబిక్కుమంటున్న విద్యార్థులు**
**- మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థపై దష్టి సారించాలి: ఓబుల్ రెడ్డి**





**చంద్రగిరి :** కూటమి ఏడాదిన్న పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యిందని రాష్ట్ర విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు డాక్టర్ ఓబుల్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర విద్యార్థి విభాగం పిలుపు మేరకు గత నాలుగు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో హాస్టల్ పరిశీలన చేపట్టారు. ఇందులో భాగంగా జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పిలుపు మేరకు సోమవారం నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెంగల్ రెడ్డి ఆధ్వర్యంలో చంద్రగిరిలోని ప్రభుత్వహాస్టళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించారు. ఆపై విద్యార్థులతో నాయకులు మాట్లాడారు. హాస్టళ్లలో సరైన సౌకర్యాలు లేవని, నాణ్యతలేని భోజనం, బోరు నీళ్లను అందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం కిటికీలకు మెస్‌లు లేకపోవడంతో దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, పాడుబడ్డ భవనాల్లో పెచ్చులూడి పైన పడుతున్నట్లుగా విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.-మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థపై దష్టి సారించాలి విద్యా వ్యవస్థలో సమూలంగా మార్పులు తీసుకొచ్చామని, దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యా వ్యవస్థలో మెరుగైన సౌకర్యాలు కల్పించామని చెప్పుకునే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవాలను తెలుసుకోవాలని ఓబుల్ రెడ్డి సూచించారు. సీఎం చంద్రబాబు స్వంత మండలంలో ప్రభుత్వ హాస్టళ్లు దుస్థితికి చేరుకున్నట్లు గుర్తించామన్నారు. ఎస్సీ, బీసీ హాస్టళ్ల పరిస్థితి మరింత దారుణంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో పేద విద్యార్థులకు అందించిన దుప్పట్లు, ట్రంక్కు పెట్టెలు మాత్రమే దర్శనమిస్తున్నాయన్నారు. సరిపడ్ల మరుగుదొడ్లు ఏర్పాటు చేయకపోవడంతో పాటు నిర్వహణలోపం కొట్టిచ్చినట్లు కనిపిస్తోందన్నారు. కాస్మోటిక్ ఛార్జీల ఊసే లేదని, మెస్ ఛార్జీలు నెలల తరబడి పెండింగ్‌లో పెట్టారని, అద్దె భవనాల్లోనే నిర్వహణ జరుగుతోందన్నారు. విద్యార్థులు తాగేందుకు కనీసం మినరల్ వాటర్‌ను సైతం అందించలేదంటే ఈ ప్రభుత్వం విద్యార్థులపై ఎంత శ్రద్ధ వహిస్తోందో అర్థం చేసుకోవచ్చన్నారు. పిల్లలకు విద్యార్థి దశ చాలా కీలకమని, విద్యార్థి దశకు బీజం పడే సమయంలో ప్రభుత్వం సరైన సౌకర్యాలు కల్పిస్తే, రాష్ట్రానికే, దేశానికి మంచి పేరు తెచ్చేలా వారు ఎదుగుతారన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అతి ప్రచారం వలన ఇప్పటికే విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యిపోయిందని మండిపడ్డారు. ఇకనైనా పాలకులు క్షేత్రస్థాయిలో పర్యటించి, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు మంచి చెయ్యాలని కోరారు.- విద్యార్థుల నుంచి అభిప్రాయాలు సేకరణహాస్టళ్ల దుస్థితిపై ప్రభుత్వ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థుల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ హాస్టళ్లను సందర్శించి, హాస్టళ్ల దుస్థితిపై నివేదిక సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. ఆపై జిల్లా వ్యాప్తంగా దారుణంగా తయారైన హాస్టళ్లలో నాణ్యమైన సౌకర్యాలు అందించాలని ఆగస్టు 1వ తేదిన జిల్లా కలెక్టర్‌కు నివేదికతో పాటు అర్జీను సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలని వివిధ మండలాల విద్యార్థి విభాగం అధ్యక్షుడు వినోద్, హరి, యశ్వంత్ రెడ్డి, రఫి, జిల్లా సెక్రటరీ ప్రదీప్, కార్యవర్గ సభ్యులు పార్థసారథి, శేషా రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు పటాన్ చేరు లో నూతన రేషన్ కార్డుల పంపిణీ

**జిల్లా అధికారులు, రేషన్ డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే జిఎంఆర్..**
**అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తాం..**
**ఉచిత రేషన్ బియ్యాన్ని దుర్వినియోగం చేయద్దు..**
**ప్రజలకు ఎమ్మెల్యే జిఎంఆర్ సూచన**





**పటాన్ చేరు :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని పటాన్చెరు నియోజకవర్గంలో ఈనెల 29వ తేదీన పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహిస్తున్నామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం పటాన్చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ అంశంపై జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి స్వరూప, ఆయా మండలాల తహసిల్దారులు, రేషన్ డీలర్ల ప్రతినిధులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని గుమ్మడిదల, జిన్నారం, అమీన్పూర్, పటాన్చెరు, రామచంద్రపురం రెవెన్యూ మండలాల పరిధిలో నూతన రేషన్ కార్డుల కోసం 9414 దరఖాస్తులు రాగా.. అర్హులైన 2096 దరఖాస్తులు ఆమోదించినట్లు తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గం వ్యాప్తంగా 74,214 రేషన్ కార్డులు వినియోగంలో ఉన్నాయని తెలిపారు. నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని.. అర్హులైన ప్రతి ఒక్కరూ మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డుల ద్వారా బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు లేకుండా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్లను ఆదేశించారు. నూతన రేషన్ కార్డులు మంజూరైన ప్రతి లబ్ధిదారుడు సమావేశానికి హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లబ్ధిదారులందరూ హాజరయ్యేలా ఆయా మండలాల తహసిల్దార్లు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, ఆయా మండలాల తహసిల్దార్లు, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజు, తదితరులు పాల్గొన్నారు.


# సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలి:ఎంపీడీవో మమతాదేవి



**అనంతపురం :** నార్పల సచివాలయ ఉద్యోగులందరూ గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలు సర్వేలు తదితర వాటి గురించి ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో మమతా దేవి అన్నారు మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా జరుగుతున్నటువంటి పి4 సర్వే పూర్తి చేసి గుర్తించిన కుటుంబాలను దత్తత తీసుకోవడానికి పంచాయతీల వారీగా ఎన్నారైలు, వ్యాపారవేత్తలు, భూస్వాములు తదితర సంపన్నులను గుర్తించి పీ4 సర్వే గురించి వారికి అవగాహన కల్పించి వారి వారి గ్రామాల్లో గుర్తించిన కుటుంబాలను ముందుకొచ్చి దత్తత తీసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు అదేవిధంగా స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే ని పూర్తి చేయాలని సూచించారు ప్రతి సచివాలయం ఉద్యోగి సమయపాలన పాటించాలని ఉదయం పదిగంటల నుంచి 5 గంటల వరకు సచివాలయంలో అందుబాటులో ఉండాలని ఎక్కడికైనా వెళ్తే మూమెంట్ రిజిస్టర్ లో నమోదు చేసి వెళ్ళాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శైలజా రాణి ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ జనార్ధన్ సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# ఇవేమీ మరమ్మతులు..

**-తూతూ మంత్రంగ రేడియం రోడ్డుకు మరమ్మతులు చేసి చదువు దులుపుకున్న అధికారులు**



**రామచంద్రాపురం :** రాష్ట్రస్థాయి అధికారులు తెల్లాపూర్ రేడియల్ రోడ్డును చూసేందుకు వస్తున్నారన్న విషయం తెలుసుకున్న స్థానిక ఆర్ అండ్ బి అధికారులు తూతు మంత్రంగా రోడ్లకు మరమ్మతులు చేశారు. రోడ్లపై పడిన గుంతల్లో మట్టిని నింపి చేతులు దులుపుకున్నారు. రోడ్డుపై వెళ్లే వాహనదారులు ఆ మరమ్మతులను చూసి ఆశ్చర్యపోయారు. నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ రోడ్డుకి అధికారులు ఈ విధంగా మరమ్మతులు చేస్తున్నారని చర్చించుకున్నారు. రోడ్డు గుంతలపై మట్టి పోయడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై త్వరలో ఉద్యమం చేసునట్లు స్థానికులు తెలిపారు.

# తంబళ్లపల్లి నియోజకవర్గం అంగళ్లు పంచాయతీలో సుపరిపాలన లో ఇంటింటికి టిడిపి కార్యక్రమం



**మదనపల్లి :** తంబల్లపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రా రెడ్డిఆదేశాల మేరకు సుపరిపాలనలోతొలి అడుగు ఇంటింటికీ టిడిపి కార్యక్రమం లో భాగంగా కురబలకోట మండలం అంగళ్లు గ్రామ పంచాయతీ లో ఉన్న ఉత్తన్న కాలనీ లో ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి, తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి గురించి స్థానిక ప్రజల కు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అంగల్లు గ్రామ అధ్యక్ష్యులు కన్నెమడుగు రామక్రిష్ణగారు ,కార్యకర్తలు ఆలం లక్ష్మయ్య తెట్టు రాజశేఖర్ కన్నెమడుగు రవికుమార్ మహేష్ షామీర్ నాయుడు తదితరులు, పాల్గొన్నారు.

# కార్మిక సంఘం సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలి... ఏఐటియుసి కార్మిక అనుబంధసంఘం.

**ఏలూరు జిల్లా :** భవన నిర్మాణ కార్మిక సంఘం సంక్షేమ బోర్డును పునరుద్ధించాలని కోరుతూ చింతలపూడి తాసిల్దార్ గారికి వినతిపత్రం సమర్పించిన బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘం. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చేపలి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని సంక్షేమ బోర్డు లో ఉన్న వేలాది రూపాయలను ఇతర పథకాలకు ఉపయోగిస్తున్నారు తప్ప కార్మికులకు ఉపయోగించడం లేదని సంక్షేమ బోర్డు లో ఉన్న డబ్బులను కార్మికుల శ్రేయస్ కొరకు ఉపయోగించడం కోసం సంక్షేమ బోర్డును పునరుద్ధించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వినతిపత్రం సమర్పించిన వారిలో జూపుడు వసంత ఎస్కే సుభాని చంద్రు కృష్ణ ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తొర్లపాటి బాబు ఉన్నారు

# రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ అధ్యక్షురాలుగా మిరియాల శిరీష దేవి ఎన్నిక



**రంపచోడవరం :** అల్లూరి. ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కూటమి చైర్మన్ పర్సన్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయని రంపచోడవరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం. నుంచి ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ కూట మిలో మరో ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ముగ్గు రు ఎమ్మెల్యేలు సభ్యులుగా ఉంటున్నారన్నారు.

# దేవాలయ ఆవరణలో వంట గదిని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్





**పటాన్ చేరు :** పటాన్ చేరు డివిజన్ పరిధిలోని మహదేవుని ఆలయంలో దాతల సహకారం తో నూతనంగా నిర్మించిన వంటగదిని సోమవారం ఉదయం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి కరుణా కటాక్షాలతో ప్రజలందరూ న ం ఖ న ం తో షా ల తో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, గూడెం మధుసూదన్ రెడ్డి, ప్రతాప్ గౌడ్, కంకర శ్రీను, వెంకటేష్, శంకర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గణేష్ గడ్డ దేవాలయం ధర్మకర్తలు ప్రమాణ స్వీకారం

**- ధర్మకర్తలను ప్రమాణ స్వీకారం చేయించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు, ఆలయ ఈవో లావణ్య**



**పటాన్ చెరు :** పటాన్ చెరు మండల పరిధిలోని రుద్రారం శివారులో గల స్వయంభు గా వెలసిన గణేష్ గడ్డ దేవాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు, ఆలయ ఈవో ఎన్.లావణ్య, గ్రామ పెద్దల సమక్షంలో పాలకవర్గం ధర్మకర్తలతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రమాణ స్వీకారం చేసిన పాలక సభ్యుల సమన్వయంతో ఆలయం అభివృద్ధి కోసం కృషి చేయనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రుద్రారం గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి హరి ప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పాపిరెడ్డి, లక్ష్మారెడ్డి, సందీప్ గౌడ్, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మా కుమార్తె వివాహానికి హాజరుకండి..

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ని ఆహ్వానించిన జగ్గారెడ్డి సతీమణి శ్రీమతి నిర్మల జయప్రకాశ్ రెడ్డి..**



**పటాన్ చేరు :** ఆగస్టు 7వ తేదీన సంగారెడ్డి లోని రామ మందిరంలో నిర్వహించనున్న తమ కుమార్తె వివాహానికి హాజరుకావాలని కోరుతూ పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి ఆహ్వానించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో జగ్గారెడ్డి సతీమణి శ్రీమతి తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి ఆహ్వాన పత్రికను అందజేశా

# పోరాట పరాక్రమం భారత

## క్రికెట్‌లో మరో మరుపురాని మ్యాచ్

**ఇంగ్లండ్‌తో నాలుగో టెస్టు డ్రా**
**గిల్, జడేజా, సుందర్ శతక ధమాకా..**
**మాంచెస్టర్‌లో మరో చరిత్ర**
**భారత్ రెండో ఇన్నింగ్స్ 425/4**




భారత్ పోరాటం అద్భుతం, అనిర్వచనీయం! ఇంగ్లండ్‌తో నాలుగో టెస్టులో టీమ్‌ఇండియా పోరాడిన తీరు కలకాలం గుర్తుండిపోతుంది. స్కోరుబోర్డుపై కనీసం ఒక పరుగు చేరకముందే రెండు కీలక వికెట్లు కోల్పోయిన భారత్.. మాంచెస్టర్‌లో ఇంగ్లండ్‌కు మూడు చెరువుల నీళ్లు తాగించింది. గెలుపు ఆశలు వదులుకున్న వేళ కనీసం డ్రా అయినా చాలు అనుకున్న అభిమానుల ఆశలకు అనుగుణంగా తుదికంటా కొట్లాడింది. పోరాడితే పోయేదేమి లేదన్న తరహాలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ శతక విజృంభణతో మాంచెస్టర్ పరుగుల వానలో తడిసిముద్దయ్యింది. వికెట్ల కోసం విరామమెరుగకుండా దాడి చేసి అలసిపోయిన ఇంగ్లండ్ డ్రా కోసం చేతులు కలిపే పరిస్థితి తీసుకొచ్చింది. ఇంగ్లండ్ బౌలర్ల సహనానికి పరీక్ష పెడుతూ గిల్, రాహుల్ బలమైన పునాది వేస్తే జడేజా, సుందర్ చారిత్రక ఇన్నింగ్స్‌తో మ్యాచ్‌కు వన్నె తెచ్చారు. గిల్ నిష్క్రమణతో భారత్‌ను కట్టడి చేద్దామనుకున్న స్టోక్స్ సేన ఆశలపై జడేజా, సుందర్ ద్వయం నీళ్లు గుమ్మరించింది. ఐదు రోజుల పాటు నువ్వా నేనా అన్నట్లు సాగిన నాలుగో టెస్టు డ్రా కాగా, సిరీస్ మరింత రసవత్తరంగా మారింది. మాంచెస్టర్: సుదీర్ఘ భారత క్రికెట్‌లో మరో మరుపురాని మ్యాచ్! ప్రత్యర్థి మనపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన వేళ పోరాటాన్ని అణువణువున నింపుకున్న టీమ్‌ఇండియా కొట్లాడిన తీరు మాటల కందనిది. సున్నా పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయిన భారత్‌ను గిల్, రాహుల్, జడేజా, సుందర్ ఒడ్డున పడేసిన తీరు అచిరకాలం గుర్తుండిపోతుంది. భారత్, ఇంగ్లండ్ మధ్య ఆదివారం ముగిసిన నాలుగో టెస్టు డ్రా గా ముగిసింది. ఫలితంగా ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో టీమ్‌ఇండియా 1-2తో వెనుకంజలో కొనసాగుతున్నది. తొలుత ఓవర్‌నైట్ స్కోరు 174/2తో ఆఖరి రోజు రెండో ఇన్నింగ్స్‌కు దిగిన టీమ్‌ఇండియా 143 ఓవర్లలో 425/4 స్కోరు చేసింది.మాంచెస్టర్‌లో గత చరిత్రను తిరుగరాస్తూ కెప్టెన్ శుభ్‌మన్ గిల్(238 బంతుల్లో 103, 12ఫోర్లు) పాటు జడేజా(206 బంతుల్లో 101 నాటౌట్, 9ఫోర్లు, సిక్స్), సుందర్(185 బంతుల్లో 107 నాటౌట్, 13ఫోర్లు, సిక్స్) శతకాలతో విజృంభించారు. ఓపెనర్ కేఎల్ రాహుల్(90) తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. వోక్స్(2/67)కు రెండు వికెట్లు దక్కగా, ఆర్చర్, స్టోక్స్ ఒక్కో వికెట్ తీశారు. సెంచరీకి తోడు ఆరు వికెట్లు తీసిన స్టోక్స్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. ఈనెల 31 నుంచి ఓవల్ వేదికగా ఇరు జట్ల మధ్య చివరిదైన ఐదో టెస్టు జరుగనుంది.శతక ధమాకా:మాంచెస్టర్ టెస్టులో భారత్ పోరాటాన్నే నమ్ముకుంది. కొండలా కనిపిస్తున్న పరుగుల భారాన్ని తమ భుజస్కంధాలపై మోస్తూ గిల్, రాహుల్, జడేజా, సుందర్ ఇంగ్లండ్ సిరీస్ గెలుపు ఆశలను వమ్ముచేశారు. ఓవర్‌నైట్ స్కోరుతో ఆఖరి రోజు రెండో ఇన్నింగ్స్‌కు దిగిన టీమ్‌ఇండియాకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. మ్యాచ్ మొదలైన ఎనిమిది ఓవర్లకు రాహుల్ ఔట్ కావడంతో టీమ్‌ఇండియా శిబిరంలో ఆందోళన నెలకొన్నది. ఆర్చర్ బౌలింగ్‌లో రాహుల్ వికెట్ల ముందు అడ్డంగా దొరికిపోవడంతో 10 పరుగుల తేడాతో సెంచరీ చేసే అవకాశాన్ని కోల్పోయాడు. దీంతో మూడో వికెట్‌కు 188 పరుగుల భాగస్వా మ్యానికి బ్రేక్ పడింది.పంత్ స్థానంలో బ్యాటి ంగ్‌కు వచ్చిన సుందర్..గిల్‌కు జతకలిశాడు. ఓవైపు బ్యాటింగ్ భారాన్ని మోస్తున్న గిల్ ఈ సిరీస్‌లో మరో సెంచరీ ఖాతాలో వేసుకుని ఇంగ్లండ్‌కు దీటైన సవాలు విసిరాడు. సాఫీగా సాగుతున్న క్రమంలో ఆర్చర్ బౌలింగ్‌లో కీపర్ స్మిత్ క్యాచ్‌తో గిల్ ఔట్ కావడంతో మళ్లీ అభిమానుల్లో ఆందోళన పెరిగింది. ఓవైపు గాయంతో పంత్ ఆడేది అనుమానంగా మాం గా, సుందర్, జడేజాలో ఏ ఒక్కరూ ఔటైనా మ్యాచ్ ఇంగ్లండ్ వశమైనట్లే. కానీ 223/4 స్కోరుతో లంచ్‌కు వెళ్లిన టీమ్‌ఇండియా మళ్లీ వెనుదిరిగి చూడలేదు. జడేజా, సుందర్ ద్వయం.. ఇంగ్లండ్ బౌలర్లకు పరీక్ష పెట్టారు. పిచ్‌పై పూర్తి అవగాహనకు వచ్చిన ఈ ఇద్దరు క్రీజులో నిలదొక్కుకోవడంతో టీ విరామ సమ యానికి భారత్ 322/4తో మెరుగ్గా కనిపిం చింది. అప్పటికే 11 పరుగుల ఆధిక్యంలో ఉన్న టీమ్‌ఇండియాను జడేజా, సుందర్ అద్భుతంగా నడిపించారు. ఆఖర్లో స్టోక్స్ డ్రా కోసం హ్యాండ్‌షేక్ ఇచ్చినా.. సెంచరీలతో టెస్టుకు జడేజా, సుందర్ ఘనమైన ముగింపు ఇచ్చారు. వీరిద్దరు ఐదో వికెట్‌కు అజేయంగా రికార్డు స్థాయిలో 203 రన్స్ జోడించడం విశేషం.1 ఒక సిరీస్‌లో నాలుగు భారత బ్యాటర్లు(గిల్, పంత్, రాహుల్, జడేజా) నాలుగు వందలకు పైగా స్కోర్లు చేయడం ఇది తొలిసారి.1 సున్నా పరుగులకే 2 వికెట్లు కోల్పోయి మూడో వికెట్‌కు 188 పరుగుల భాగస్వామ్యం నెలకొ ల్పడం టెస్టుల్లో భారత్‌కు ఇదే తొలిసారి.4 ఒక సిరీస్‌లో అత్యధిక సెంచరీలు చేసిన జాబితాలో గిల్(నాలుగు సెంచరీలు)నిలిచాడు. గతంలో గవాస్కర్, కోహ్లీ నాలుగుసెంచరీలు చేశారు.3 ఒక సిరీస్‌లో నాలుగు సెంచరీలు చేసిన మూడో కెప్టెన్‌గా గిల్ నిలిచాడు.722 ఇంగ్లండ్‌తో సిరీస్‌లో గిల్ చేసిన పరుగులివి. గిల్ కంటే ముందు భారత్ తరఫున గవాస్కర్ వెస్టిండీస్‌పై 774, 732 పరుగులు చేశాడు.సంక్షిప్త స్కోర్లు భారత్ తొలి ఇన్నింగ్స్: 358 ఆలౌట్, ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: 669 ఆలౌట్, భారత్ రెండో ఇన్నింగ్స్: 425/4(జడేజా 107 నాటౌట్, గిల్ 103, సుందర్ 101 నాటౌట్, వోక్స్ 2/67,

# సౌత్‌జోన్ కెప్టెన్‌గా తిలక్‌వర్మ



**బెంగళూరు:** హైదరాబాద్ స్టార్ క్రికెటర్ ఠాకూర్ తిలక్‌వర్మ..దులీప్ ట్రోఫీలో సౌత్‌జోన్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఇంగ్లండ్ కౌంటీల్లో నిలకడగా రాణిస్తున్న తిలక్‌వర్మ..వచ్చే నెలలో జరుగనున్న దులీప్‌ట్రోఫీలో సౌత్‌జోన్ టీమ్‌కు నాయకత్వం వహించనున్నాడు. ప్రస్తుతం కౌంటీల్లో హంప్‌షైర్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న తిలక్ నాలుగు మ్యాచ్‌ల్లో వరుసగా 100, 56, 47, 112 పరుగులతో దుమ్మురేపుతున్నాడు.తిలక్ ప్రదర్శనను పరిగణనలోకి తీసుకున్న సెలెక్టర్లు కెప్టెన్‌గా అవకాశం కల్పించారు. హైదరాబాద్ నుంచి తిలక్‌తో పాటు తన్మయ్ అగర్వాల్ చోటు దక్కించుకున్నాడు. గత రంజీ సీజన్‌లో నిలకడగా రాణించిన నలుగురు కేరళ క్రికెటర్లు అజారుద్దీన్, నిదీశ్, బాసిల్, సల్మాన్ నిజార్..16 మందితో కూడిన సౌత్‌జోన్ జట్టుకు ఎంపికయ్యారు.

## టీమిండియాలో భారీ మార్పులకు బీసీసీఐ సిద్ధమవుతోందా



ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్ తరువాత టీమిండియాలో భారీ మార్పులకు బీసీసీఐ సిద్ధమవుతున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువ డ్డాయి. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ప్రస్తుతం సేఫ్‌గానే ఉన్నప్పటికీ బౌలింగ్ విషయంపై బీసీసీఐ దృష్టి సారించే అవకాశం ఉంది. బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్, అసిస్టెంట్ కోచ్ డస్కాటే విషయంలో ఉత్కంఠ మొదలైంది. ఈ ఇద్దరినీ గంభీర్ సిఫారసు చేసిన విషయం తెలిసిందే. వీరిరువురూ ఈ టోర్నీలో ఆశించిన మేర ఫలితాలు రాబట్టలేకపోయారు. అయితే, టీమ్ సంధి దశలో ఉన్న సమయంలో హెడ్ కోచ్ విషయంలో ఎలాంటి మార్పులు చేయొద్దన్న అభిప్రాయంతో బీసీసీఐ ఉన్నట్టు జాతీయ మీడియా కథనాల్లో తేలింది.ఇటీవల డ్రాగా ముగిసిన నాలుగో టెస్టు మ్యాచ్‌లో కుల్దీప్ యాదవ్‌కు ఛాన్స్ ఇవ్వకపోవడం, అన్షుల్ కాం బోజ్ రంగంలోకి దించడం విమర్శలకు తావిచ్చాయి. ఈ నిర్ణయాలపై పరిశీలకులు, ఫ్యాన్స్ కూడా పెదవి విరిచారు.ఇక చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్, ఈస్ట్ జోన్ ప్రతినిధి శివ్ సుందర్ దాస్‌పై కూడా బీసీసీఐ దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. కుల్దీప్ విషయంలో టీమ్ మేనేజ్‌మెంట్‌కు ప్లేయర్లకు మధ్య అభిప్రాయభేదాలు ఉన్నట్టు సమాచారం. అయితే, భారత్‌కు అండగా నిలిచే ఒక్క పేసర్‌ను కూడా తీర్చి దిద్దలేకపోయినందుకు మోర్కెల్‌పై బీసీసీఐ అసంతృప్తితో ఉందట. ఇంగ్లండ్‌తో టెస్టు అనంతరం బీసీసీఐ సమీక్షకు దిగినా ఆసియా కప్ తరువాతే భారీ మార్పులు ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది.ఇంగ్లండ్‌తో నాలుగో టెస్టును డ్రాగా ముగించిన టీమిండియా సిరీస్‌పై ఆశలు సజీవంగానే ఉంచుకుంది. దీంతో, తదుపరి జరగనున్న ఐదో టెస్టుపై అభిప్రాయభేదాలు సర్వత్రా ఉత్కంఠ నెలకొ ంది.అజిత్ అగార్కర్, ఈస్ట్ జోన్ ప్రతినిది ఈ మ్యాచ్‌కు టీమిండియా లైనప్‌లో కొన్ని మార్పులు కనిపించే అవకాశం ఉందని విశ్లేష కులు భావిస్తున్నారు. గాయం బారిన పడ్డ రిషభ్ పంత్ స్థానంలో ధ్రువ్ జురేల్, జస్ప్రిత్ బుమ్రా స్థానంలో ఆకాశ్ దీప్, అన్షుల్ కాంబోజ్ స్థానంలో ప్రసిద్ధ కృష్ణ, కుల్దీప్ యాదవ్‌కు ఈ మ్యాచ్‌లో స్థానం దక్కే అవకాశాలు మెండుగా ఉంది.

# క్రికెట్ కాదు ఉగ్రవాదం అంతమవ్వాలి

## పాక్‌తో మ్యాచ్‌లపై దాదా



భారత్, పాకిస్థాన్‌ల మధ్య క్రికెట్ ఇక అసాధ్యం అనుకుంటున్న వేళ ఆసియా కప్ 2025 షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 14న దాయాదుల మ్యాచ్ ఉందని తెలియడంతో నెటిజన్లు తీవ్రంగా మండిపడుతున్నారు. పహల్గాంలో అమాయకులను బలిగొన్న ఉగ్రవాదులను పెంచిపోషించిన పాక్‌తో క్రికెట్టా అని బీసీసీఐని కడిగిపారేస్తున్నారు. ఈ నేపథ్యంలో మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్‌లు ఒకే గ్రూప్‌లో ఉండడంతో తప్పనిసరిగా లీగ్ మ్యాచ్ ఆడాల్సిన పరిస్థితి. అయితే.. వరల్డ్ ఛాంపియన్స్ లీగ్ ఆఫ్ లెజెండ్స్‌లో మాజీ ఆటగాళ్లు పాక్‌తో మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేసినట్టుగానే ఈ మ్యాచ్‌ను లైట్ తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు. డబ్బుల కోసమే బీసీసీఐ ఈ టోర్నీలో ఆడేందుకు అంగీకరించిందని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇరుదేశాల మ్యాచ్‌పై సర్వాత్ర ఆగ్రహం వ్యక్తమవుతున్న వేళ గంగూలీ క్రికెట్ కాదు ఉగ్రవాదం అంతమవ్వాలని తన అభిప్రాయాన్ని చాలా స్పష్టంగా చెప్పాడు.

## మా ఆర్థిక వ్యవస్థను స్విచ్చాఫ్ చేసుకోవాలా



ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో రష్యాపై పశ్చిమ దేశాలు పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఆంక్షలు ఉన్నప్పటికీ మాస్కో నుంచి భారత్ పెద్ద ఎత్తున చమురు దిగుమతి చేసుకుంటోంది. ఈ నేపథ్యంలో రష్యా చమురుదిగుమతి చేసుకోవడంపై పశ్చిమ దేశాలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ వస్తున్నాయి. దీనిపై తాజాగా భారత్ స్పందించింది. పశ్చిమ దేశాల విమర్శలను యూకేలోని భారత హైకమిషనర్ విక్రమ్ దొరైస్వామి తోసిపుచ్చారు. ఏ దేశం కూడా తమ ఆర్థిక వ్యవస్థను ఆపేయాలని అనుకోదని వ్యాఖ్యానించారు .బ్రిటిష్ రేడియో స్టేషన్ టైమ్స్ రేడియోతో దొరైస్వామి మాట్లాడుతూ.. భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు దిగుమతిదారు అని తెలిపారు. దేశ అవసరాల్లో 80 శాతం దిగుమతులపైనే అధారపడుతున్నట్లు చెప్పారు. రష్యా నుంచి చౌక ధరకు చమురు దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. అవసరాల మేరకు డిస్కౌంట్‌పై చమురును ఎలా కొనుగోలు చేయకుండా ఉంటాం..? అని ప్రశ్నించారు. పశ్చిమ దేశాలు భారత్‌పై విమర్శలు చేస్తున్నాయన్నారు. 'మేం ఏం చేయాలని పశ్చిమ దేశాలు కోరుకుంటున్నాయి..? మా ఆర్థిక వ్యవస్థను స్విచ్ఛాఫ్ చేసుకోవాలా..?' అంటూ ప్రశ్నించారు.


## టీసీఎస్‌లో భారీగా లే ఆఫ్స్ ఈసారి 12వేల మంది ఔట్




కృత్రిమ మేధ రాకతో ప్రయోజనాల సంగతి ఏమోగానీ ఐటీ ఉద్యోగాలపై దీని ప్రభావం మాత్రం గట్టిగానే పడుతోంది. ఏఐ పుణ్యమాని ఇప్పటికే పలు దిగ్గజ సంస్థలు తమ స్టాఫ్‌ను తగ్గించుకుంటున్నాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సైతం భారీగా ఉద్యోగాల కోత కు సిద్ధమైంది. వచ్చే ఏడాది వరకూ తమ స్టాఫ్‌లో 1,200 వేల మందిని తొలగించనుందీ కంపెనీ. ప్రధానంగా మధ్య స్థాయి, సీనియర్ హోదాలోని వాళ్లను ఇంటికి పంపేందుకు సన్నాహకాలు చేస్తున్నట్టు ఆదివారం మనీ కంట్రోల్ వార్తా సంస్థతో కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే.కృతివాసన్ వెల్లడించారు.ఐటీ రంగంలో ఏఐతో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. అందులో ఉద్యోగాల్లో కోత కూడా ఒకటి. మెటా సహ పలు సంస్థలు లే ఆఫ్స్ ప్రకటిస్తుండగా.. భారత కంపెనీ టీసీఎస్ కూడా తమ సిబ్బందిని 2 శాతానికి తగ్గించుకునే పనిలో నిమగ్నమైంది. వచ్చే ఏడాది వరకూ దాదాపు 12 వేల మందిని తొలగించేందుకు ప్రణాళికలు చేస్తోంది టీసీఎస్.

# మీ డబ్బును రెట్టింపు చేసే ఈజీ ఫార్ములా

## దీని గురించి తెలుసా మీకు



మీరు మీ డబ్బును పెంచుకోవాలని, రెట్టింపు చేసుకోవాలని ఆలోచిస్తున్నారా. అందుకు మీకోసం ఒక ఈజీ ట్రిక్ అందుబాటులో ఉంది. అదే రూల్ ఆఫ్ 72 72. ఈ ఫార్ములా మీ డబ్బు ఎంత సమయంలో రెట్టింపు అవుతుందో లెక్కలు లేకుండా క్షణాల్లో చెప్పేస్తుంది. అదే దీని స్పెషల్.రూల్ ఆఫ్ 72 అంటే ఏంటి?రూల్ ఆఫ్ 72 అనేది ఆర్థిక రంగంలో మనీ రెట్టింపు కావడానికి సులభంగా తెలుసుకునే పరిష్కార మార్గం. ఇది మీ పెట్టుబడిపై వచ్చే వడ్డీ రేటు ఆధారంగా డబ్బు రెట్టింపు కావడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుందో అంచనా వేస్తుంది. బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ , మ్యూచువల్ ఫండ్స్, స్టాక్ మార్కెట్ వంటి పథకాల్లో ఎక్కడ పెట్టుబడి పెట్టినా కూడా ఈ ఫార్ములా మీ డబ్బు ఎలా పెరుగుతుందో అర్థం చేసుకోవడానికి సహాయ పడుతుంది.ఈ ఫార్ములా ఎలా పని చేస్తుంది?72̥ మీ పెట్టుబడిపై వార్షిక వడ్డీ రేటు = డబ్బు రెట్టింపు కావడానికి పట్టే సంవత్సరాలుఉదాహరణకు మీరు ఒక ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో రూ. 1 లక్ష పెట్టుబడి పెడితే అక్కడ మీకు సంవత్సరానికి 6% వడ్డీ వస్తుందని అనుకుందాం. దీని ప్రకారం లెక్కించే విధానంలో 72̥ 6 = 12 సంవత్సరాలు. అంటే మీ లక్ష రూపాయలు, 2 లక్షలుగా మారడానికి దాదాపు 12 సంవత్సరాలు పడుతుంది.ఇది ఎలా పని చేస్తుంది?ఈ ఫార్ములా కాంపౌండ్ వడ్డీ సూత్రంపై ఆధారపడి పనిచేస్తుంది. కాంపౌండ్ వడ్డీలో మీరు పెట్టిన మొత్తంపై వచ్చే వడ్డీ మాత్రమే కాకుండా, ఆ వడ్డీపై కూడా మళ్లీ వడ్డీ యాడ్ అవుతుంది. ఇది మీ డబ్బును వేగంగా పెరిగేలా చేస్తుంది. రూల్ ఆఫ్ 72 ఈ పెరుగుదలను సులభంగా అంచనా వేయడానికి సహాయపడుతుంది. మరికొన్ని ఉదాహరణలుమ్యూచువల్ ఫండ్ మీరు ఒక మ్యూచువల్ ఫండ్‌లో పెట్టుబడి పెట్టారని భావిస్తే, అది సంవత్సరానికి సగటున 12% రాబడి ఇస్తుందని అనుకుందాం. లెక్కించే విధానం: 72̥ 12 = 6 సంవత్స రాలు. అంటే, మీ డబ్బు 6 సంవత్సరాల్లో రెట్టింపు అవుతుందిఅధిక రాబడి: మీ పెట్టుబడి సంవత్సరానికి 9% రాబడి ఇస్తే: 72̥ 9 = 8 సంవత్సరాలు. ఇది మీ పెట్టుబడిపై వచ్చే వడ్డీ రేటు ఆధారంగా డబ్బు రెట్టింపు కావడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుందో అంచనా వేస్తుంది. బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ , మ్యూచువల్ ఫండ్స్, స్టాక్ మార్కెట్ వంటి పథకాల్లో ఎక్కడ పెట్టుబడి పెట్టినా కూడా ఈ ఫార్ములామ్యూచువల్ ఫండ్స్, స్టాక్ మార్కెట్ వంటి పథకాల్లో ఎక్కడ పెట్టుబడి పెట్టినా కూడా ఈ ఫార్ములా మీ డబ్బు ఎలా పెరుగుతుందో మీ డబ్బు ఎలా పెరుగుతుందో అర్థం చేసుకోవడానికి సహాయ పడుతుంది.ఈ పెట్టుబడిపై వార్షిక వడ్డీ రేటు = డబ్బు రెట్టింపు కావడానికి పట్టే సంవత్సరాలుఉదాహరణకు మీరు ఒక ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో రూ. 1 లక్ష పెట్టుబడి పెడితే అక్కడ మీకు సంవత్సరానికి 6% వడ్డీ వస్తుందని అనుకుందాం. మీ డబ్బు 8 సంవత్సరాల్లో రెట్టింపు అవుతుంది.ఈ ఫార్ములా ఎందుకు ఉపయో గకరం?క్షణాల్లో మీ డబ్బు రెట్టింపు కావడానికి పట్టే సమయాన్ని తెలుసుకోవచ్చు బ్యాంక్ మ్యూచువల్ ఫండ్స్, స్టాక్ మార్కెట్ వంటి వివిధ పెట్టుబడి ఎంపికలను సరిపోల్చడానికి ఈ ఫార్ములా సహాయపడుతుంది.రూల్ ఆఫ్ 72, 6% నుంచి 10 మధ్య వడ్డీ రేట్లకు చాలా ఖచ్చితమైన ఫలితాలను ఇస్తుంది. చాలా ఎక్కువ (20% కంటే ఎక్కువ) వడ్డీ రేట్ల విషయంలో ఇది పూర్తిగా ఖచ్చితం కాకపోవచ్చు. కానీ దాదాపుగా అంచనాకు ఉపయోగపడుతుంది.

# మాయా బజార్ స్టైల్‌లో హరిహర వీరమల్లుని తీయాలనుకున్నారా



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి , పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన పీరియాడిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'హరి హర వీరమల్లు'జులై 24న విడుదలై మంచి టాక్ సొంతం చేసుకుంది. వీఎఫ్ఎక్స్ విషయంలోనే పలు విమర్శలు అందుకుంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సినిమా ఎంత కలెక్ట్ చేసింది, మూవీ హిట్టా ఫట్టా అన్నది పక్కన పెడితే ఈ సినిమా కథపై సోషల్ మీడియాలో పెద్ద చర్చే నడుస్తోంది. ముఖ్యంగా సనాతన ధర్మం అంశాన్ని ఎలా మిళితం చేశారు? అసలు కథలో ఇది మొదట నుంచే ఉందా? లేదా తర్వాత యాడ్ చేశారా? అనే ప్రశ్నలు ఎక్కువగా వినిపిస్తున్నాయి.ఈ సినిమాను మొదట దర్శకుడు క్రిష్ జాగర్లమూడి డైరెక్ట్ చేయగా, ఐదున్నరేళ్ల క్రితం ప్రాజెక్ట్ ప్రారంభమైంది.కానీ మధ్యలో కొన్ని కారణాలతో క్రిష్ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడంతో, నిర్మాత ఏఎం రత్నం కుమారుడు జ్యోతికృష్ణ దర్శకత్వ బాధ్యతలు చేపట్టారు. దీంతో కథలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. ఒక సినిమా రెండు పార్టులుగా మలచబడింది.సినిమాలోని ప్రధాన అంశాల్లో ఒకటైన సనాతన ధర్మం కాన్సెప్ట్ గురించి దర్శకుడు జ్యోతికృష్ణ తాజాగా స్పందించారు. కోహినూర్ వజ్రంతో కథ మొదలవుతుంది. కానీ సెకెండాఫ్ మొత్తం సనాతన ధర్మం చుట్టూ తిరుగుతుంది. ఇది నా ఆలోచనే. క్రిష్ రాసిన కథలో ఈ పాయింట్ లేదు. నేను ఈ ప్రాజెక్ట్‌లోకి వచ్చిన తర్వాతే రెండు పార్టులుగా చేయాలని నిర్ణయించాం అని తెలిపారు.అలాగే, పవన్ కళ్యాణ్ ఇటీవల సనాతన ధర్మంపై మాట్లాడుతున్న సందర్భంలో, ఈ అంశాన్ని కథలో చేర్చడం సహజంగా జరిగిందని చెప్పారు.క్రిష్ విజన్ ప్రకారం కోహినూర్ చుట్టూ తిరిగే కథతో మాయాబజార్ లాంటి సినిమా చేయాలనుకున్నారు. కానీ ఆ కథ తీయాలంటే నాలుగున్నర గంటల ఫుటేజ్, భారీ డేట్స్ కావాలి. అప్పటికే పవన్ గారు ఈ ప్రాజెక్ట్ కోసం చాలా కాలం వెయిట్ చేశారు. పాండమిక్, లాక్‌డౌన్, ఎలక్షన్ల కారణంగా ప్రాజెక్ట్ ఇంకా లేట్ అవుతుందని క్రిష్ చెప్పారు. తాను వెళ్లి మరో ప్రాజెక్ట్ పూర్తి చేసి వస్తానన్నారు అని జ్యోతికృష్ణ వివరించారు. పార్ట్-1 కోసం కథలో మార్పులు చేయాల్సి వచ్చిందని, కోహినూర్ వజ్రం చుట్టూ తిరిగే అసలు కథను పార్ట్-2లో చూపిస్తామన్నారు.క్రిష్ రాసిన కథ పార్ట్-2లో కొనసాగుతుంది. దాంతో పాటు సనాతన ధర్మం అంశం కూడా ఉంటుంది. రెండింటినీ మిళితం చేసి, పార్ట్-2లో మెరుగైన కథను అందించేందుకు ప్లాన్ చేస్తున్నాం," అని తెలిపారు.

# వరుణ్ సందేశ్ వన్ వే టికెట్



హీరో వరుణ్ సందేశ్ నటిస్తున్న తాజా చిత్రం 'వన్ వే టికెట్'. ఏ.పళని స్వామి దర్శకత్వంలో జొరిగే శ్రీనివాసరావు నిర్మిస్తున్న ఈ చిత్రం ఓపెనింగ్ ఆదివారం హైదరాబాద్‌లో అట్టహాసంగా జరిగింది. సీనియర్ నిర్మాత సి.కల్యాణ్ ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ కొట్టగా, అగ్ర దర్శకుడు త్రినాథరావు నక్కిన కెమెరా స్విచాన్ చేశారు. నిర్మాతలు హర్షిత్ రెడ్డి, టి.ఎస్.రావు స్క్రిప్ట్‌ని మేకర్స్‌కి అందించారు. సినిమా బాగా రావాలని, ఘన విజయం సాధించాలని అతిథులంతా ఆకాక్షించారు.వరుణ్ సందేశ్ మాట్లాడుతూ ' టైటిల్ లాగానే కథ కూడా కొత్తగా ఉంటుంది. ఇందులో విభిన్నమైన పాత్రలో కనిపిస్తా. త్వరలో షూటింగ్ ప్రారంభించబోతున్నాం. తప్పకుండా అందరూ మెచ్చేలా సినిమా తెరకెక్కుతుందని నమ్మకంతో ఉన్నా' అని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇది ఓ క్రైమ్ థ్రిల్లర్ అని, వరుణ్ సందేశ్ కెరీర్‌లో ఓ మైలురాయిలా ఈ సినిమా నిలుస్తుందని దర్శకుడు పళని స్వామి నమ్మకం వెలిబుచ్చారు. ఇంకా నిర్మాత శ్రీనివాసరావు, కథానాయిక కుష్బూ చౌదరి, సంగీత దర్శకుడు సాయికార్తీక్, నటులు మనోజ్, సుధాకర్ కూడా మాట్లాడారు. ఈ చిత్రానికి కెమెరా: శ్రీనివాస్ బెజుగమ్, నిర్మాణం: శ్రీపద్మ ఫిల్మ్స్, రంగస్థలం మూవీ మేకర్స్.

# మయసభలో సీనియర్ ఎన్టీఆర్‌గా సాయికుమార్ నటించారా



మయసభ.. టాలీవుడ్‌లో ఇప్పుడు అందరి చూపు ఈ వెబ్ సీరిస్‌పైనే ఉంది. ఇద్దరు స్నేహితులు రాజకీయ ప్రత్యర్థులుగా ఎలా మారారనే కాన్సెప్ట్‌తో ఈ వెబ్ సిరీస్ తెరకెక్కింది. ఇది కల్పిత కథేనని డైరెక్టర్ దేవా కట్టా చెప్పినప్పటికీ.. నారా చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి జీవితాల ఆధారంగానే తెరకెక్కిందనే ప్రచారం ఉంది. పైగా ఈ వెబ్ సిరీస్‌లోని ప్రధాన పాత్రలు కూడా వాళ్ల ఆహార్యంలోనే కనిపించారు. తాజాగా రిలీజైన టీజర్‌తో ఈ వెబ్ సిరీస్‌పై భారీ హైప్ వచ్చేసింది. ఈ క్రమంలో సీనియర్ ఎన్టీఆర్ రోల్ ఎవరు చేసి ఉంటారనే సస్పెన్స్ ఒకటి నెలకొంది. అయితే, తాజా పరిణామాలను బట్టి ఆ క్యారెక్టర్ డైలాగ్ కింగ్ సాయికుమార్ చేసినట్లు తెలుస్తోంది.సాయి కుమార్ బర్త్ డే సందర్భంగా మయసభ వెబ్ సిరీస్ నుంచి డైరెక్టర్ దేవా కట్టా ఒక పోస్టర్‌ను రిలీజ్ చేశారు. "ప్రస్థానం", "ఆటో నగర్ సూర్య" తర్వాత లో సాయి కుమార్‌తో మూడోసారి పనిచేయడం చాలా ఎంజాయ్ చేశానని తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆనందంగా ఉంటూ.. తనకు నచ్చిన పాత్రలు చేస్తూ లైఫ్ ఎంజాయ్ చేయాలని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ మేరకు సాయికుమార్‌కు బర్త్ డే విషెస్ చెప్పారు. అనంతరం మరో ట్వీట్ చేస్తూ.. ఇందులో మీరు ఏ పాత్ర పోషించారో కానీ.. తుక్కు రేగ్గొట్టారు.. తెలుగు ప్రేక్షకులు ఆగస్టు 7న మరోసారి మీ నట విశ్వరూపాన్ని చూడబోతున్నారని చెప్పారు. దీన్నిబట్టి సాయికుమార్ సీనియర్ ఎన్టీఆర్ రోల్‌లోనే చేసి ఉంటారని ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు. మరి అది ఎంతవరకు నిజమో తెలియాలంటే.. వచ్చే నెల ఏడో తారీఖు దాకా ఆగాల్సిందే!

# లగ్జరీ వాచ్‌ల నేపథ్యంలో



ప్రస్తుతం దక్షిణాదిన.. ఆడియన్స్‌లో అంచనాలు నెలకొన్న సినిమాల్లో రజనీకాంత్ 'కూలీ' మొదటి వరుసలో ఉంటుంది. లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో రూపొందిన ఈ మోస్ట్ అవైటెడ్ మూవీ వచ్చే నెల 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. లోకేష్ గత చిత్రాలైన ఖైదీ, విక్రమ్‌లకు.. కథాపరంగా, పాత్రల పరంగా సంబంధం ఉన్నట్టే.. 'కూలీ'కి కూడా వాటితో ఏమైనా సంబంధం ఉంటుందా? అనే అంశంపై ప్రస్తుతం రకరకాల ఊహాగానాలు ఫిల్మ్ వర్గాల్లో వినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలో ఈ ఊహాగానాలకు తెరదించుతూ 'కూలీ' ప్లాట్‌ని లోకేష్ కనకరాజ్ రివీల్ చేశారు. ' 'కూలీ'కీ నా గత చిత్రాలకూ ఏ మాత్రం సంబంధం ఉండదు. ఇందులో గన్స్ ఉండవ్. డ్రగ్స్ ఉండవ్. ఎలాంటి టైమ్ ట్రావెల్ కూడా ఇది కాదు. ఈ సినిమా అంతా లగ్జరీ వాచ్‌లు, వాటి ఫ్యాక్టరీకి సంబంధించే ఉంటుంది.' అంటూ అసలు విషయం చెప్పేశాడు. లోకేష్ రివీల్ చేసిన అంశం కొత్తగా ఉండటంతో ఈ సినిమాపై మరింత ఆసక్తి నెలకొన్నది.

# అనసూయ ఏకంగా 30 లక్షల మందిని బ్లాక్ చేసిందా



అనసూయ భరద్వాజ్.. ఈ పేరు గురించి రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలియని వారుండరు. అటు బుల్లితెరపై, ఇటు వెండితెరపై సంచలనాలు క్రియేట్ చేస్తున్న ఈ ముద్దుగుమ్మ ఒక్కోసారి ఆసక్తికర కామెంట్స్ కూడా చేస్తూ వార్తలలో నిలుస్తూ ఉంటుంది. బుల్లితెరకు గ్లామర్ అద్దిన అతికొద్ది మందిలో అనసూయ ఒకరు కాగా, ఈ బ్యూటీ జబర్దస్త్ షోతో భారీ పాపులారిటీ సంపాదించింది. మాటలతో మజా చేస్తూనే అందంతో మాయ చేసి కుర్రకారుకి కంటిపై కునుకు లేకుండా చేసింది. నటిగా కూడా తనదైన ముద్ర వేసుకున్న అనసూయ భరద్వాజ్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలతో మరోసారి వార్తల్లో నిలిచింది.'క్షణం', 'రంగస్థలం', 'పుష్ప', 'పుష్ప 2' వంటి చిత్రాల్లో నటిగా మెప్పించిన అనసూయ స్పెషల్ సాంగ్స్, ఈవెంట్ పెర్ఫార్మెన్స్‌ల ద్వారా కూడా అభిమానులను అలరిస్తూ ఉంటుంది.. ఇటీవల టీవీ షోలతో మళ్లీ రీ ఎంట్రీ ఇచ్చిన ఆమె, 'కిర్రాక్ బాయ్స్ ఖిలాడీ గర్ల్స్' వంటి షోలలో టీమ్ లీడర్‌గా కనిపించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో అనసూయ మాట్లాడుతూ, తనపై వచ్చే ట్రోల్స్, నెగెటివ్ కామెంట్స్‌పై స్పందించింది. ఎవరైనా అభ్యంతరకరంగా కామెంట్ చేస్తే వెంటనే బ్లాక్ చేస్తాను. ఇప్పటివరకు సుమారుగా 30 లక్షల మందిని బ్లాక్ చేసి ఉంటాను. నేను వాళ్లను ఇక భరించలేను అనుకున్నప్పుడు నా ప్రపంచం నుంచి తొలగించేస్తాను అని చెప్పుకొచ్చింది అనసూయ.అనసూయ చేసిన ఈ కామెంట్స్‌పై కూడా నెటిజన్లు సెటైర్స్ వేసున్నారు. అనసూయ చాలా మందిని బ్లాక్ చేశాను అని ఉంటే సరిపోయేది కానీ 30 లక్షల మందిని బ్లాక్ చేశానని చెప్పడం నమ్మశక్యంగా లేదని అంటున్నారు. రోజుకి పది నుండి వంద మందిని బ్లాక్ చేసిన కూడా మూడు మిలియన్ కాదంటూ సెటైర్స్ వేస్తున్నారు. అనసూయకి ఇన్‌స్టాలో ఉన్న ఫాలోవర్స్ 20 లక్షలు మాత్రమే, మరి ఆమె 30 లక్షల మందిని ఎలా బ్లాక్ చేసిందంటూ కొందరు కామెంట్స్ చేసున్నారు. అయితే ఈ ట్రోల్స్‌పై అనసూయని ఇంటర్వ్యూ చేసిన వ్యక్తి స్పందిస్తూ.. ఇతరులపై కామెంట్ చేయడం ఎంత ఈజీగా ఉంటుందో ఒక్కసారి ఆమె కోణం నుంచి కూడా ఆలోచించండి. ఆమె నిజంగానే చాలా నెగెటివ్ కామెంట్లను ఎదుర్కొంటోంది. 30 లక్షలు అనేది తుది గణాంకం కాకపోయినా, ఆమె చాలా మందిని బ్లాక్ చేసిందనేది నిజం. ఆమెకు ఆ సంఖ్య గుర్తుండకపోవచ్చు . కనీసం మనం ఒక వ్యక్తిగా గౌరవం చూపిస్తే బాగుంటుంది, ఇలా ట్రోల్ చేయాల్సిన అవసరం లేదని భావిస్తున్నాను అని సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు.

# టాంజానియా పోరాటాల కోసం కసరత్తులు



మహేశ్‌బాబు, ఎస్.ఎస్.రాజమౌళి కాంబినేషన్లో రూపొందుతున్న పాన్ వరల్డ్ మూవీ 29' (వర్కింగ్ టైటిల్) కోసం దేశవ్యాప్తంగా ఉన్న మూవీ లవర్స్ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గతంలా కాకుండా, ఈ సారి వేగంగానే సినిమాను పూర్తి చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి. తాజా సమాచారం ప్రకారం హైదరాబాద్‌లోని ఆయన ఫామ్ హౌస్‌లో ప్రత్యేకంగా ఓ రికార్డింగ్ స్టూడియోను నిర్మించారట. ఆ స్టూడియోలోనే ఎం.ఎం.కీరవాణి సంగీత సారథ్యంలో ఈ సినిమా పాటల రికార్డింగ్ కార్యక్రమం మొదలైందని తెలుస్తున్నది. మరో వైపు హైదరాబాద్ అల్యూమినియం ఫ్యాక్టరీలో వందమందికి పైగా స్టంట్ మెన్లతో భారీ యాక్షన్ సీక్వెన్స్ కోసం రిహార్సల్ జరుగుతున్నదట. దక్షిణాఫ్రికా టాంజానియాలో జరగబోయే భారీ షెడ్యూల్‌లో ఈ యాక్షన్ సీక్వెన్స్ తెరకెక్కిస్తారని సమాచారం. ఆగస్ట్ రెండో వారంలో మొదలయ్యే ఈ షెడ్యూల్‌లో మహేష బాబు, ప్రియాంక చోప్రా పాల్గొంటారని తెలుస్తున్నది.అల్యూమినియం ఫ్యాక్టరీలో వంద మందికి జంగిల్ అడ్వెంచర్ థ్రిల్లర్ కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రంలో మలయాళ అగ్రనటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో మహేశ్ తండ్రిగా మాధవన్ కనిపించనున్నట్టు వార్తలొస్తున్నాయి. దుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్ నారాయణఈచిత్రాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే.

# సందడిగా బిగ్ బాస్ బ్యూటీ సీమంతం వేడుక



సీరియల్స్, సినిమాలలో నటించి పెద్దగా గుర్తింపు తెచ్చుకోని వారు బిగ్ బాస్ షోతో ఒక్కసారిగా పాపులర్ అవుతున్నారు. ఆ జాబితాలో సోనియా ఆకుల తప్పక ఉంటుంది. ఆర్జీవీ తీసిన "కరోనా వైరస్" సినిమాలో హీరోయిన్‌గా నటించిన ఈ అమ్మడు పెద్దగా ఫోకస్ కాలేదు. లా చదువుకున్న ఆమె, బిగ్‌బాస్ సీజన్ 8 ద్వారా బుల్లితెర ప్రేక్షకులకు మరింత దగ్గరైంది. లాయర్‌గా చేసిన అనుభవంతో నామినేషన్ల సమయంలో దూకుడుగా వాదిస్తూ ఆకట్టుకుంది. కానీ నిఖిల్, పృథ్వీతో ఆమె నడిపిన "పెద్దోడు-చిన్నోడు" ట్రాక్‌ను ప్రేక్షకులు సరిగ్గా స్వీకరించలేకపోయారు. ఫలితంగా ఆమె తక్కువ సమయంలోనే హౌస్‌ను వీడాల్సి వచ్చింది.ఇటీవల గుడ్‌న్యూస్‌తో అభిమానులను ఉత్సాహపరిచింది సోనియా ఆకుల . తాను తల్లికాబోతున్న సంగతి భర్త యష్ వీరగోనికి సర్‌ప్రైజ్‌గా చెప్పిన ఆమె ఇందుకు సంబంధించిన వీడియోని కూడా షేర్ చేసింది. ఇప్పుడు సీమంతం వేడుకను ఘనంగా జరుపుకుంది. కుటుంబ సభ్యులు, సన్నిహితులు, టీవీ సెలబ్రిటీలు ఈ వేడుకకు హాజరై ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. సోనియా సీమంతానికి సీరియల్ నటి కీర్తి భట్ తన ప్రియుడు కార్తిక్‌తో కలిసి హాజరైంది. ఈ వేడుకలో తీసిన ఓ వీడియోను కీర్తి సోషల్ మీడియాలో పంచుకుంటూ, "నా హృదయానికి దగ్గరైన వాళ్లు హ్యాపీ సీమంతం అక్కా, బావా. ఎప్పుడూ నవ్వుతూ ఆనందంగా ఉండండి ఇట్లు, పిన్ని" అని ఎమోషనల్ క్యాప్షన్ ఇచ్చింది. వీడియోలో కీర్తి సోనియాను ఆలింగనం చేసుకుని, అక్షింతలు వేసి బుగ్గపై ముద్దుపెట్టడం అభిమానుల మనసులను గెలుచుకునేలా చేసింది.భానుశ్రీ, అమర్‌దీప్‌లతో పాటు పలువురు బిగ్ బాస్ కంటెస్టెంట్స్, సీరియల్ ఆర్టిస్ట్స్ కూడా వేడుకలో పాల్గొని సందడి చేశారు. ఇక సోనియా కెరీర్ జర్నీపై ఓ లుక్కు వేస్తే.. సోనియా ఆకుల మోడల్‌గా కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత సినిమా అవకాశాలు దక్కించుకుంది. బిగ్ బాస్ తో బాగా పాపులర్ అయింది. హౌస్ నుంచి బయటకి వచ్చిన తర్వాత సోనియా తన ప్రియుడు, బిజినెస్‌మ్యాన్ యష్ వీరగోనితో నిశ్చితార్థం జరుపుకుంది. ఆ వెంటనే వివాహం కూడా చేసుకుంది. ఈ పెళ్లి వేడుకలో నిఖిల్ హాజరు కాలేదు. ఇక ప్రస్తుతం సోనియా తల్లికాబోతుండగా, తాజాగా జరిగిన సీమంత వేడుకలో హాజరయ్యాడా? అన్నది ఇంకా స్పష్టత లేదు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com